ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 66, పేజీలు : 12 వెల : 6.50


బిజెపిలో చేరిన ఆంటోనీ కుమారుడు 9లో

విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

పేదల ఆరోగ్యం కోసమే ఈ వినూత్న విధానం

ఇళ్లవద్దకే డాక్టర్ వచ్చి ఉచితంగా మందులిస్తారు..

చిలకలూరిపేటలో పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని ధీమా



గురువారం పల్నాడుజిల్లా లింగంగుంట్ల గ్రామంలో 'ఫ్యామిలీడాక్టర్ విధానం' ప్రారంభసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, పాల్గొన్న నాయకులు, ప్రజలు

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఏప్రిల్6,ప్రభాతవార్త:** ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఒక రోల్‌మోడల్‌గా నిలవబోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా బహిరంగసభకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిఎం ప్రసంగిస్తూ, పేదవాడు వైద్యంకోసం ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్ధేశంతో ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు ముఖ్య మంత్రి తెలిపారు. ఈ రోజునుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. డాక్టర్ కోసం మీరు వెళ్లవలసిన అవసరం లేదని, మీ ఇంటికే డాక్టర్ వచ్చి అన్ని పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు అందచేయడంజరుగుతుందన్నారు. వైద్య సేవలు ≫2

## వైభవంగా కోదండరాముని రథోత్సవం

రామనామ స్మరణలతో మార్మోగిన పుర వీధులు



**ఒంటిమిట్ట, ఏప్రిల్6, ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామస్వామి వారి శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం స్వామివారు రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సీతారామలక్ష్మణులు సమేత కోదండ రాముల వారు రథాన్ని ఆదిష్టించి గ్రామ పుర వీధుల్లో విహరించారు. భజన బృందాల చెక్కభజనలు కోలాటలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. ఆడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు ఆత్మరదికుడు శరీరమే ఉధం బుద్ధి సారథి మనస్సు పగ్గ ఇంద్రియాలే గుర్రాలు విషయాలే వీధులు ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని ఆత్మ ఆందుకు బిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, సిఐ పురుషోత్తంరాజు,యస్ఐ మదుసూదన్‌రావు, మండల ఆదికారులు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

## ప్రారంభం



**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి ఏర్పాట్లు చేసామని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నేటినుంచి ప్రారంభిస్తున్నట్లు సజ్జల ఇప్పటికే ప్రకటించారు. ఇదే అంశంపై గురువారం మీడియాతో సజ్జల మాట్లాడుతూ ఏడు లక్షల మంది గృహసారధులు రాష్ట్రంలోని 1.60 కోట్లు ఇళ్లకు వెళ్తారన్నారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు మాట్లాడతారని తెలిపారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించి వెళ్తారని తెలిపారు.అన్ని కులాలు, మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను కుడా కలుస్తారని తెలిపారు. గతంలోపాలన ఏవిధంగా జరిగింది, ≫2





## రేపు తిరుపతికి 'వందే భారత్'

సికింద్రాబాద్ నుంచి స్మార్ట్‌సిటీకి సూపర్‌ఫాస్ట్ రైలు

పచ్చజెండా ఊపనున్న ప్రధాని మోడీ

**తిరుపతి,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమలకు దేశవిదేశాల నుంచి యాత్రికులు,భక్తులు నిత్యం లక్ష మందికిపైగా వస్తున్నారు. అనేక రాష్ట్రాలు, ప్రాంతాలనుంచి తిరుపతికి వచ్చే భక్తులు ఎంత త్వరగా గమ్యస్థానం చేరుకుంటే అంత సంతోషం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకోసం మధ్యతరగతి వర్గాలవారికోసం రైల్వేశాఖ దేశంలోని అనేక రాష్ట్రాలనుంచి నేరుగా రైళ్లను తిరుపతి రైల్వే స్టేషన్‌కు నడుపుతోంది. ఇక్కడకు విచ్చేసే లక్షమంది యాత్రికుల్లో రైళ్లలో ప్రయాణిస్తున్నవారి సంఖ్య సరాసరి 40వేల మందివరకు ఉన్నారు. యాత్రికుల సంఖ్య,ప్రయాణీకుల రద్దీసంఖ్యను బట్టి కేంద్రప్రభుత్వం ఆధీనంలోని రైల్వేశాఖ తిరుపతికి దాదాపు 70వరకు రైళ్లను నడుపుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాలు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్‌ల నుంచి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, పద్మావతి, రాయలసీమ, సెవెన్‌హిల్స్ రైళ్లు వారంలో అన్ని రోజులు నడుస్తున్నాయి. ఇవన్నీ సాధారణ రైళ్లు కావడంతో దాదాపు 12-14గంటలు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇవేగాక ≫2

## భారీగా ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీగా ఐఎఎస్ అధికారులను బదిలీ చేసారు.వీరిలో 8 జిల్లాలకు నూతన కలెక్టర్లును నియమించారు. వీరిలో సీనియర్ ఐఎఎస్‌లకు ఇప్పటి వరకు ఉన్న బాధ్యతలకు తోడుగా కొత్త బాధ్యలు అప్పగించారు.వీరి బదిలీపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.ఐఎఎస్ అధికారుల్లో శాఫ్ అధికారిగా హర్షవర్దన్, సౌరభ్‌గౌర్ ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రభుత్వ ప్రాతినిధ్య అధికారిగా నియమితులయ్యారు. ఆర్పీ సిసోడియా వంటి ఐఎఎస్ అధికారుల బదిల్లో కీలక బాధ్యతలను అప్పగించారు.అనంతపురం,బాపట్ల తదితర 8 జిల్లాలకు నూతనంగా,బదిలీపై కలెక్టర్లు నియమించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## శిశుమరణాల నియంత్రణకు చర్యలు

వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, పోషణ్ ప్లస్ పథకాలు శ్రద్ధగా అమలు చేయండి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశుమరణాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.అప్పుడే పుట్టిన పిల్లలు తగిన బరువులేకపోవడం,రక్తహీనతతో ఉండటాన్ని గుర్తించి వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణను ఇచ్చేందుకు చర్యలు పెట్టింది. గ్రామాల్లో తరచుగా పలువురు మహిళల్లో గుర్తిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు వైద్యసేవలుపరంగా ఖర్చుతో నిమిత్తం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సమస్యకు గ్రామీణ ప్రాంతాల్లో కారకాలు గుర్తించిన అంశాలు నియంత్రిస్తున్నారు. బాలింతలు, చూలింతల్లో రక్తహీనత అనే సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధను పేడుతుంది. కీలకంగా స్త్రీల్లో అనారోగ్యంశాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టింది. ఈ విషయంలో నిరంతరం వైద్యఆరోగ్యశాఖ, స్త్రీశిశుసంక్షేమశాఖ సమన్వయం చేసుకుంటూ కార్యచరణను అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. సమాచారశాఖ,స్త్రీశిశు సంక్షేమశాఖ అధికార యంత్రాంగాల ద్వారా అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ నవజాత శిశు మరణాల నియంత్రణ పెట్టాలని ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.రా ష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. సంపూర్ణపోషణ్,సంపూర్ణపోషణ్ ప్లస్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అమలులో ఉన్న వైఎస్సార్ అమృతహస్తం, మధ్యాహ్న భోజన పథకం బాలామృతం, వైయస్ఆర్ బాలసంజీవనికి అదనంగా వైఎస్సార్ పథకాలను మనం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.వాటి కార్యచరణ మనకు అత్యవసరమన్నారు. పిల్లలు,తల్లుల సంక్షేమంమనకు ముఖ్యమన్నారు.. పిల్లలకు హెల్దీబాడీ, హెల్దీమైండ్ చాలా ముఖ్యమన్నారు.ఆ పిల్లలు,తల్లుల సంక్షేమ కోసం చాలిచాలనీ రీతిలో నిధులను ఇచ్చేవారన్నారు.మన ప్రభుత్వంలో ఆ పరిస్దితి లేదన్నారు. పిల్లలు,తల్లుల్లో ఆహర లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనతఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్దితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో.పిల్లలు,తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిసి ద్ధతుల్లో వున్నారో గణాంకాలు,నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన ≫2

# పవన్ ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

బిజెపి హైకమాండ్ ఇచ్చిన సందేశమేమిటి?

ఢిల్లీకి వెళ్లినా దక్కని అపాయింట్‌మెంట్లు

పొత్తుల మాటేమిటి?



**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జనసేన బిజెపి మధ్య పొత్తులు ఉన్నాయి. ఇది అధికారికం కానీ కలిసి పనిచేయడం లేదు. మీరు కలిసి రావడం లేదంటే మీరు కలిసి రావడం లేదని రెండు పార్టీలు నేతలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఉప ఎన్నిక తర్వాత వచ్చిన అన్ని ఉప ఎన్నికల్లో రూ జనసేన పోటీ చేయాలని తాము ప్రతిపాదించామనికానీ పవన్ అంగీకరించలేదని బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి చెబుతున్నారు. రాష్ట్ర బిజెపి నేతల వ్యవహారశైలి తనకు అసలు నచ్చలేదని అసలు వారిని తాను పట్టించుకోవడం లేదన్నారు. కానీ బీజేపీ అగ్రనేతలకు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. అందుకే ఏదైనా ఢిల్లీలో తేల్చుకుంటామనుకున్నారు. కానీ ఢిల్లీ వెళ్లిన పవన్‌కల్యాణ్‌కు రెండు రోజులు ఉన్నా ప్రధాని మోదీ కానీ...హోంమంత్రి అమిత్‌షా కానీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీంతో బీజేపి అధ్యక్షుడు నడ్డా ఏపి వ్యవహారాల ఇంచార్జి మురళీధరన్‌తో కలిసి చర్చలు జరిపి వచ్చేశారు. ఢిల్లీలో ఒక్కసారి కూడా పవన్‌కల్యాణ్ కలవని ప్రధాని మోడీ, బిజెపి అగ్రనేతలు తనకు ఎంతో ఆప్తులని.. పవన్‌కల్యాణ్ చాలాసార్లు చెప్పారు. నిజానికి వారు ఎప్పుడూ పవన్‌కల్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. బిజెపి తరుపున ప్రధాని అభ్యర్ధిగా నరేంద్రమోడీని ప్రకటించిన తర్వాత 2014లో అహ్మదాబాద్ వెళ్లి మోడీని కలిశారు. పవన్‌కల్యాణ్. అదే చివరిసారి తర్వాత ఎన్నికల ప్రచారంలో ఇటీవల విశాఖకు వచ్చినప్పుడు పవన్‌కల్యాణ్‌ను కలిశారు. కానీ ఢిల్లీ వెళ్లినప్పుడు మాత్రం ఎప్పుడూ కలవలేదు. తిరుపతి ఉప ఎన్నికలో బిజెపినే పోటీ చేసేలా ఒప్పించేందుకు ఢిల్లీ పిలిపించినప్పుడు ఓ సారి అమిత్‌షా మాట్లాడారు. అంతే తప్ప ఏపీ రాజకీయాలపై చర్చిద్దామని వచ్చిన ప్రతీ సారి పవన్ కల్యాణ్‌కు నిరాశే ఎదురయ్యింది. స్థానిక నేతలతో సమన్వయం చేసుకోవడం లేదని పవన్‌పై బిజెపి హైకమాండ్ అసంతృప్తితో ఉందా? జాతీయ నేతలు రాష్ట్రస్థాయిలో ఏ పార్టీతో అయినా పొత్తులు ఏర్పాటు చేసుకున్న తరువాత ఇక వ్యవహారాలన్నీ రాష్ట్ర స్థాయిలోనే ఉండాలని చూసుకుంటారు. రాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుని బలపడాలని అనుకుంటారు. కానీ పవన్‌కల్యాణ్ ఈ విషయంలో చొరవ చూపలేదని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్టుగా చెబుతున్నారు. తిరుపతి ఉప ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పని చేయలేకపోయాయి. ఆ తర్వాత తాము బిజెపితో పొత్తు వల్ల నష్టపోయామని కొంతమంది జనసేననేతలు మీడియాఎదుట విమర్శలు చేశారు. ఇలాంటి పరిణామాలపై హైకమాండ్ నివేదికలు వెళ్లడంతో... పవన్‌కల్యాణ్ కు నివేదికలు వెళ్లడంతో పవన్‌విషయంలో ప్రయారిటీ ≫2



శిక్షణలో అపశ్రుతి:

## నేవీ అధికారి మృతి

**విజయనగరం, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ శిక్షణా కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కోల్‌కతాలో పారా గ్లైడిరగ్ శిక్షణలో జవాన్ మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేవీ అధికారి చంద గోవింద్ (31) మృతిచెందారు. విజయనగం జిల్లా చీపురుపల్లి మండలం పర్లకు చెందిన గోవింద్.. పానాఘర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో గోవింద్ పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆ విధి నిర్వహణలో అసువులుబాసారు. ఈ విషాద వార్త అందరినీ కలిచివేస్తోంది. పర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పశ్చిమ బెంగాల్లోని బంకురా జిల్లాలో శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. చందక ≫2



శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్

## అభివృద్ధికి టిడిపి బ్రాండ్ అంబాసిడర్

జగన్ నాలుగేళ్ల పాలనలో అన్నీ గాలిమాటలే..

బిసి సంక్షేమం కూడా టిడిపి హయాంలోనే: నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రాష్ట్ర ప్రగతి కోసమే. మేము టిడిపి హయాంలో చేసిన అభివృద్దే.. మాకు పాదయాత్రలో ఎక్కడ చూసినా స్వాగతం ఇస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర సాగుతుంటే.. మేము తీసుకొచ్చిన కంపెనీలు, అవికల్పించిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎదురై ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వెల్లడించారు. బిసిల సంక్షేమం టిడిపి హయాంలో జరిగిందా.. వైసీపీ హయాంలో జరిగిందా.. అన్న విషయంలో చర్చకు సిద్దం. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రికి ఇదే నా సవాల్ అని నారా లోకేష్ వెల్లడించారు. వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో గాలిమాటలు తప్పించి అభి వృద్ధి ఏమీ లేదని, గాలిమరల విద్యుత్‌ప్రాజెక్టులు ఒక్కటైనా తెచ్చారా.. మిస్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అంటూ ఆయన ఆరోపించారు. యువగళం జైత్రయాత్ర పేరుతో నారా లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర గురువారం 62వరోజుపూర్తి అయింది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజక వర్గం, కూడేరు మండలంలో పాదయాత్ర పూర్తి అయి గార్లదిన్నె మండలంలోకి చేరుకుంది. లోకేష్ మండుటెండను సైతం లెక్క చేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారు.దారిపొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కూడేరులోని ≫2

## ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 9లో



గురువారం జరిగిన 'ఫ్యామిలీ డాక్టర్' సభావేదికపై సిఎం జగన్‌తో మంత్రి రజనీ

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

≫ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తున్నామని వివరిస్తారు. మీరు ఈ నాలుగేళ్లలో ప్రభుత్వ సాయం అందితేనే తమకు ఓటేయమని జగన్ అంటున్నారన్నారు.ప్రపంచంలో ఎవ్వరు ఇలా ధైర్యంగా అడగలేదన్నారు. ఏ నెలలో ఏ సంక్షేమం అందించబోతున్నదీ కూడా అసెంబ్లీ సాక్షిగా సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారన్నారు. సంబంధిత క్యాలెండరును విడుదల చేసారన్నారు.అప్పట్లో జన్మభూమి కమిటీ జలగలు ప్రజల్ని పీడించాయన్నారు. అర్హులైన సంక్షేమ పథకాలను ఆ కమిటీ సభ్యులే దోచుకుని తిన్నారన్నారు.ఇప్పుడు లంచాలు లేకుండా లబ్ధిదారు అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నామన్నారు.గృహ సారథులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఐదు ప్రశ్నలు వేస్తారన్నారు.వారి నుండి జగన్ పాలనపై అభిప్రాయాలు తెలుసుకుంటారన్నారు.ఇది పూర్తిగా తమ పార్టీపరంగా జరుగుతున్న కార్యక్రమం అన్నారు.పార్టీ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలే గృహసారథులుగా ఉంటారన్నారు.ప్రజలందరికి సంక్షేమం అందాలనే లక్ష్యంతో సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు.ఎన్నికల వాగ్దానాలు 95శాతం పూర్తి చేసారన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు సిఎం జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పథకం అర్హులున్న వారికి అందాలన్నదే సిఎం జగన్ అభిమతమన్నారు.తనకు అర్హత ఉన్నా సంక్షేమం అందలేదన్న లబ్ధిదారులు రాష్ట్రంలో ఉండకూడదని సిఎం జగన్ ఇప్పటికే స్పష్టం చేసారు.తమ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నది లేనిది, ఇంకా ఎటువంటి సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయనేది తెలుసుకునేందుకు కోసమే మన ప్రభుత్వం గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రతి ఎంఎల్ఏ, ప్రతి మంత్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రతి సచివాలయ పరిధిలో గడప,గడపకు కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యలు పరిష్కారానికి తక్షణ ప్రతిపాదికన నిధులు కేటాయిస్తున్నామన్నారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం అన్నారు.పార్టీ పరంగానే ఆ అంశాలు గురించి ప్రజాభిప్రాయాలు తెలుసుకుంటుందని,గుర్తించిన సమస్యల పరిష్కారానికి "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# నేవీ అధికారి మృతి

≫గోవింద్ కోల్‌కతాలో పారాచూట్ శిక్షణకు వెళ్లారు. శిక్షణ సమయంలో హెలికాప్టర్ నుండి జారిపడిన గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోకపోవడంతో ప్రమాదం జరిగింది. శిక్షణలో భాగంగా గోవింద్ తన రెండు చేతులను సహచరుల సహాయంతో పట్టుకొని గాల్లో తేలియాడారు. చేతులు జారిపోవడంతో కిందకు పడిపోతున్న గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోక మృతిచెందారు. బుర్ద్వాన్ జిల్లాలోని పనాగఢ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్ కమాండో గోవింద్ విధులు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెల్లడించింది. తీవ్ర గాయాలతో ఉన్న కమాండో గోవింద్‌ను వెంటనే బార్ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మరణించారని ధృవీకరించారు. నేడు స్వగ్రామానికి చందక గోవింద్ మృతదేహం చేరుకోనుంది.

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

≫ మీ ఇంటికి నడిచివస్తున్నాయి అని తెలిపారు. పేదలు ఆసుపత్రులు, పరీక్షా కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అనేకమంది వివిధ రోగాలతో మంచానికే పరిమితమైనవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఇంటికి వెళ్లి వైద్యం అందించేందుకే ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజులలో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు అవలంబించే రోజులు రానున్నాయని తెలిపారు. ఈ విధానంద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి రోగుల సంఖ్యను, వారికున్న దీర్ఘకాలిక వ్యాధులను, ఇతర జబ్బులను రికార్డు చేయడం జరుగుతుందన్నారు. ఆ రికార్డు ఆధారంగా ఆరోగ్య శ్రీ విలేజ్ క్లినిక్‌లో ఉన్న వైద్యులచేత ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఈ విలేజ్ క్లినిక్‌లలో 14రకాల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ క్లినిక్‌లలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యం చేసేటప్పుడు ఏదైనా సమస్య ఏర్పడితే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ డాక్టర్లను సంప్రదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్లినిక్‌లలో అవసరమైన డాక్టర్లను, వైద్య సిబ్బందిని, ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు ఉండే ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఇదికూడా మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. దేవుడిదయతో, ప్రజల ఆశీస్సులతో రాబందుల్లాంటి ప్రతిపక్షాలతో ఒంటరిపోరాటం చేస్తున్నానని తెలిపారు. నాకు వ్యతిరేకంగా రెండు పత్రికలు, నాలుగు టివిచానళ్లు, ఒక దత్తపుత్రుడు నిలబడినా నేను భయపడేదిలేదని, మీ ఆశీస్సులతో తిరిగి 2024లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. మంత్రి విడదలరజిని చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులను కోరారని వాటిని తీర్చవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. ఎమ్మెల్యే అడిగిన మున్సిపాలిటీలో పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం అమృత్ పథకం పూర్తి కావటానికి రూ.63కోట్లు నిధులు కావలసి ఉంటుందని అడిగారని దానిని ప్రభుత్వం నుంచి ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీల ఖబరస్తాన్ కోసం 3ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారని, దానికి కూడా వెంటనే కేటాయించమని జిల్లా కలెక్టర్‌కు చేయవలసిన ఆదేశాలు జారీ చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో అంబేద్కర్ భవన్, కాపు భవన్, బిసి భవన్‌ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు సక్రమంగా పనిచేయక శిథిలావస్థలో ఉన్నాయని వాటిని పునరుద్ధరించటానికి కావలసిన నిధులు కూడా కోరిన కోరిక మేరకు వాటికి కావలసిన నిధులను కూడా ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామన్నారు.

**నాకు రాజకీయభిక్ష పెట్టిన సిఎం జగన్: మంత్రి రజని**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సాధారణ బిసి మహిళ అయిన తనకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా పోటీచేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పించారని, అనంతరం తనకు క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వటం రాజకీయంగా మీరు పెట్టిన భిక్షేనని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా తెలిపారు. తాను ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంగా, మీరు నాకు అప్పగించిన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. అదే విధంగా చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులకు నిధులను, వివిధ వర్గాలకు చెందిన భవనాలను నిర్మించాలని, ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు సహాయం కావాలని, పట్టణ మంచినీటి పథకానికి రూ 63కోట్లు నిధులు కావాలని, మంచి మనస్సుతో వాటిని ఈ వేదిక ద్వారా తెలియచేస్తారని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

**సిఎం జగన్‌కు ఘనస్వాగతం**

కాగా తొలుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఆమె భర్త విడదల కుమారస్వామి, ఆమె మామ విడదల లక్ష్మీనారాయణ, మరిది విడదల గోపి స్వాగతం పలికారు. శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తొలుత లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. క్లినిక్, వైద్యులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. తదుపరి వారందరితో ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ గ్రూఫ్ ఫోటో దిగారు. కాగా వేదికపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు, నరసరావు పేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెని క్రిష్టినా, శాసనసభ సభ్యుడు పిన్నింటి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మర్రి రాజశేఖర్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఈ సభకు నియోజకవర్గం,ఇతర నియోజకవర్గానుంచి సుమారు 15వేలమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం గుజరాత్‌లోని సలంగ్‌పురధామ్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రిఅమిత్‌షా

# గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** కరుణామయుడైన ఏసు క్రీస్తు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఆ ప్రభువును శిలువవేసిన గుడ్‌ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన మరణాన్ని జయించిన పునరుజ్జీవించిన రోజు ఈస్టర్ అన్నారు.ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని సీఎం జగన్ అన్నారు.మానవళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ, శుత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులేని త్యాగం ఇవన్నీ తన జీవితం, బోధనలు ద్వారా జీసెస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# శిశుమరణాల నియంత్రణకు చర్యలు

≫ పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లలు మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులకు తగ్గట్లుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు.ఇవన్నీ తెలిసినా కుడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు.అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. 55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పీపీ-1,పీపీ-2లను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు..వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు.గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడి పాలు, అన్నం, పప్పు, కూరగా యలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87. 12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:06/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 158862
2nd Prize Rs.7000/- 39649
3rd Prize Rs.3500/-
06930 09885 29839 32246 48848
50727 58691 67202 79922 90946
4th Prize Rs.200/-
0321 0824 3394 3398 5654 6660 7735
8925 9497 9628
5th Prize Rs.100/-
1778 2106 5687 5938 6250 6864 7157
7271 8028 9331
6th Prize Rs.50/-
0106 1985 3553 4815 6058 7656 8780
0236 2040 3685 4842 6095 7821 8805
0623 2132 3844 4933 6254 7827 8871
0779 2177 3901 5088 6259 7914 9154
0915 2261 4310 5115 6538 8064 9207
0962 2306 4320 5192 6622 8150 9217
1004 2376 4330 5258 6801 8201 9411
1164 2483 4364 5469 6978 8290 9614
1496 2685 4429 5490 7191 8386 9615
1715 2714 4520 5516 7242 8399 9640
1742 2715 4563 5526 7247 8400
1794 2763 4681 5605 7317 8412
1838 2926 4700 5718 7370 8447
1854 3055 4740 5936 7385 8598
1945 3252 4811 5987 7545 8684

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 135134
2nd Prize Rs.7000/- 30026
3rd Prize Rs.3500/-
03122 06102 06682 15587 49506
71907 73176 76305 79128 93666
4th Prize Rs.200/-
0290 0468 1214 1336 4943 5384 6550
6930 8391 9210
5th Prize Rs.100/-
0070 1085 1400 1414 6053 6302 7613
8694 9452 9808
6th Prize Rs.50/-
0035 2129 3766 4881 6341 8115 9215
0148 2168 3827 4957 6368 8140 9229
0193 2339 3905 4986 6520 8143 9301
0439 2417 3906 5095 6686 8480 9372
0891 2537 3988 5219 6849 8513 9428
1141 2629 4075 5266 6978 8570 9687
1181 2826 4086 5298 7116 8648 9811
1487 2915 4103 5376 7290 8683 9849
1627 3307 4104 5391 7537 8878 9930
1646 3361 4175 5490 7629 8922 9995
1870 3420 4183 5979 7661 8972
1878 3481 4205 5998 7727 8992
1879 3652 4207 6113 7883 9086
1895 3677 4497 6129 7994 9099
1946 3714 4687 6255 8027 9170

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:06/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 249386
2nd Prize Rs.7000/- 41530
3rd Prize Rs.3500/-
00521 18420 19628 20798 28048
30519 40058 41992 57782 82434
4th Prize Rs.200/-
0077 0129 1406 3062 3659 4593 5278
7926 8807 8823
5th Prize Rs.100/-
0740 0827 4332 5592 6025 6233 7769
8677 9122 9331
6th Prize Rs.50/-
0107 1827 2813 5025 6347 8231 9173
0195 1894 3057 5053 6433 8243 9205
0250 2001 3091 5145 6509 8383 9466
0316 2033 3106 5389 6919 8399 9502
0631 2071 3177 5394 7083 8419 9574
0764 2146 3369 5412 7256 8514 9636
0814 2255 3531 5488 7370 8547 9693
0990 2276 3607 5596 7488 8549 9782
1003 2471 3713 5597 7539 8624 9808
1110 2551 3772 5643 7603 8645 9811
1304 2595 3917 5686 7703 8728
1465 2660 3958 5805 7956 8775
1563 2667 4094 5896 8017 8809
1737 2753 4511 5949 8129 8875
1819 2772 4582 6074 8153 8962

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 479148
2nd Prize Rs.7000/- 89516
3rd Prize Rs.3500/-
13294 38631 48182 48667 54362
55255 57291 83692 88643 94378
4th Prize Rs.200/-
0350 2268 2821 3326 3337 4349 4845
5393 5840 9396
5th Prize Rs.100/-
0077 0295 0670 2066 4062 6404 7264
8044 8341 9117
6th Prize Rs.50/-
0086 1809 3047 4343 5885 7571 9236
0095 2072 3196 4421 6157 7648 9251
0197 2089 3252 4434 6183 7706 9295
0248 2100 3284 4601 6201 7708 9338
0511 2168 3486 4772 6237 7846 9354
0632 2183 3547 4825 6343 7950 9460
0685 2210 3581 4933 6388 8118 9740
0864 2322 3611 4938 6391 8290 9866
0904 2484 3799 4955 6535 8371 9879
0912 2516 3931 5152 6608 8386 9956
1486 2527 3966 5243 6657 8412
1534 2624 3967 5411 6761 8426
1592 2918 4021 5427 7123 8956
1671 2924 4137 5772 7153 9158
1769 2928 4325 5862 7163 9187

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:06/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 972893
2nd Prize Rs.7000/- 46300
3rd Prize Rs.3500/-
03987 21513 23710 54072 55775
59197 63928 68622 69220 99553
4th Prize Rs.200/-
0431 0823 2023 4025 5101 5397 7430
7748 7752 8621
5th Prize Rs.100/-
2308 2409 4087 5005 5220 5574 5630
6205 6473 7897
6th Prize Rs.50/-
0087 1302 2465 3370 5115 6956 8882
0217 1374 2486 3707 5134 7092 8919
0328 1420 2508 3717 5339 7466 9090
0457 1548 2530 3827 5386 7483 9411
0523 1616 2597 3840 5425 7528 9461
0703 1724 2686 3878 5512 7638 9491
0874 1839 2723 3973 5741 7702 9610
0887 1849 2864 3978 5800 8363 9616
0918 1957 2918 4096 5970 8411 9814
0958 2080 3044 4305 6028 8455 9931
1101 2132 3057 4396 6093 8469
1112 2181 3060 4457 6302 8625
1121 2292 3071 4607 6384 8720
1147 2307 3173 4729 6392 8776
1241 2434 3324 4959 6826 8823

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 662875
2nd Prize Rs.7000/- 58163
3rd Prize Rs.3500/-
11796 15726 44854 52123 65994
71189 72121 82235 82591 86778
4th Prize Rs.200/-
0979 1600 2295 2484 3096 4969 5885
6100 6436 6582
5th Prize Rs.100/-
0091 1325 3846 4459 4910 5704 5928
7919 8576 9739
6th Prize Rs.50/-
0089 1726 3674 5445 6910 8252 9115
0135 2145 3715 5467 6955 8308 9264
0158 2239 3735 5630 6959 8322 9322
0336 2393 4003 5695 7231 8404 9397
0524 2776 4051 5827 7284 8549 9408
0621 2827 4428 5841 7299 8645 9767
0660 2924 4487 5890 7352 8652 9788
0766 2933 4538 6019 7414 8657 9839
0769 3045 4779 6154 7465 8691 9993
0882 3129 4815 6207 7472 8724 9998
0980 3445 4839 6527 7495 8824
1240 3454 5101 6531 7655 8846
1243 3478 5223 6539 7845 8958
1516 3494 5255 6592 8126 9051
1604 3635 5376 6760 8206 9058

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:06/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 113624
2nd Prize Rs.7000/- 54840
3rd Prize Rs.3500/-
08409 08453 27128 37989 44197
52893 72826 83504 87831 88155
4th Prize Rs.200/-
0678 2557 2611 3891 4155 4491 5086
5619 6049 8451
5th Prize Rs.100/-
2846 3988 4276 4302 4746 6089 6512
9432 9585 9936
6th Prize Rs.50/-
0035 1054 3016 4475 5790 7352 8744
0216 1197 3052 4512 5824 7387 8853
0258 1422 3059 4524 5953 7592 8926
0310 1462 3093 4574 5973 7593 8949
0415 1916 3216 4587 5991 7679 9029
0422 1969 3552 4814 6156 7699 9050
0540 1974 3586 4868 6209 7778 9110
0565 2165 3620 4960 6381 7784 9369
0628 2215 4066 4993 6396 7855 9453
0638 2350 4165 5048 6513 8032 9680
0782 2397 4238 5074 6532 8312
0911 2423 4293 5104 6613 8376
0954 2563 4304 5116 6791 8410
0967 2649 4321 5457 6826 8438
1048 2882 4402 5617 7210 8740

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 393259
2nd Prize Rs.7000/- 94777
3rd Prize Rs.3500/-
40449 45604 46644 64861 73495
75281 87964 88110 95891 98996
4th Prize Rs.200/-
0945 2858 3269 4139 5082 6315 8021
8134 8150 9234
5th Prize Rs.100/-
1681 2169 3216 3821 3876 4094 6637
8747 9084 9364
6th Prize Rs.50/-
0110 1801 3243 4908 6120 7142 9160
0120 1863 3477 4984 6142 7169 9191
0132 1895 3569 5122 6172 7281 9247
0182 2240 3581 5143 6448 7283 9328
0215 2302 3697 5297 6452 7495 9367
0264 2373 3777 5321 6552 7613 9369
0433 2531 4053 5392 6565 7679 9408
0441 2552 4070 5474 6576 7710 9556
0518 2560 4076 5660 6621 7750 9580
0593 2587 4218 5781 6650 7851 9721
1070 2617 4464 5836 6651 7959
1329 2677 4477 5885 6694 8512
1346 2703 4557 5936 6754 8832
1534 2788 4709 5980 6758 8835
1631 2872 4858 6096 6778 8881

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:06/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 549128
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
01531 03354 26453 36546 52968
58594 68067 72497 75216 81587
4th Prize Rs.200/-
0128 0344 1153 1445 3162 3478 4003
5513 6252 7580
5th Prize Rs.100/-
2747 3595 4166 5384 5425 6395 7217
7322 7730 8923
6th Prize Rs.50/-
0060 1175 2562 4093 5490 6727 9075
0135 1201 2592 4366 5627 6747 9104
0257 1305 2751 4373 5644 6895 9195
0274 1329 2884 4440 5690 6952 9208
0309 1452 2890 4487 5879 7263 9218
0317 1457 3164 4634 5886 7329 9340
0362 1685 3466 4669 5963 7424 9672
0438 1771 3570 4749 6176 7539 9775
0678 1854 3670 4826 6180 8044 9865
0696 2212 3735 5036 6251 8381 9984
0699 2230 3816 5066 6313 8540
0732 2260 3948 5129 6410 8755
0743 2365 4011 5167 6493 8792
0811 2491 4086 5169 6532 8909
0963 2510 4092 5360 6625 9027

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 263673
2nd Prize Rs.7000/- 37493
3rd Prize Rs.3500/-
01770 04504 07682 33120 47542
67869 76924 86495 90263 91975
4th Prize Rs.200/-
0084 1721 2802 7212 7328 7444 7747
7871 8647 9507
5th Prize Rs.100/-
0026 0429 0606 1149 1629 2897 3893
4130 4800 6232
6th Prize Rs.50/-
0135 1139 3594 4891 6540 7757 9353
0246 1365 3639 5048 6714 7834 9428
0361 1528 3709 5101 6814 7977 9464
0446 1941 3762 5123 6950 8067 9541
0462 2354 3883 5311 7090 8151 9785
0464 2420 3933 5331 7248 8184 9826
0475 2491 3934 5498 7424 8229 9879
0619 2524 3994 5583 7436 8317 9891
0624 2589 4009 5842 7459 8484 9894
0636 2609 4109 5878 7521 8538 9910
0681 2931 4193 6063 7523 8689
0812 3080 4232 6087 7566 9084
0828 3222 4238 6242 7623 9132
0873 3245 4453 6285 7689 9139
0905 3421 4766 6498 7753 9264

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:06/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 893939
2nd Prize Rs.7000/- 14638
3rd Prize Rs.3500/-
17968 24715 34674 35485 46862
57413 64553 76942 86442 90645
4th Prize Rs.200/-
4266 5093 5771 6000 6376 6943 7082
7899 9633 9740
5th Prize Rs.100/-
1196 2976 3599 7216 8576 9081 9719
9776 9819 9851
6th Prize Rs.50/-
0026 1459 2384 4307 5698 7692 9339
0150 1493 2419 4604 5916 7851 9341
0408 1521 2573 4613 5920 7928 9351
0495 1594 2879 4630 5938 7995 9427
0749 1619 2990 4650 6103 8071 9545
0833 1641 3064 4707 6530 8072 9577
0839 1773 3128 4841 6560 8127 9713
0882 2025 3260 4871 6584 8250 9862
0985 2180 3349 5085 7148 8357 9867
1016 2197 3572 5157 7233 8552 9952
1068 2261 3641 5268 7365 8660
1070 2279 3670 5272 7385 8743
1282 2281 3975 5287 7484 8784
1371 2289 4044 5431 7517 9227
1402 2328 4293 5450 7555 9314

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 479126
2nd Prize Rs.7000/- 57894
3rd Prize Rs.3500/-
13654 25865 37967 45683 51586
69696 79423 89524 94662 95350
4th Prize Rs.200/-
0897 1246 3404 4380 4510 4683 4736
4787 5444 8048
5th Prize Rs.100/-
0063 0230 0920 1328 1590 4835 5013
8036 9570 9662
6th Prize Rs.50/-
0075 1415 3602 5071 6639 7991 9042
0373 1555 3608 5162 6660 8108 9294
0429 1774 3724 5345 6667 8114 9301
0460 2121 3873 5399 6731 8153 9302
0544 2130 4089 5475 6889 8159 9498
0546 2176 4150 5517 6893 8386 9577
0632 2369 4239 5523 6959 8396 9683
0729 2416 4249 5608 7006 8431 9736
0797 2475 4423 5745 7408 8482 9817
0828 2621 4426 5915 7543 8520 9921
0884 2668 4576 6198 7566 8552
0895 2784 4621 6329 7682 8559
1046 3042 4709 6352 7689 8737
1293 3465 4986 6430 7724 8894
1411 3490 4992 6520 7741 8980

# ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

≫ తగ్గించుకున్నట్టుగా చెబుతున్నారు.

పవన్‌కల్యాణ్ ఎప్పుడూ అపాయింట్‌మెంట్లు అడగరు మహా అయితే ఏడాదికోసారి అడుగుతారేమో. అదీ కూడా రాష్ట్ర రాజకీయాలపై చర్చించడానికే తాను రిక్వెస్ట్ చేస్తే ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారన్న నమ్మకంతో గతంలో చేనేతల్ని ఢిల్లీకి తీసుకెళ్తానని పవన్ మాటిచ్చారు కానీ అపాయింట్‌మెంట్ గగనం కావడంతో ఆ హామీని నెరవేర్చలేకపోయారు ఢిల్లీకి వెళ్తే బిజెపిలో టాప్ టు ఇద్దరూ అపాంట్‌మెంట్లు ఇవ్వకపోవడంతో రాష్ట్ర బిజెపి నేతల్ని తక్కువ చేసి..తమ దగ్గరకు వస్తే తాము ఎందుకు ప్రాధాన్యం ఇస్తామన్న సంకేతాల్ని పంపినట్లయిందన్న వాదన వినిపిస్తోంది.

పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన సమయంలో బిజెపి సోషల్ మీడియా టీం ఢిల్లీలోనే ఉంది పవన్ కంటే ముందే వారితో నడ్డా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలపైనా చర్చించారు తర్వాత పవన్‌తో నడ్డా భేటీ అయ్యారు ఈ రెండు సమావేశాలు తర్వాత బిజెపి నేతలకు ఓ క్లారిటీ వచ్చింది అదేమిటన్నది స్పష్టంగా చెప్పకపోయినా తాము ఎవరినో ఓడించడానికి లేదో ఎవరినో గెలిపించడానికి రాజకీయాలు చేయడంలేదని.. తామే అధికారంలోకి రావాలనుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఎలా చూసిన పవన్‌కల్యాణ్ విషయంలో బిజెపి హైకమాండ్ తమ అసలైన రాజకీయాన్ని ప్రారంభించిందని అంటున్నారు.

# బ్రాండ్ అంబాసిడర్

≫ సంగమేశ్వర జోడు లింగాల స్వామి ఆలయాన్ని లోకేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం గార్లదిన్నె మండలంలోని కోటంకవద్ద శింగనమల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కూడేరు మండలంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేయగా, గార్లదిన్నె మండలంలో టిడిపి టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మరో నేత బండారు శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రోజు గార్లదిన్నెలో నిర్వహించే భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో నారా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి హయాంలో డ్రిప్ సౌకర్యం పెద్ద ఎత్తున ఇవ్వడం వల్లే ఎక్కడ చూసినా పచ్చని పొలాలు కనిపిస్తున్నాయన్నారు. డ్రిప్ పరికరాలకు ఎక్కువ సబ్సిడితోనే రైతులకు టిడిపి అందించిందన్నారు. టిడిపి గెలిచిన వెంటనే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి ఫీజు రీయెంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గం వారీగా బిసిలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి హయాంలో అనేక బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలను ఆదుకున్నామని వైఎస్సార్సీ హయాంలో బిసిలకు ఏమి జరగలేదన్నారు. టిడిపి వల్లనే బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, వైఎస్ జగన్ సీఎం అయ్యాక 10 శాతం తగ్గించి 16,500 పదవులను బిసిలకు దూరం చేసి రాజకీయంగా దెబ్బకొట్టారన్నారు.

# రేపు తిరుపతికి 'వందే భారత్'

≫ ముంబై, కన్యాకుమారి, వారణాశి, మైసూరు, కేరళ( తిరువనంతపురం),యశ్వంత్‌పూర్,బెంగుళూరు, చెన్నై, షిర్డీ,గోవా, దేశరాజధాని నగరం ఢిల్లీ ,విశాఖపట్నం ఇలా 70వరకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు రోజూ వస్తున్నాయి. యాత్రికుల రద్దీ, తిరుపతి ప్రాధాన్యతతో అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా కోట్లాదిరూపాయలు వ్యయంతో ఆధునీకరిస్తున్నారు. ఈ సమయంలో రైల్వేశాఖ విద్యుత్‌తో మరింత వేగంగా నడిచే 'వందేభారత్ రైలు'ను రేపు సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడపనుంది. ఈ తొలివందేభారత్ రైలు తిరుపతికి శనివారం మధ్యాహ్నం చేరుకోనుంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, చర్యలు తిరుపతి రైల్వేస్టేషన్ అధికారులు,గుంతకల్లు డివిజన్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ రైలు కేవలం 8గంటల వ్యవధిలోనే తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రయాణం సాగించనుంది. దీనివల్ల చాలా డిమాండ్ యాత్రికుల నుంచి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వందేభారత్ తాజా వేళలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న ప్రారంభించనున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన రాకపోకల వివరాలను వెల్లడిస్తూ న్యూ ఢిల్లీలో రైల్వే బోర్డు తాజాగా గురువారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 08న, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అట్టహాసంగా జరిగే కార్యక్రమంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ రైలు వేళలు ఇలా ఉన్నాయి. ఈనెల 08న శనివారం ఉదయం 11:30 సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, చర్లపల్లి 11:45/50, నల్గొండ మధ్యాహ్నం 1:05/10, మిర్యాలగూడ 01:40/45, పిడుగురాళ్ల 02-30/35, గుంటూరు 3:35/45, తెనాలి సాయంత్రం 4:15/20, బాపట్ల 4:50/55, చీరాల 05/10/15, ఒంగోలు 05-50/55, నెల్లూరు 07:10/15, గూడూరు 07:35/40, తిరుపతికు రాత్రి 09:00 గంటలకు చేరుకుంటుంది.

**రెగ్యులర్ సర్వీసులు :**

మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు మాత్రమే తిరిగే సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రా బాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు. ఈ నెల 9నుంచి తిరిగే రెగ్యులర్ సర్వీసులను సంబం ధించిన రాకపోకల తాజా వేళల వివరాలను సైతం రైల్వే బోర్డు గురువారం సాయంత్రం జారీ చేసిన ఆదేశాలమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్‌వెళ్లే నెంబర్ 20702 వందేభారత్ రైలుతిరుపతి నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి, నెల్లూరు 05:19/20, ఒంగోలు 06:29/30, గుంటూరు 07:45/50, నల్గొండ 10:09/10, సికింద్రాబాద్‌కు రాత్రి 11:45 గంటలకు చేరుకుంటుంది. అలాగే ఈ నెల 10 నుంచి సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 20701 వందేభారత్ రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 6:00 గంటలకు బయల్దేరి నల్గొండ 7:19/20, గుంటూరు 9:45/50, ఒంగోలు 11:09/10, నెల్లూరు 12:29/30, తిరుపతికు మధ్యాహ్నం 2:30 గంటలకు చేరుకుంటుంది.

## వారం - వర్జ్యం

**7-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పాడ్యమి ఉ.09-59; చిత్త మ.01-23
వర్జ్యం రా.07-04 ల 08-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులకు శ్రమ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు లభిస్తాయి.

**తుల:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** సోమరితనం దరిచేరనివ్వకండి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నగదు రహిత వైద్యసాయం రూ.5లక్షలు చేయండి



## టిటిడి ఉద్యోగుల విజ్ఞప్తి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలోనే మినీ సచివాలయంగా దాదాపు 7వేల మందిపైచిలుకు ఉద్యోగులతో నడుస్తున్న ప్రపంచ ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ హోదాల్లో పలు విభాగాల్లో సేవలందిస్తున్న ఉద్యోగులకు నగదు రహితవైద్యసాయం పెంచాలని ఉద్యోగ సంఘాల జెఎసి పదేపదే విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటివరకు 3లక్షలు రూపాయలుగా ఉన్న ఈ సదుపాయాన్ని మరింతగా పెంచాలని ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతిలో స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో టిటిడి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక వైద్యం సదుపాయం ఉందని, మరో కార్పొరేట్ ఆస్పత్రికి కూడా ఈ సదుపాయం వర్తింపజేయాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంగా ఇప్పటికే పలుమార్లు టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని కలసి విజ్ఞప్తి చేసిన సందర్భాలు ఉన్నాయి. ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలకు స్వామివారి దర్శనార్థం దేశంలోని అన్నిప్రాంతాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా పాలకమండలి, అధికారులు చొరవచూపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

ఉద్యోగుల సేవలతోనే భక్తుల రద్దీ పెరిగినా సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా సదుపాయాలు కల్పిస్తున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌నూ కూడా భారీ అంచనాలతో 4,411.68కోట్ల రూపాయలతో రూపొందించి ఆమోదించిన విషయం విదితమే. ఇందులో 194.10కోట్ల రూపాయలు టిటిడి ఆస్పత్రులు, వైద్యశాలలు, స్విమ్స్,బర్డ్‌కు మందుల కొనుగోళ్లు, వైద్యపరికరాలకు కేటాయించారు. ఈ మొత్తాన్ని కూడా పెంచాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో తిరుమలకు భక్తులను అనుమతించి స్వామివారి దర్శనాలు చేయించడంలో అధికారులకు అన్ని విధాలా ఉద్యోగులు, సిబ్బంది సహకరించారనే వాదన వినిపిస్తున్నారు. మూడేళ్ల క్రిందట కరోనా సమయంలో వెయ్యిమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు వైరస్ బారిన పడినపుడు వైద్యఖర్చులు ఉద్యోగులు తమ సొంత నిధుల నుంచి వెచ్చించారనేది బహిరంగంగా చెబుతున్నారు.

అప్పట్లో కొంతవరకు టిటిడి సహకరించినా వైద్యంకోసం ఉద్యోగులు తొలుత తమ జేబుల్లోంచి ఖర్చుపెట్టుకున్నారనేది ఆవేదన. టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్యం బారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా టిటిడి గుర్తించింది. గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలనే అభిప్రాయాన్ని వెలిబుస్తున్నారు. ఈ విషయమై రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోగలరనే అభిప్రాయం ఉద్యోగసంఘాల్లో వ్యక్తమవుతోంది.



కుప్పంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

## దేశంలో మోడీ, అమిత్‌షాల రహస్య అజెండా అమలు

### ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

**కుప్పం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల రహస్య అజెండాలను దేశంలో అమలు చేస్తున్నారని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విమర్శించారు. గురువారం కుప్పంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు దన్నుగా నిలుస్తోందని ఆ పార్టీకి నిధులు ఇచ్చే వారికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహాలతో బిజెపి వైషమ్యాలు పెంచి దేశాన్ని విచ్ఛిన్నకరం చేయాలని చూస్తోందన్నారు. గతంలో లేని విధంగా తీవ్ర మత ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో ఫాసిస్ట్ భావాలు ప్రదర్శిస్తోందని ఆరోపించారు. దేశాన్ని అదానీ లాంటి కొంతమంది పెట్టుబడిదారుల గుప్పెట్లో పెట్టారన్నారు. అదానీకి రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు కట్టబెట్టారన్నారు. అదానీ షెల్ కంపెనీలకు 20వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. హిడెన్ బర్గ్ సంస్థ అదానీ అక్రమాలు బయటపెట్టడంతో ఆయన సంపద 17లక్షల కోట్లకు పడిపోయిందన్నారు. అదానీ ఉత్తరాది కంపెనీలా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ బద్ధ సంస్థలు పనిచేయడం లేదన్నారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమీషన్లను చివరకు న్యాయ వ్యవస్థలను సైతం గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దారుణమన్నారు. రాజ్యాంగం, దేశం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపడ్తామన్నారు. ఈనెల 24వ విజయవాడలో భారీసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ ప్రధాని మోడీకి మోకరిల్లిందన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజ్ వంటివి రాలేదన్నారు. సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబులతో ఒరిగింది ఏమీ లేదన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ, తెదేపా, జనసేన పార్టీలతో ప్రయోజనం లేదన్నారు. రాహుల్‌గాంధీ సస్పెన్షన్‌పై ఈ పార్టీలు కనీసం స్పందించడం లేదన్నారు. వీరికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్సీలో చేరిన నేతలను తిరిగి తాము ఆహ్వానిస్తున్నామని వైఎస్సార్సీలో బానిసలుగా ఉండవద్దని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో మైనింగ్, మట్టి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. సమావేశంలో నేతలు వెంకటరమణ, రాజారాం, మురుగన్, ఇనాయతుల్లా, జయరాం, పళని, రంగప్ప, కేశవరాజు, ప్రమోద్, బాలాజీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేడు శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నంబరు!

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నెంబరు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రవాణాశాఖ ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఇకపై ప్రభుత్వ వాహనాలకు ఏపీ40జి అనే కొత్త రిజిస్ట్రేషన్ నంబరు ఇచ్చేందుకు వీలుగా మోటారు వాహనాల చట్టంలో సవరణ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది.నూతనంగా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై ఈ సిరీస్‌తో నంబర్లుకు కేటాయించనున్నారు.వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలుచేసే వాహనాలకు ఇకపై సిరీస్ నెంబర్లను కేటాయించనున్నారు. వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై 40 సిరిస్‌ను ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది.2018 చివరి నుంచి ప్రైవేటు వాహనాలకు రవాణా శాఖ 39 సిరిస్‌ను జారీ చేసింది. ప్రభుత్వ,ప్రైవేటు వాహనాలకు వేరు చేసేలా ఇకపై ఈ కొత్త సిరిస్‌ను తీసుకుని వచ్చారు.దీనిపై అభ్యంతరాలు సూచనలు, సలహాలను కోరుతున్నట్లు నోటిఫికేషన్‌లో రవాణాశాఖ పేర్కొంది.

## ట్రిపుల్ ఐటీలో ప్రమాదవశాత్తు శానిటరీ కార్మికుడు మృతి

**నర్సాపురం - ప్రభాతవార్త:** నూజివీడ పట్టణంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శానిటరీ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న యలమందల గ్రామానికి చెందిన ముళ్లపూడి ప్రసాదరావు (30) ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. అప్పటి వరకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, భోజనానికి వచ్చి కూర్చోగా, హఠాత్తుగా పడిపోవడంతో సమీపంలోని నూజివీడు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఏడు నెలల బాబు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్.మూర్తి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలలో బ్రిడ్జిపై నుంచి దూకిన మతిస్థిమితంలేని వ్యక్తి

**తిరుమల, ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మతిస్థిమితంలేని వ్యక్తి తిరుమలకొండపై బ్రిడ్జిపై నుండి దూకి గాయాలకు గురైన సంఘటన గురువారం మధ్యాహ్నం లేపాక్షికూడలివద్ద జరిగింది. తెలంగాణ వాసిగా చెబుతున్న మహేష్ కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకువచ్చాడు. వెంకన్న దర్శనానంతరం లేపాక్షి కూడలి వద్ద వుండగా ఉన్నఫళంగా 20అడుగుల ఎత్తు బ్రిడ్జినుంచి క్రిందకు దూకేశాడు. దీంతో అక్కడే ఉన్న భద్రత సిబ్బంది గమనించి పట్టుకునేలాపు తీవ్రంగా గాయపడ్డాడు. భద్రత సిబ్బందికిగాయాలయ్యాయి. అశ్వనీకి తరలించారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను చూపుతున్న ఎమ్మెల్యే అనంత

### చేసిన మంచిని ప్రజలకు వివరిద్దాం

### అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మనం చేసిన మంచిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దామని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై కార్పోరేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీనేతలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 90 శాతం పైగా హామీలను అమలు పరిచామన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా మాప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పింఛన్ల కోసం గతంలో రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సచివాలయ వార్డు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా 1వ తేది తెల్లవారు జామునే గడప వద్దకే పింఛన్లు అందుతున్నాయన్నారు. అదే విధంగా నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆటోలు కూడా వెళ్లని చిన్న సందుల్లో కూడా సిమెంట్ రోడ్లు వేయించామన్నారు.

నగరం మీదుగా ఫోర్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేశామని వివరించారు. మన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని సమర్ధవంతంగా తిప్పికొడదామన్నారు. మా నమ్మకం నువ్వే జగన్‌కార్యక్రమంలోభాగంగా డోర్‌టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, పార్టీ అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరాజు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైపుల్లా బేగ్, శ్రీదేవి, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ ఓబిరెడ్డి, మహిళా నగరాధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు. ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:**

మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామదేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగు బంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్దతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరఫున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.ఒరెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

## మోక్ష సాధనకు సద్గురువులను ఆశ్రయించాలి!



సభావేదిక మీద మాట్లాడుతున్న కాశీ రాజరాజేశ్వరి పీఠాధిపతి

### కాశీ పీఠాధిపతి దివ్యచైతన్య స్వామి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6ప్రభాతవార్త:** మానవ జన్మ మహోన్నతమైనదని ఈ జన్మలో ప్రతిక్షణం మోక్షసాధనకు సత్‌గురువుల సత్సంగమం కోసం పరితపించాలని కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు పిలుపు నిచ్చారు. ఇక్కడి శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న గురుదేవులు పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 25వ పుణ్యారాధన, 110వ జన్మదినోత్సవం, ఆశ్రమ 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ ఏర్పాట్లను ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షణలో పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి అధ్యక్షతన జరుగుతున్నాయి. గురువారం ఆశ్రమ ఆవరణలోని జగద్గురు ప్రవచన వేదిక మీద దేశ నలుమూలల నుంచి వచ్చిన ఆశ్రమాధిపతులు, పీఠాధిపతుల సత్సంగమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు సామాజిక విలువలు నశిస్తున్నాయన్నారు.దీనికి కారణం మనలో ధార్మికత లోపించటమే అన్నారు. మానవుడు తన జన్మరహస్యాన్ని తెలుసుకోలేక ఉదయం లేచి నప్పటి నుంచి నిద్రించే వరకు 'సంపాదన సంపాదన, సంపాదనం'టూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారని దాంతో తనను భగవంతుడు ఎందుకు పుట్టించాడనే సత్యాన్ని మరచి పోతున్నారన్నారు. మానవుల్లో నిగూఢంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తిని తట్టిలేపటానికే ఇలాంటి సాధుసమ్మేళనాలు, సత్సంగమ సభలు ఉపయోగపడతాయని వివరించారు.

**జీవితంలో సగంనిద్రకు సరిపోతుంది: దివ్యచైతన్య**

శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు, సభల్లోభాగంగా గురువారం ఉదయం సభా కార్యక్రమాల్లో భాగంగా కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు హిందీలో తన అనర్గళ ఉపన్యాసం ఇచ్చారు. ఆయన మానవ జీవితం గురించి వివరిస్తూ మానవ జన్మ వందేళ్ల సుదీర్ఘమైనదని భావిస్తామన్నారు.కానీ జీవితంలో మానవుడు సగ భాగం నిదురకే సరిపోతుందన్నారు. గతంలో కేవలం రాత్రి వేళల్లోనే నిద్రించే వారని ప్రస్తుతం పగలు రేయి కూడా నిద్రపోతూ తమ జీవితరహస్యాన్ని తెలుసుకోలేకపోతున్నారన్నారు. ఇది తెలియజేసేందుకు ఇలాంటి సనాతన సభలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. బాల్యం వృద్ధాప్యంకు 25శాతం సరిపోతుందన్నారు. మిగిలిన 25శాతం కాలంలో మనం ఎంత కాలం జీవిస్తామో తెలియదు కానీ ఇహపర సుఖాల కోసం మనం పడే తాపత్రయం అంతా ఇంతా కాదన్నారు. మన జీవితానికే కాకుండా మరో ఐదారు తరాల కోసం సంపాదనలో పరుగులు తీస్తూ ఉన్నామన్నారు. గాలి బుడగ లాంటి జీవితం సత్యాన్ని మానవుడు గ్రహించేటట్లు చేసేది గురువు అన్నారు. ఆ గురు బోధనల కోసం ఆశ్రమాలను ఆశ్రయించకతప్పదన్నారు.ప్రతి క్షణాన్ని మోక్ష సాధన కోసం పరితపించాలని పరుగులు తీయాలన్నారు.భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి మహోన్నత మైనదని వివరించారు. ఆశ్రమాలు పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రాలని అక్కడ గురువు బోధనలతో మోక్షసాధనకు ప్రయత్నించాలని కాశీ మఠాధిపతి వివరించారు.ఈ సభలో స్వాముల హిందీ ప్రసంగాలను వశిష్టాశ్రమ పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి తెలుగులో అనువదించారు. సభలో కాశి గంగామహల్ పీఠాధిపతి దేవానందగిరి స్వామి, కొక్కర చేడు శ్రీశంకరానందగిరి గురు సేవారశమాధిపతి గురుచరనానందగిరి స్వామిని, తదితరులు పాల్గొని తమ ప్రసంగాలను అందించారు.



## రూ. 160 కోట్లతో జి-20 సదస్సు పనులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాకారంతో మహా విశాఖ నగరపాలక సంస్థ 160 కోట్లతో జి-20 సదస్సుకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మున్సిపల్ కమిషనర్ రాజాబాబు గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సదస్సు గతనెల 27 నుంచి 30 వరకూ బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూలో జరిగిన సంగతి తెలిసిందేనని వివిధ ప్రభుత్వ విభాగాలు సదస్సుకు సంబందించి సుమారు 400 మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొంటూ సుందరీకరణ పనులకు 115.7 కోట్ల రూపాయులు వ్యయపరిచినట్టు చెప్పారు. విశాఖపట్నం, విమానాశ్రయం నుంచి భీమిలి వరకు 127 పనులకు 32.62 కోట్లు ఖర్చుచేశామని అదేవిధంగా ఫిషింగ్ హార్బర్ నుంచి పార్కు హోటల్ వరకు 8.11 కోట్లు ఇతర ముఖ్యమైన మార్గాల్లో 230 పనులకు గాను 70.72 కోట్లు ఖర్చు చేశామన్నారు. పనుల్లో ఎక్కడ నాసిరకం లేదని సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనడంతో విశాఖపట్నం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నగరాల జాబితాలో చేరిందన్నారు.

ఇప్పటికే 83.40 కోట్లతో 360 పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయ లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల విడుదల చేసిందని మిగిలిన మొత్తం త్వరలో ఇవ్వనుందని జీవీఎంసీ నోడల్‌ఏజెన్సీగా పనిచేసిందని పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ సిటీగా పురొందినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలో 133 కుటుంబాలకు టిడ్కో ఇళ్లు ఇస్తామన్నారు. ఫుట్పాతులపై వ్యాపారాలు చేయరాదని వెండర్స్ జోన్లలో వ్యాపారాలు చేయాలని ఇందుకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 36వేలమంది భక్తులకు తుంబురుతీర్థం పుణ్యస్నానాలు

**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణ పౌర్ణమి పర్వదినం గురువారం మధ్యాహ్నం వరకు కలియుగవైకుంఠం ఏడుకొండల్లోని తుంబురు తీర్థంలో 36వేలమంది భక్తులు పుణ్యస్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండురోజులు పాటు తుంబురుతీర్థానికి అనుమతించి భక్తులకు సకలసౌకర్యాలు కల్పించారు. భక్తులకు నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ అందించారు. తిరుమల పోలీసు, టిటిడి విజిలెన్స్, అటవీశాఖ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది భక్తులకు చక్కటి సేవలందించడంతో ప్రశాంతంగా పుణ్యస్నానాలా చరించారు.

## ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అమరావతి ప్రాంత రైతులు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంత రైతులు ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి (సీజెఐ) ధర్మాసనం ఎదుట న్యాయవాది దామా శేషాద్రి నాయుడు ప్రత్యేకంగా కోర్టులో ప్రస్తావించారు.ఈ పిటిషన్‌పై ఈ నెల14వ తేదిన విచారణ చేపడతామని సుప్రీం కోర్టు తెలిపింది.ఈ నెల 10న ఈ పిటిషన్‌పై విచారణకు తీసుకోవాలని రైతుల తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయమూర్తిని అభ్యర్ధించారు. అందుకే పిటిషన్‌ను ఈ నెల 14న విచారణకు తీసుకుంటామని చెప్పారు. అమరావతి రైతులు ఇప్పటికే ఆర్-5 జోన్‌పై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. అంతకు ముందు పెండింగ్‌లో వున్న కేసు లకు ఈ పిటిషన్ జతపర్చాలని రిజిస్ట్రీ హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జిఒపై మధ్యాంతర ఉత్తర్వులు ఇవ్వలేమని వెల్లడించింది.

రాష్ట్రంలో ఏ ప్రాంతానికిచెందిన పేదలకైనా రాజధాని అమరావతి లోని 900 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వీలుగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తూ ఆర్-5 జోన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

దీనిపైహైకోర్టులో రైతులు ఫిల్ దాఖలు చేసి, మధ్యంతర ఉత్తర్వులను కోరారు.అయితే హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వం చేపట్టే కార్యక్ర మాలపై తరచు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సరికాదనేరీతిలో వ్యాఖ్యానించింది. అంతే కాకుండా రాజధానిలో ఇళ్లస్థలాలు ఇంకా కేటాయిం చకుండా ఎందుకు ఫిల్ వేసారని ప్రశ్నించింది.ఈ క్రమంలో రాజధాని రైతులు సుప్రీం కోర్టులో ఫిల్ దాఖలు చేసారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

TN No: 01/2023-2024/SE(WS)/EE-III(WS)/DB-III

Dt: 06.04.2023

No. of Works = 1 Value of Work - Rs.118.80 Lakhs

Downloading Starting Date: 07.04.2023

Tender Closing Date: 21.04.2023

Further Details at http://tender.apeprocurement.gov.in

O/o EE-III(WS) Cell No.81878 97599

For Commissioner

వార్త

ప్రకృతి ఒక విధంగాను, విజ్ఞానం మరొక విధంగాను ఎప్పుడూ, ఏనాడూ పొరపాటున కూడా చెప్పవు.

-ఎడ్మండ్ బర్క్

# ఉపేక్షిస్తే ఉపద్రవమే!

కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే అందులో రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయ నాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలు ఆనాటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యలను పరిష్కారంవైపు అడుగులీడుతున్నట్లు కన్పించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకున పెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపార వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు ప్రస్తుతం రెండు వేలకోట్ల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనా. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది. ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాల జోరు పెరుగుతున్నది. డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సభ్యులను ఇటీవల పోలీసులు పట్టుకున్నారు. డార్క్‌నెట్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్న విషయం వెలుగుచూసింది. పోలీసులకు దొరకకుండా విక్కర్ మీ యాప్, హాలిపాష్ లాంటి రకరకాల పేర్లతో తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలడం ఆందోళన కలిగించే అంశం. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటుచేసి కవర్లను పరిశీలించి డ్రగ్స్ ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని నిబంధనలు ఉన్నా చాలా సంస్థలు పాటించే పరిస్థితుల్లో లేవు. హైదరాబాద్ నగరాన్ని తీసుకున్నా సరాసరి రోజు పదిలక్షలకుపైగా కొరియర్లు వస్తుంటాయని, వాటన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యేపని కాదనే వాదనను కొట్టివేయలేం. హైదరాబాద్‌కో, తెలంగాణకో కాదు. నేడు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం కొన్ని కొరియర్ల ద్వారా విస్తరిస్తున్నదనే వార్తలు వెలువడుతున్నాయి. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్‌ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణిలో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యంకాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తుపదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాడులు నిఘా పెరిగేకొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తు పదార్థాల వ్యాపారులు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలనుంచి డ్రగ్స్‌ను కొన్ని కొరియర్ సర్వీసుల ద్వారా భారత్‌లోకి పంపుతున్నారు. వాటిని అంతసులభంగా గుర్తించకుండా గుళికలు,పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా తరలిస్తున్నారు. ఇతర దేశాల్లో ఎలా ఉన్నా భారత్‌లో డ్రగ్స్ వ్యాపారం వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావుడి, శ్రద్ధ ఆ తర్వాత కేసులు పరిశీలించి, పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టులో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు బయటకు వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. మొత్తం మీద ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువు తున్న బాల బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఏ స్థాయి వరకు వచ్చిందో ఊహించు కోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రం కావడానికి పొగమంచులా విస్తరించడానికి కారకులెవరు? కారణం ఏమిటి? పరిశీలిస్తే ముందుగా ఇందులో తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను, ఆ తర్వాత రాష్ట్రపాలకులనే. అధికారంలో ఏ పార్టీ ఉన్నా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు.రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశంలో విస్తరి స్తుంటే నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు. కనీసంరాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయం, సహకారాలలో లోపం డ్రగ్స్‌వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం నడుం బిగించాలి. సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటి కంటే మించి చట్టాల్లో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీ మూల్యం చెల్లించకతప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుం బిగించాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య,వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్ల నుండే.



బెత్‌డే

## ప్రజావాక్కు



### విపక్షాల ఐక్యతాయత్నాలు

వచ్చేయేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపిని ఓడించాలన్న ఆకాంక్ష అన్ని ప్రతిపక్ష పార్టీల్లో బలంగానే కనిపిస్తోంది.అయితే ప్రతిపక్షాల ఐక్యతాయత్నాలు అన్నీ బలహీనంగాఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రాలలో అనూహ్యంగా బలంపెంచుకొని సంపూర్ణ విజయం దిశగా అడుగులు వేస్తున్న బిజెపిని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకంకాక తప్పదు అన్న అభిప్రాయం సర్వత్రా ఉంది.కానీ ఆచరణలోకి వచ్చేసరికి తమ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు మాత్రంకాంగ్రెస్‌తో ఎలాంటిసంబంధానికైనా ససేమిరా అంటున్నాయి. విపక్షాల ఐక్యత కోసం కృషి చేయకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన వ్యవహరిస్తున్నాయి. ఎనిమిది పార్టీలకు చెందిన తొమ్మిదిమంది నాయకులుకలిసి ప్రధానమంత్రికి లేఖ రాయడంతో మూడో ప్రత్యామ్నాయం కోసం కృషి మొదలైందన్న భావం మొలకెత్తింది. అయితే కాంగ్రెస్‌ను భాగస్వామ్యం చేయకుండా జరుగుతున్నమూడో ఫ్రంట్ ప్రయత్నాలు సఫలంకాలేదని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి. బీహార్‌ముఖ్యమంత్రి చేస్తున్నప్రయత్నాలను మమత, అఖిలేష్, కేజ్రీవాల్‌వంటినేతలు తమవైఖరితోతుంగలోకి తొక్కుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రశ్నపత్రాల లీకేజీ

ఇది చాలా దుర్మార్గం. పదవ తరగతి పరీక్షా పేపర్లు లీక్‌కు సంబంధించిన నేరాల్లో నేరానికి పాల్పడ్డ ఉపాధ్యాయులు, ఉద్యోగుల్ని కఠినాతికఠినంగా శిక్షించాలి.భావిభారత పౌరుల జీవితాలతో ఆటలాడుకుంటూ డబ్బుకు కక్కుర్తిపడి అవినీతికిపాల్పడుతూ నేరాలుచేసే ఉద్యోగులను తక్షణం ఉద్యోగాల నుండి తొలగించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన భవిష్యనిధిని ఇతర ఆర్థిక సహకారాలను ప్రభుత్వం రద్దు చేయాలి. ఇటువంటి కఠినమైన శిక్షలు అమలు కానినాడు విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అసత్యప్రచారం

తాను చాయ్‌వాలానని గుజరాత్‌లోని ఒక రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని మోదీ చెబుతుంటారు. అయితే ఆయన టీ అమ్ముతుండగా చూసిన వాళ్లెవరూ లేరు. తాను టీ అమ్మానని చెబుతున్న ప్రాంతంలో ఆ సమయంలో అసలు రైల్వేస్టేషనే లేదని వార్తలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రజలకు అనుమానాలు కూడా చాలా ఉన్నాయి. కాని వారి అనుమానాలు ఎప్పటికీ నివృత్తికావు.

-నందూరి శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రజల్లో అసంతృప్తి మాటేంటి?

ఎమ్మెల్యేల్లో నేతల్లో అసంతృప్తి ఉంటే మీరు చూసుకోవాలి కదా అని ముఖ్యమంత్రి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో అన్నారు. నేతల్లో అసంతృప్తి కంటే ప్రజల్లో వ్యతిరేకత రోజు రోజుకి పెల్లుబుకుతోంది. ఇందుకు ప్రధాన కారణం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు కాకపోవడం. యేటా జాబ్ క్యాలెండర్ అన్నారు. పాడి రైతులకు, రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. విద్యుత్, మద్యం, ఇలా ప్రతి అంశం మీద చెప్పింది ఒకటి, చేస్తుంది అందుకు పూర్తిగా భిన్నం. ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంటే నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పన్నులభారం పెంచి మధ్యతరగతి నడ్డివిరిచారు.రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చైనా దబాయింపు చెల్లదు

భారత్ పట్లచైనా దబాయింపు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది. ఈసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పదకొండు ఊళ్లకు తన సొంత పేర్లు తగిలించి అవి మావే అంటూ మ్యాప్‌లు తయారు చేసింది. ఈ బారసాల కార్యక్రమం ఇప్పుడే మొదలైంది కాదు. ఎప్పటినుంచో వివిధ రకాలఎత్తులతో భారత్‌కి సవాలు విసురుతూనే ఉంది. ఇరు దేశాల మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దు రేఖ,మెక్‌మహాన్ సరిహద్దుని తాను గౌరవించనని, అరుణాచల్ ప్రదేశ్ వాస్తవానికి తనదక్షిణ టిబెట్ అనిచెప్పడం దాని రివాజు. అందుకనే భారత్ ప్రముఖులు ఎవరైనా ఆ రాష్ట్ర పర్యటన చేస్తే తన అభ్యంతరం వ్యక్తం చేస్తూనే వస్తోంది. ఒకవైపు భారత్‌కి సరిహద్దులో ఇబ్బందులు సృష్టిస్తూ, మరోవైపు స్నేహహస్తం చాచడం చైనా వైఖరి. ఆ వైఖరికి తగ్గట్టుగా భారత్ దీటుగా స్పందించడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చాలా గ్రహాలు ఉన్నాయి!

వైకాపా విముక్తఆంధ్రప్రదేశ్ మా ఎజెండా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటున్నారు. నిజానికి ఒక్క వైకాపానే కాదు, మేధావుల ముసుగులో చాలా మంది అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం చూస్తున్నాం. అలాగే వివిధ కుల సంఘాల నేతలు కులం కార్డుతో పైరవీలు చేయడం, పెడితే పెళ్లి కూడు చందంగా తయారయ్యారు. వీరివలన ఆయా కులాల్లోని పేదలకు ఒరిగేది ఏమీలేదు.ఇటువంటి దుష్టశక్తుల వికృత చేష్టలపై ప్రజలను అప్రమత్తం చేయాలి. అప్పుడే సమాజం, రాష్ట్రం బాగుపడతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గృహహింస నివారణకు ఏదీ మార్గం?

**అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింస ను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు.**



తండ ప్రభాకర్ గౌడ్

గృహహింస, లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం చాలా కష్టమైన విషయం. కానీవీటి గురించి ఎలాగైనా మాట్లాడండి అంటారు మారిస్కాహర్గటే. ఇటీవల విడుదలైన 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా -2022' సర్వే ఫలితాలను గమనిస్తే గృహహింస పట్ల మన సమాజం పాటిస్తున్న ఉద్దేశపూర్వక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు. సర్వే ప్రకారం 2021లో మహిళలపై దాడులకు సంబంధించి దేశంలో నమోదైన కేసుల సంఖ్య 21.22 లక్షలు. ఇందులో భర్త, అతని బంధువుల నుండి వేధింపులు కేసులు 1,36,234, అత్యాచార ఘటనలు 31,677, కిడ్నాప్‌లు 75,369, లైంగిక వేధింపులు 89,200, వరకట్న వేధింపులు 13,508, నమోదైన మొత్తం కేసులలో రాష్ట్రాల వారీగా అసోం, తెలంగాణ, ఢిల్లీలు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. ఆలుమగలకు స్వర్గసీమగా ఉండాల్సిన గృహం నిత్యహింసతో నేడు నరకానికి నకలుగా మారుతోంది. అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింసను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు. గృహహింసకు గురవుతున్న బాధితులకు భర్త, భర్తతరపు బంధువులు, కుటుంబ సభ్యులు,మాజీ భర్తలు లేదా భాగస్వాముల నుండి కష్టాలు, హింస ఎదురవుతున్నాయి. ఈ హింస అనేక రూపాలలో కనిపిస్తోంది. మొదట చిన్న చిన్న మాటల ద్వారా తిట్టడం, విమర్శించడం, తదుపరి నేరుగా గాయపరచడం, ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా కొట్టడం, స్త్రీ భద్రతకు హాని కలిగించడం, శారీరక వైకల్యం ప్రాప్తించేలా కొట్టడం మానసిక వేధింపులు, లైంగిక దాడి, ఆసిడ్‌దాడులు, చేతిలో ఉన్న పరికరాలు, వస్తువులతో కొట్టడం, కాల్చడం, పరువు హత్యలు, అంతిమంగా చంపడం వరకు అనేక రూపాలలో గృహహింస కనిపిస్తుంది. రాజ్యాంగంలోని 14వ నిబంధన స్త్రీ, పురుషులు సమానులు అని చెబుతున్నా స్త్రీలపై హింస, ఆధిపత్యం తరాలుగా కొనసాగుతూనే ఉంది. దీనికి అనేక సామాజిక, చారిత్రక, సాంస్కృతిక ప్రవర్తనాపరమైన కారణాలున్నాయి. కోపం, దురుసుప్రవర్తన, ఆర్థిక ఇబ్బందులు, పేదరికం, స్త్రీ పురుష హోదాలో తేడాలు, భార్యను నియంత్రించాలనే స్వభావం, సారాయి, మద్యం, డ్రగ్స్ సేవించడం, పనిఒత్తిడి మానసిక కుంగుబాటు, వివాహేతర సంబంధాలు కుటుంబ పోషణ బాధ్యత వహించకపోవడం, భాగస్వామిపై నమ్మకం లేకపోవడం, తరాలుగా వస్తున్న పితృస్వామ్య ఆధిపత్య భావజాలం, భార్య తన మతాచారాలు పాటించలేదనే కారణం, కొడుకు కావాలనే కోరిక, వరకట్న సమస్య, పరువు హత్యలు, ఆస్తితగాదాలు, వారసత్వంపై తలెత్తే సమస్యలు, దత్తత సమస్యలు, వృద్ధాప్యంలో పోషణ సమస్య, అనారోగ్యానికై గురవడం, లాంటి అనేక కారణాల వల్ల స్త్రీలు గృహహింసకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ప్రకారం భారతీయ మహిళల్లో మూడింట రెండువంతుల మంది గృహహింసకు గురవుతున్నారు. దేశంలోని 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సుగల 70 శాతం మంది వివాహిత మహిళలు భర్తల చేతిలో దెబ్బలు తినడం, లైంగిక దాడులు గురవుతున్నారు. దేశంలోని 55 శాతం మంది మహిళలు గృహహింసకు గురవుతున్నారు. 1995



నైనాసాహ్ని తాందూర్ హత్యకేసు, ఇటీవలి న్యూఢిల్లీ, శ్రద్ధావాకర్ హత్య దేశంలోని గృహహింసపై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కుకు విఘాతం కలగడంతో పాటు స్త్రీల మరణాలకు గృహహింస కారణమవుతుంది. భర్త, కుటుంబ సభ్యుల దాడులు, హింస వల్ల గాయలు కావడం, ఆస్పత్రులపాలు కావడం, వైకల్యం ప్రాప్తించడం, ఆరోగ్యం దెబ్బతినడం, పనికి వెళ్లలేకపోవడం, స్నేహితులకు దూరంకావడం, మానసిక కుంగుబాటు,హింసను మరచిపోవడానికి మద్యం, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడటం, అసురక్షిత, అక్రమ లైంగిక సంబంధాలకు అలవాటుపడటం వంటి ప్రభావాలు కలుగుతున్నాయి. భారతీయ శిక్షాస్మృతిలోని 498ఎ కింద గృహహింస లేదా వరకట్నం వేధింపులు మొదలగు వానిపై ఒకే నివాసంలో ఉంటున్న భర్త, భర్తతరపు బంధువులపై బాధితులు కేసు పెట్టవచ్చు. 2018లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేసులో కక్షిదారులుగా నేరారోపణలు ఎదుర్కొంటున్న భర్త తరపు బంధువులు, పెద్ద మనుషులపై భార్య కేసు వేసినట్లయితే వారు ప్రతి వాయిదాకు తప్పనిసరి రానవసరం లేదు. కేసులోని ప్రధాన నిందితుడు అన్ని నడపవచ్చు. 2005 నాటి గృహ హింసా నిరోధక చట్టాన్ని గృహహింసా నిరోధించడానికి చేసిన పటిష్ట చట్టంగా చెప్పవచ్చు. 2006 నుండి అమలవుతున్న ఈ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక రక్షిత అధికారి, ఒక కౌన్సిలర్, ఒక న్యాయవాదిని, ఒక పోలీసు అధికారిని నియమిస్తారు. గృహహింస దరఖాస్తు అందిన మూడు రోజుల్లోనే ఇరుపక్షాల వాదన తొలిసారి వినటం, 60 రోజులలో తుది తీర్పు వెలువరించేలా వేగంగా విచారణ చేపడుతున్నారు. ప్రొటెక్షన్ అధికారి మొదట కౌన్సిలింగ్ చేసి సర్దుబాటుచేసే ప్రయత్నం చేస్తారు.వినకపోతే న్యాయమూర్తికి కేసు పంపుతారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లు, సఖీ సెంటర్లు, భరోసా కేంద్రాలు, షీటీంలు,తదితర వేదికల ద్వారా గృహహింసా నిరోధానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. గృహ హింసపట్లస్త్రీలలోను, సమాజంలోను తగిన చైతన్యం లోపించింది. ఏది గృహహింస అన్న నిర్వచనం అర్థం చేసుకోవడంలో స్త్రీలకు స్పష్టత రావాల్సి ఉంది. కొద్దిపాటి హింస ఒకే, ఆమోదించతగినదే. వారసత్వంగా వస్తున్నదే. చూస్తున్నదే అన్న భావన సమాజంలో ఉంది. ఒకవేళ కొద్దిగా చదువుకొని స్వతంత్ర వ్యక్తిత్వం గల స్త్రీలు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఇతర సమాజం ఇంటిగుట్టు బయటేసినట్టుగా తప్పుగా చూస్తున్నారు. భర్తపై కేసుపెడితే ఆనక ఇంట్లో ఉండటం కష్టం. ఇక పిల్లల పోషణ, నివాసం సమస్యగా మారుతుంది. చట్టం ప్రకారం 498ఎ కింద అదే ఇంట్లో స్త్రీ ఉండేలా జిల్లా అధికారులు ఏర్పాటుచేయాలి. కాని ఎక్కడా ఇది అమలు కావడం లేదు. కేసు నమోదు చేశాక తగిన సహాయం అందకపోవడం, కేసుల సుదీర్ఘకాలం నడవడం ఈలోగా బెదిరింపులు, హత్యలు దాడులు జరుగుతున్నాయి. గృహహింస నిరోధానికి ఇప్పుడున్న చట్టాలకు మరింత పదును పెడుతూ నూతన మార్పులు కూడా తేవాలి. స్కాండినేవియన్ దేశాలలాగ గృహహింసను పసిగట్టి, వెంటనే కేసు నమోదు చేసే ప్రత్యేక పోలీసు అధికారులను నియమించాలి. ఈ పోలీసులు ప్రతినెలలో ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించి గృహహింస జరుగుతుందా లేదా అన్నది రూఢీ చేసుకుని రిపోర్టు తయారు చేయాలి.గట్టిగా అరుస్తూ బెదిరించడం, కేకలు వేయడం, వస్తువులు విసరడం, స్త్రీలపైహింస ఆనవాళ్లు కనిపించడం ఇరుగు పొరుగు వారు హింసా ఆనవాళ్లు చెప్పడం అనుమానాస్పద శారీరక వైకల్యం మరణాలు సంభవించడం అకస్మాత్తుగా అనారోగ్యం పాలుకావడం తదితర విషయాలను పసిగట్టి తన విచక్షణ మేరకు వెంటనే పోలీసు అధికారి కేసు నమోదు చేసేలా చట్టంలో మార్పులు చేయాలి. దీని అమలుకు ఎక్కువ సంఖ్యలో పోలీసు అధికారులను నియమించాలి.గృహహింస కేసుల్లో బెయిల్ రద్దు చేయడం, ఫాస్ట్‌ట్రాక్ మహిళా కోర్టుల ఏర్పాటు,నిర్ణీత కాలవ్యవధిలో తుది తీర్పు వెలువరించడం, ఉద్యోగినుల కోసం సెలవుదినాల్లో విచారణ చేపట్టడం, గృహహింసను గుర్తించి ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం, వచ్చేలా బాలికలను చిన్ననాటి నుంచే నేర్పించడం, స్త్రీలను గౌరవించేలా అబ్బాయిలకు ఇంట్లోపాఠశాలల్లో నేర్పించడం, గృహహింసపై పాటిస్తున్న నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టి వెంటనే పోలీసులకు చెప్పేలా,ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రచారం చేయడం చేయాలి.మీ ఇల్లు ఎంత బాగున్నా,మీరు ఎంత తెలివైనవారైనా, మీరు గృహహింసకు గురికావచ్చు.భాగస్వామి గృహహింసప్రారంభిస్తే వెంటనే నో చెప్పాలి. ప్రారంభంలోనే నిరోధించాలి. ప్రతి విషయాన్ని చర్చలద్వారా పరిష్కరించుకుందామని చెప్పాలి. సున్నితంగాఉండాలని,దుర్భాషలాడకూడదని పదేపదే చెప్పి చూడాలి.స్త్రీ, పురుషులు సమానులని నిజమైన పురుషులు స్త్రీలను బాధించరని, నిజమైన ప్రేమ ద్వేషాన్నికోరుకోదని బలమైన వాదన వినిపించాలి. నిశ్శబ్దం, సహించడం మరింత హింసకు దారితీస్తుంది. ●

# నేడు వైద్యం ఎందుకింత ఖరీదవుతోంది?

డాక్టర్ తాతా సేవకుమార్

మనదేశంలో నేడువైద్యం చాలా ఖరీదైపోయింది. అమెరికన్ డాలర్‌తో పోల్చుకుంటే ఇతర దేశాల కంటే నేటికీ మనదేశంలోనే వైద్యం చౌక అనిపించవచ్చు కానీ మనదేశ ప్రజలకు మాత్రం వైద్యం ఇప్పుడు బహుభారంగా మారిందనే చెప్పాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా వైద్యరంగం అనేది సేవా రంగమా, వ్యాపార రంగమా అని తేల్చి చెప్పడం లేదు. సందర్భానుసారంగా ఆయా రంగాలను వాడుకోవడం జరుగుతోంది. ఏదేమైనా ఆరోగ్యరంగం, దాని ఆధారిత రంగాలైన ఫార్మారంగం, ఇంజక్షన్లు సూదుల దగ్గరనుండి నేటి అత్యాధునిక ఎంఆర్ఐ స్కాన్ల వంటి యంత్రాలవరకు, కాటన్ స్వాబ్ నుండి కట్లు కట్టే గాజువస్త్రం వరకు జిఎస్‌టిలతో కలిసి చాలా ఖరీదు అయిపోతున్నాయి. గతంలో మందులపై జిఎస్టీ ఐదు శాతం మాత్రమే ఉండేది. మోడీప్రభుత్వం 12 శాతానికి పెంచింది. ఇప్పుడు మళ్లీ మందుల రేట్లు పెంచే ప్రయత్నం చేస్తుంది. సూదులు, సిరంజిలు, డయాగ్నోస్టిక్ కిట్స్, దూది మొదలైన వాటిపై 12 నుంచి 18 శాతం జిఎస్టీ వసూలు చేయడం జరుగుతుంది. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగంలో అన్ని రాష్ట్రాల్లో వైద్యకళాశాలలు పెరిగిపోయాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫీజు ఆయారాష్ట్రాలలో సంవత్సరానికి 15 నుంచి 20వేల వరకు ఉంటే, ప్రైవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా అయిన అన్ని ఫీజులు కలిపి లక్షకుపైగానే వసూలు చేయడం జరుగుతుంది. ఇక బి కేటగిరి సీట్లు లక్షల్లో ఉంటే ఎన్నారై సీట్లకు కోట్లల్లో ఫీజులు ఉంటున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పొందిన వారు సరే, లక్షలకు లక్షలు కట్టి చదివిన వారు మళ్లీ వృత్తిలో ఆ లక్షలు సంపాదించుకోవాలనుకోరా? అందుకే మన దేశంలో ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని అవకాశాల్ని, అక్రమమా, సక్రమమా అని చూడకుండా వినియోగించుకోక మానరు. అప్పుడు వైద్యం ఖరీదుగాక ఏమవుతుంది? లక్షలు పెట్టి చదివిన వారిని సంపాదించుకోవద్దని అనగలమా?ప్రభుత్వమే ఆలోచించాలి. ప్రైవేట్ వైద్య కళాశాల నిర్వహణ మాత్రం అంత తేలిక కాదు. ప్రైవేట్ వైద్యకళాశాలలో అవసరమైనంత మంది ఆచార్యులు దొరకటం లేదు. దొరికిన వారుకూడా ఎంతకాలం ఆ కాలేజీలో ఖచ్చితంగా పనిచేస్తారన్నదిచెప్పలేని విషయం.



ప్రస్తుతం ఎన్ఎంసి రూల్స్ కాస్త కఠినంగా ఉన్నాయి కనుక ఆ ధోరణికి కొంచెం కళ్లెం పడిందని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాల్లోనే చదువుకు అయిన ఖర్చు హాస్పిటల్ ఎస్టాబ్లిష్ చేయడానికి అయిన ఖర్చు, హాస్పిటల్ పరికరాలకు అయిన ఖర్చు సంపాదించుకోవాలని ఏ వైద్యునికైనా ఉంటుంది. కాబట్టే అవకాశాలున్న ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా ఎడాపెడా సంపాదించాలనుకుంటున్నారు. వారికి కళ్లముందు పెట్టిన ఖర్చు కనబడుతోంది. కానీ రోగుల ఆర్థిక పరిస్థితి కనిపించడం లేదు. రోగులు కూడా ఏదో చిన్న ఆరోగ్యసమస్య వచ్చినా తోలుతే ఆయా స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల దగ్గరకే వెళ్లడం జరుగుతుంది. ఫ్యామిలీ డాక్టర్ లాగా పరీక్షలు లేకుండా, వ్యాధిని కచ్చితంగా నిర్ధారించకుండా వైద్యంచేయడం వారికి వైద్యశాఖపరంగాసాధ్యం కాదు. అందుకు అనుమానిత వ్యాధులు అన్నింటికీ పరీక్షలు తప్పనిసరి అవుతాయి. దీనినే ఎవిడెన్స్‌బేస్‌డ్ ట్రీట్మెంట్ అంటారు. పరీక్షలు చేయకుండా వ్యాధి నిర్ధారించకుండా చికిత్సచేస్తేరోగులు ఊరుకునే పరిస్థితుల్లో లేరు. వినియోగదారుల చట్టంలో వైద్యుల్ని వైద్యసేవల్ని చేర్చాక పరీక్షలు మరీ తప్పని సరి అయ్యాయి. వ్యాధి ఏదో వైద్యునికి తెలిసినా, పరీక్షల్లో నిర్ధారణ చేయకుండా వైద్యం చేయడం సాధ్యంకావడంలేదు. ఒకవేళ వైద్యులు పరీక్షలు రాయకపోయినా రోగులే తమకు ఫలానా పరీక్షలు చేయాలని అడిగిమరీ రాయించుకునే వారు లేకపోలేదు. చిన్నతలనొప్పి కూడా సిటీస్కాన్, ఎమ్మారై అడుగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైద్యవిద్య దగ్గర నుండి ప్రతిదీ వ్యాపారమయమైన నేపథ్యంలో వైద్యసలహా,వ్యాధినిర్ధారణ పరీక్షలు,మందులు ప్రభుత్వ విధిస్తున్న వివిధరకాల పన్నులు, క్లినిక్‌లు, హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ ఖర్చులు మొత్తం అన్నిరకాల ఖర్చులు రోగుల నుండి వైద్యులకు, వైద్య ఆధారిత అనుబంధ విభాగాలకు ప్రభుత్వానికి రావాలి. అందువల్లనే వైద్యం బాగా ఖరీదైపోయిందని చెప్పవచ్చు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వెల్నెస్, ఫ్యామిలీ ఫిజిషియన్ క్లినికల్ వల్ల కాస్త పేద ప్రజలకు లాభం చేకూర్చవచ్చు. వైద్యం ప్రతిఒక్కరికి అనివార్యం. దాన్ని సాధ్యమైనంత వరకు పేదలకు సైతం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వైద్యవిద్య నుండి ప్రభుత్వాలు విధిస్తున్న జిఎస్టీ, ఇతర పన్నులు, విద్యుత్ రాయితీలు ఇస్తే వైద్యానికి అవుతున్న ఆర్థిక భారాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చు. నేడు వైద్యానికి అవుతున్న ఖర్చులవల్ల లక్షలాది మంది దారిద్ర్య రేఖకు దిగువనకు చేరువవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా హెచ్చరిస్తోంది. తొలుత ప్రభుత్వాల వైఖరిలో మార్పురావాలి. వైద్యులు కూడా వైద్యం అంటే సామాజిక బాధ్యత అని, వ్యాపారం కాదని గుర్తించాలి. ●

# సిద్ధాంత వైరుధ్యాల నడుమ 'హిందూత్వం'

జయసూర్య

వినాయక దామోదర సావర్కార్ ప్రస్తావన భారతీయ జనతాపార్టీ దేశాధిపత్యం చేపట్టిన ప్రస్తుతంలో తరచు రాజకీయ రంగంలో చర్చనీయాంశంగా భారత ప్రజలకు ఆసక్తిదాయకమైంది. గాంధీ, సావర్కార్‌ల స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సిద్ధాంత వైరుధ్యం కారణంగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, సావర్కార్ పట్ల ప్రతికూల, అనుకూల వైఖరిలు ప్రదర్శిస్తున్నారు. గాంధేయ వారసత్వం పుణికి పుచ్చుకొన్న రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యత్వం రద్దు, భారత జాతీయ కాంగ్రెస్ బిజెపి నాయకత్వంపై 'హిందుత్వ' మిషగా విరుచుకు పడుతూ సావర్కార్‌ను, తెరపైకి తెస్తోంది. గాంధీ జీవితమంతా హిందూయిజం అభిలషించినట్టే, సావర్కార్ జీవితాంతం హిందుత్వం (ప్రాతిపదికన హిందూ రాష్ట్రం (దేశం) వాంఛించారు. కేవలం హిందూమత సిద్ధాంత జీవన విధానాల ఔన్నత్య విలు వలకు ప్రాధాన్యత ఇస్తూ సత్యం, అహింస మతసహనం అన్ని మతాల సహజీవన లౌకిక, సర్వోదయం కోరుకున్నారు. మత ప్రమేయం లేని రాజ్యం, రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు.బ్రిటిష్ పాలనను పారద్రోలడానికి నాటి జాతి ఏకమై సంఘటి తమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ద్విజాతి సిద్ధాంతం తలకెత్తుకొని, పాకిస్థాన్ ఏర్పాటు కారణంగా అఖండ భారతావనిని హిందుత్వ ప్రాతిపదికన ఒకే దేశంగా నిర్మించుకోవా లనే ఆశయంతో ఉన్న హిందుత్వ వాదానికి అవరోధమైంది. అఖండ భారత్ చీలిపోయింది. తప్పలేదు. గాంధీ, సావర్కార్‌లు ఇద్దరూ నిష్కళంక దేశభక్తులే. కాని స్వాతంత్ర్యసమర చరిత్ర పరిశీలిస్తే 1910నుంచే ఇద్దరూ పోరాటపంథాపై విభేదిస్తున్నారు. గాంధీజీ, సావర్కార్‌లు 1909 అక్టోబరు 24న లండన్‌లో ఒకే వేదికపై,మాతృదేశ విముక్తి లక్ష్యంతో కలుసుకొని భిన్న ధృవాలుగా స్వాతంత్ర్య సాధనా కార్యాచరణలు నాడే స్పష్టం చేశారు. సత్యం, అహింస గాంధీజీ ఆయుధాలుగా స్వాతంత్ర్య పోరాటానికి సారధ్యం వహించి జాతిపితగా గుర్తింపు పొందారు. వినాయక దామో దర సావర్కార్, హిందుత్వ దేశ లక్ష్య సాధన కోసం సాయుధ తిరుగుబాటు పోరాట దీప్తితో హిందుత్వపితగా అత్యంత త్యాగ, సాహస పోరాటాలకు సారధ్యం వహించారు. స్వాతంత్ర్యానంత రం కూడా హిందు రాష్ట్ర (దేశ)ఆవిర్భావ లక్ష్యంతో అవిశ్రాతంగా త్యాగశీలిగా గుర్తింపు పొందారు.గాంధీజీ రచన 'హింద్ స్వరాజ్' ను సావర్కార్ రచన '1857 స్వరాజ్య సంగ్రామం' రెండూ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిష్ ప్రభుత్వ నిషేధానికి గురి అయినా భిన్నదృక్పథాలకు నాడే ఆజ్యం అందించాయి. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అయినా దేశ విభజన వరకు ఒకే లక్ష్యసాధనలో అహింస అయినా సాయుధమైనా సుమారుగా నాలుగు దశాబ్దాలు స్వరాజ్య సాధనా లక్ష్యానికి అంకిత మయ్యాయి.స్వాతంత్ర్య వీర సావర్కార్ తొలిగా 1908లో మరాఠీలో రాసిన '1857 స్వరాజ్యం సంగ్రామం' భారత విప్లవ పోరాటానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందించింది. అమర్ షహీద్ భగత్‌సింగ్ ఆ గ్రంథాన్ని బ్రిటిష్ ప్రభుత్వం కళ్లుగప్పి సాహసం తో మళ్లీ ప్రచురింప చేసారంటే సావర్కార్ జీవన తొలిదశ స్వాతంత్ర్య సాయుధ విప్లవ వీరులను ఎంతప్రభావితం చేసిందో తెలుస్తోంది. 24ఏళ్ల వయసులో సావర్కార్ రాసిన ఆ గ్రంథం, అభినవ భారత్, గదర్, అజాద్ హింద్ ఫౌజ్ వంటి సమర యోధుల విప్లవ కరదీపికగా చరిత్ర సృష్టించింది. అండమాన్ ద్వీపాంతర వాస క్రూరశిక్షలు అనుభవించిన అజ్ఞాత పోరాట యోధుడైన వీరసావర్కార్,తాత్త్విక, సామాజిక రాజకీయ చారిత్రక సంఘర్షణలతో 24ఏళ్ల తర్వాత హిందుత్వ రాజ్యభావోద్దీపితుడై అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షునిగా 1937 నుండి ఆరేళ్లు, హిందుస్తాన్ ఆవిర్భావానికి పోరాటం కొనసాగించారు. హిందూ జాతీయ ప్రవక్తగా సంఘ సంస్కర్తగా మూఢనమ్మకాలు, అంటరానితనంపై పోరాటం చేశారు. కానీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం సావర్కార్ సిద్ధాం తాలను తిరస్కరించింది. స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలం దేశాధిపత్యం చేజిక్కించుకున్న భారత జాతీయ కాంగ్రెస్, తనదైన ఆశయాలతో దేశానికి సారధ్యం వహించింది. 1883 మే 28న జన్మించిన సావర్కార్ 1966 ఫిబ్రవరి 26న మరణించారు.ఆయన సజీవంగా ఉండగానే దేశ విభజన సృష్టించిన విషాద పరిణామాలు చూశారు.పాకిస్థాన్, చైనాల వెన్నుపోటు యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించారు. 21వ శతాబ్దం ద్వితీయ దశకంలో ప్రస్తుతభారతావని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పురోగమిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. 83 సంవత్సరాలు జీవించి స్వాతంత్ర్యానంతర రాజకీయ స్థితిగతు లను సుమారు 19 ఏళ్లు స్వయంగా పరిశీలించే అవకాశం వినాయక దామోదర సావర్కార్ పొందారు. గాంధీజీ హిందూ యిజం, సావర్కార్ హిందుత్వం రెండింటి చారిత్రక నేపథ్యంలో రాహుల్ వెర్సస్ మోడీ రాజకీయం ఎన్నికల రణక్షేత్రంవైపు దూసుకుపోతోంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)



గుంటూరు వార్త



# ఫ్యామిలీ డాక్టర్... దేశానికే రోల్‌మోడల్



రాష్ట్రంలో ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి పేదవాడు వైద్యంకోసం ఇబ్బంది పడకుండా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం అందుబాటులోకి తెస్తున్నామన్నారు.. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్సార్ గుర్తుకొస్తారని, ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. పేదలు ఆసుపత్రుల చుట్టూ, డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం ఇకపై ఉండదని, మీ గ్రామానికే, సమీపానికే అన్నివైద్యసేవలు అందించే గొప్ప కార్యక్రమం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అన్నారు. ఈ విధానంలో సాధారణ వైద్యసేవలతోపాటు తల్లులు, బాలింతలకు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు.

పూర్తి వివరాలు మెయిన్‌లో



గురువారం చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్నిప్రారంభించిన సిఎం జగన్

**నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు**

దేశంలో గొప్ప మార్పునకు లింగంగుంట్ల నుంచి శ్రీకారం చుట్టాం

వైద్యులే గ్రామానికి వచ్చి సేవలు

విలేజ్ క్లినిక్స్‌లో 14 రకాల వైద్యపరీక్షలు

105 రకాల మందులు అందుబాటులో

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి











ముఖ్యమంత్రి జగన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి విడదల రజనీ కుటుంబ సభ్యులు

## ఘనంగా నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు

గుంటూరు సిటీ,ఏప్రిల్ 6 ప్రభాతవార్త: గుంటూరు పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి చైర్మన్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్..అసెంబ్లీని హుందాగా నడిపిన అభినవ నాయకుడు నాదెండ్ల మనోహర్ పుట్టినరోజు వేడుకలు నగర అధ్యక్షులు నేరేళ్ళ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా మనోహర్ బర్త్‌డే కేక్ ను సురేష్ కట్ చేసి నాయకులకు,కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రానున్న రోజులలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్,మనోహర్ ఇద్దరూ కలసి కృష్ణార్జులా కలసి పనిచేసి అధికారాన్ని హస్తగతం చేయటం కోసం అహరిశ్నలు శ్రమించుట కొరకు భగవంతుడు మనోహర్‌కు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుతూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రెడ్డిపాలెంలో మానవతా సేవాసమితిలో వయో వృద్ధులకు అన్నదానం, సంగటిగుంట లోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పేదలకు అన్న సంతర్పణ సురేష్ ఆధ్వర్యంలో చేసారు.ఇదే విధంగా తెనాలిలోని మనోహర్ స్వగృహంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య మనోహర్‌ను కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో 16,47 డివిజన్ ల కార్పోరేటర్లు దాసరి లక్ష్మీదుర్గ,ఎర్రం శెట్టి పద్మావతి,నాయకులు చింతా రేణుక,రాజు,చామర్తి ఆనందసాగర్ తదితరులు పాల్గొన్నారు.







## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని సీఎంకు వినతి



గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : దేశంలోని 18రాష్ట్రాలు,3కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్సీలుగా పరిగణింపబడుతున్న రజకులకు ఏపిలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని ధోబి మహాసంఘ్ కన్వీనర్,ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు సిఎం జగన్మోహనరెడ్డిని కోరారు.గురువారం చిలకలూరిపేట పర్యటనకు వచ్చిన సీఎం జగన్‌ను నాగమల్లేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

## సీఎం జగన్‌ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మంచి మనస్సున్న ప్రజా నాయకులు సీఎం జగన్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు.గురువారం పల్నాడు జిల్లాకు వచ్చిన సీఎం జగన్మోహనరెడ్డి కి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు.అనంతరం విలేకరులతో దేవానంద్ మాట్లాడుతూ వైద్య,విద్య,వ్యవసాయ ఇలా ప్రతిరంగంలో విశేష మార్పులు తెచ్చి సువర్ణ పరిపాలనకు నాంది పలికారన్నారు.ప్రజలతో పొత్తు ఉన్న వైసీపీకి ఎప్పుడూ విజయాలే అని బత్తుల స్పష్టంచేశారు.

## పెన్షన్ కోసం సచివాలయంకు వచ్చి వృద్ధుడు మృతి



రేపల్లె (బాపట్ల జిల్లా). ఏప్రిల్ 6, ప్రభాతవార్త : వృద్ధాప్య పెన్షన్ కోసం సచివాలయం వద్దకు వెళ్ళిన వ్యక్తి మృతి చెందిన సంఘటన రేపల్లె నియోజకవర్గం నగరం మండలం అద్దంకివారిపాలెంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ఎస్సై కథనం ప్రకారం అద్దంకి వారిపాలెంకు చెందిన కేశన మస్తాన్‌రావు (78) పెన్షన్ తీసుకు నేందుకు తన కుమారుడి బైక్ ఎక్కి సచివాలయం వద్దకు రాగా తన కుమారుడ్డు వెంకటేశ్వరరావు తన తండ్రి కేశన మస్తాన్‌ను సచివాలయం అరుగుపైన కూర్చోబెట్టి పనిమీద షాపు వద్దకు వెళ్ళి ఉండగా అదేసమయంలో తన తండ్రి పడిపోయినట్లు సమాచారం రావడంతో 108కి స్థానికులు సమాచారం అందించడంతో 108సిబ్బంది వచ్చి మస్తాన్‌ను పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలియజేశారు.ఈ విషయమై కుటుంబ సభ్యులు మస్తాన్ మృతదేహాన్ని సచివాలయం ముందుంచి తమకు న్యాయం చేయాలంటూ గొడవ చేస్తున్నారని ఈ విషయమై మృతునిక కుమార్డు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న మార్చురికీ తరలించామన్నారు.కేసు నమోదచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

## అగ్ని ప్రమాదంలో గేదెలకు గాయాలు

రేపల్లె, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : తెల్లవారుజామున 4గంటలకు మృత్యుంజయపాలెం గ్రామం,గంగడిపాలెం పంచాయతీ లో కేసన యానాది కుమార్డు కేసన ఆంజనేయులు గేదెల చావిడిలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం గురువారం చోటుచేసుకోవడంతో చావిడి పూర్తిగా దగ్ధమైంది.అగ్ని ప్రమాదం వలన చావిడిలో ఉన్న 9నెలల చూడి గేదె,గేదెపడ్డ, 2దూడలు తీవ్రంగా కాలిపోయాయి.ఈ విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ సంబంధిత శాఖ వారికి సమాచారం అందించి అప్రమత్తం చేశారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సిబ్బందితో వచ్చి అత్యవసర చికిత్స అందించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడారు.సర్పంచ్ తిరుమలశెట్టి శివాజీ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి పశువుల ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్‌తో మాట్లాడి వెంటనే ప్రమాదం గురించి ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళి బాధితులకు సహాయం అందేలాగా చూడండి అని కోరారు.

## చుట్టుగుంటకు మహర్దశ : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : నగరంలోని కీలక కూడళ్ళ లో ఒకటైన చుట్టుగుంట జంక్షన్‌కు మహర్ధశ పట్టింది.ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రత్యకంగా దృష్టి సారించిన నేపథ్యంలో త్వరలోనే దాని దశ దిశ మారనుంది.ఓవైపు అభివృద్ధి మరోవైపు ఆధ్యాతి మ్రకం ఒపక్క ఆటలు మరోపక్క ఆహ్లాదంతో అలరారుతూ..త్వరలో రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవనుంది.ఈ మేరకు శరవేగంగా జరుగుతున్న పనులను ఎమ్మెల్యే మద్దాళి గిరి,డిప్యూటీ మేయర్ షేక్ సజీల,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్,స్థానిక కార్పొరేటర్ అడకా పద్మావతితో కలసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పరిశీలించారు.పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు సమగ్రాభివృద్ధి సాధనే తన సంకల్పమని వెల్లడించారు.అందులో భాగంగానే నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ళలో ప్రగతి పనులపై దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు.అన్ని ప్రాంతాలతోపాటు ప్రధానంగా చెన్నై,హైదరాబాద్ మహానగరాల నుంచి గుంటూరు నగరంలోనికి ప్రవేశించే చుట్టుగుంట జంక్షన్‌ను రాష్ట్రానికే ఒక రోల్ మోడల్‌గా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు.చుట్టుగుంట ప్రాంతంలో భక్తుల కొంగుబంగారంగా వెలసిన పోలేరమ్మ తల్లి దేవస్థానం,గుడిని ఆనుకొని సహజ సిద్దంగా ఏర్పడిన చెరువు అభివృద్ధితోపాటు దాని చుట్టూ ఉన్న వాకింగ్ ట్రాక్‌ను ఆధునీకరించి క్రీడలు,వ్యాయామం,యోగా చేసుకునేందుకు వీలుగా తీర్ధిదిద్దడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు.చెరువు మధ్యలో మ్యూజిక్ ఫౌంటేన్,బోటింగ్,సీసీ కెమెరాలు,చుట్టూ హరితహారంలా పచ్చని మొక్కలు,చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్‌తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది నగరానికే మణిహారంలో మలచనున్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని నందనవనంలా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు.అందుకు అనుగుణంగా నియోజక వర్గాన్ని ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు.తన నియోజకవర్గంలోని అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఒకటైన చుట్టుగుంటను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని చుట్టుగుంట జంక్షన్ పనులు వేగంగా జరుగుతున్నట్లు ఆయన చెప్పారు.

## రమణీయం..కమనీయం.. చెన్నకేశవుని కల్యాణం



కారంపూడి, ఏప్రిల్ 6, ప్రభాతవార్తః పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గురువారం జరిగింది. దేవస్థాన అర్చకుడు కొమండూరి సత్యనారాయణాచార్యులు స్వామి వారి శాంతి కల్యాణంను చెన్నకేశవస్వామి ఆలయంలో పాంచరాత్ర ఆగమన శాస్త్రానుసారంగా ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో మహిళా భక్తులచే ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి అభిషేకం చేసి ఎదురుకోల ఉత్సవం జరిపారు. దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. కల్యాణ మహోత్సవం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ట్రస్ట్‌బోర్డు చైర్మన్ చల్లా ప్రసాదరావు, దేవస్థాన ఈవో కష్ణంరాజులు కల్యాణ మహోత్సవం పర్యవేక్షించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిన ఏడుకొండలు, మాజీ మున్సుబ్ పలిశెట్టి కోటేశ్వరరావు, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, బొమ్మిన అల్లయ్య, చింతల శ్రీనివాసరావు, కరాలపాటి సుబ్బారావు, పాతూరి రామిరెడ్డి, మర్రి శేషయ్య, కాలే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S. NO. 203 OF 2016
Between:
Sri. D.Veeraswamy ...Plaintiff
And
Sri. Pabbaraju Venkata Ramana Murthy And another ...Defendants
To,
The Defendant No.1 & 2.
1. Sri. Pabbaraju Venkata Ramana Murthy, S/o P. Venkateswara Rao, Aged about 43 years, Occ: Not known to the plaintiff
2. Sri. Pabbaraju Venkta Srinivas, S/o. P. Venkateswara Rao, Aged about 41 years, Occ: Not known to the Plaintiff.
Both R/o. Brodipet, Guntur District-522002.
Please take notice that the Plaintiff has filed the above Case against youfor to declare the registered Sale deed bearing document No.3964/1989, dated 17.03.1989 AND to declare the registered Sale deed bearing document No. 3965/1989, dated 17.03.1989, registered before S.R.O. Hyderabad East as Null and Void and not binding on the plaintiff. and the same is coming for your appearance on 01.05.2023. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through Advocate on 01.05.2023 at 10.30 AM failing which the matter will be decided in your absence.
SUIT SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of House bearing No.7-170/5/b,Plot bearing Nos. 116 & 117, Each Plot admeasuring 166.6 square yards Total admeasuring 333.2 Square Yards in Sy. Nos.230 & 231, Situated at PeddaAmberpetVillage& Municipality, Abdullapurmet Mandal, Ranga Reddy District, bounded by:- North: 30' Wide Road, South: Plot No.118, East: 30' Wide Road and West: Neighbours Land.
(BY ORDER OF THE COURT)
K. KONDAIAH, Advocate
Flat No.102, First Floor, H.No.4-6/7, Plot No.34, Gandhi Nagar, Lane No.8, Meerpet, Balapur (M), Hyd-97.

## సైనికుల్లా పనిచేయాలి.....పార్టీని అధికారంలోకి తేవాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** ప్రతి కార్యకర్త, నాయకుడు,జగన్ అభిమాని సైనికుల్లా పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో గురువారం సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథుల సమావేశంలో ఆయాన



మాట్లాడారు. ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అందుకు సంబంధించిన కిట్లను అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, జెఎసి కన్వీనర్ భవనం వంశీరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి వీర రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోశయ్య పాలనలో సమాచార హక్కు చట్టం అటకెక్కింది

**పొన్నూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పరిపాలనలో సమాచార హక్కు చట్టం పూర్తిగా అటకెక్కిందని టిడిపి నాయకులు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే ఎమ్మెల్యే రోశయ్య దమ్ము, ధైర్యం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు . టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలందరికీ తెలుసని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఇచ్చిన అర్జీలకు ఇంత వరకు అతీగతి



లేదన్నారు. నియోజకవర్గంలోని 15 ప్రధాన సమస్యలపై సమాచార చట్టం ద్వారా సమాచారం కోరినప్పటికీ ఇవ్వలేదన్నారు. వార్డుల పునర్విభజన గెజిట్, పురపాలక సంఘ పాలకవర్గ తీర్మానాలు, టిడ్కో ఇళ్ళ నిర్మాణం, పంపిణీ, ఇంటి పన్ను, చెత్తపన్ను గురించి పురపాలక సంఘ తీర్మానం భావనారాయణస్వామి భూముల లీజు, జగనన్న కాలనీలలో నిర్మాణానికి సంబంధించిన సమాచారం, నిడుబ్రోలు పెద్దన్న చెరువు అభివృద్ధికి చేసిన ఖర్చు, కల్వర్టుల నిర్మాణం కోసం వెచ్చించిన వ్యవయం, డివైడర్‌ల మీద ప్రకటనలకు సంబంధించిన కాంట్రాక్టు తదితరాలపై సమాచార చట్టం ద్వారా సమాచారం కోరినా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. మీ పాలనలో మీరు చేసిన అభివృద్ధి గత టిడిపి చేసిన అభివృద్ధితో పోల్చుకునే స్థాయిలో లేదన్నారు. మార్కెట్ యార్డుల ద్వారా గ్రావెల్ రోడ్ల నిర్మాణం, వెటర్నరీ క్యాంపుల ఏర్పాటు, కోట్లాది రూపాయల లోన్లు ఇచ్చిన ఘనత టిడిపిదన్నారు. రోశయ్యకు లెఫ్ట్ అండ్ రైట్ ఉన్న నాయకులు బొద్దులూరి రంగారావు మీ పక్షాన చేరి టిడిపి అధినాయకుడు చంద్రబాబునాయుడు దిష్టబొమ్మను కాలితో తన్నిన వైనం మేము మర్చిపోలేదన్నారు. మా నాయకుడు నరేంద్రకుమార్ అధికారంలో ఉన్నప్పుడు రంగారావు ఎవరిని తీసుకొచ్చి ఆయన పనులు చేయించుకొన్నాడో, ఆకుల వెంకటేశ్వరరావు బార్ టిడిపి అధికారంలోకి వచ్చాక రెండు సంవత్సరాలు అక్కడే కొనసాగిందన్నారు. అక్కడ ప్రజల ఫిర్యాదుల మేరకు తీసివేయవలసి వచ్చిందన్నారు. రోశయ్య మైనార్టీల పట్ల మాట్లాడుతున్న మాటలు సరికాదన్నారు. మైనార్టీలకు అన్ని రకాలుగా అండదండలు అందించిన ఘనత టిడిపిది, ధూళిపాళ్ళదేనన్నారు. దుల్హాన్ పథకం, మసీదుల నిర్మాణానికి నిధులు, మైనార్టీలకు లోన్లు ఇచ్చిన ఘతనత నరేంద్రకుమార్‌దన్నారు. 25వార్డులో రూ.1.2కోట్లతో షాదీఖానా నిర్మాణం, నాలుగవ వార్డులో అబ్దుల్ కలాం షాదీఖానాకు రూ.25లక్షలు ఇచ్చింది ధూళిపాళ్లేనన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే టిడిపి ప్రభుత్వ హయాంలో, నరేంద్రకుమార్ నేతృత్వంలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగిందన్నారు. కిలారి వెంకట రోశయ్య నేతృత్వంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

## పంట నమోదుకు రైతులు సహకరించాలి

**పొన్నూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** రబీ సీజన్‌లో నూరుశాతం పంట నమోదుకు రైతులందరూ సహకరించాలని ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి కోరారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పొన్నూరు సబ్ డివిజన్ పరిధిలో 2022-2023 రబి కాలానికి పంట సాగు చేసిన రైతులకు పంట నమోదు చేసుకొని ఈకెవైసీ పూర్తి చేయడం జరిగిందన్నారు. పొన్నూరు మండలంలో24,095 హెక్టార్లలో



పంట నమోదు జరిగి 21,883హెక్టార్లలో ఈకెవైసీ పూర్తి చేయడం జరిగిందన్నారు. చేబ్రోలు మండలంలో 14,389హెక్టార్లకు గాను 13,828హెక్టార్లలో ఈకెవైసీ పూర్తి చేశామన్నారు. కాకుమాను మండలంలో 13,153హెక్టార్లలో పంట నమోదు చేసి 12,463హెక్టార్లలో ఈకెవైసి పూర్తి చేశామన్నారు. సబ్ డివిజన్ పరిధిలో 94.09శాతం ఈకెవైసీ పూర్తి చేయడం జరిగిందన్నారు. పంట నమోదు చేయించుకొన్న రైతులకు ఈకెవైసీ చేసి రైతులందరికీ ఫిజికల్ ఎకనాలెడ్జిమెంట్ ఇవ్వడంతోపాటు రైతు ఫోన్ నెంబరుకు మెసేజ్ వచ్చే విధంగా చేయడం జరిగిందన్నారు. ఈకెవైసి చేయించుకోని రైతులు పొన్నూరులో తొమ్మిదిశాతం, చేబ్రోలులో నాలుగుశాతం, కాకుమానులో ఐదుశాతం ఉన్నారన్నారు. కొండముది గ్రామంలో రైతులకు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక ఉన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే తెదేపా విమర్శలు

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గురువింద సామెత మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. 25సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన నరేంద్రకుమార్ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోయారన్నారు. తాను అధికారంలోకి వచ్చాక ఆయా సామాజిక వర్గాల వార్డుల్లో అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్చులేకే ఆరోపణలు చేస్తున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తుంటే నరేంద్రకుమార్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావడం



లేదన్నారు. నరేంద్రా! నీవు కూడా ఏవైనా పనులు చేస్తానంటే చెప్పు మీకు కూడా పనులు ఇస్తానని ఎమ్మెల్యే కిలారి స్పష్టం చేశారు. మునిసిపాలిటీలో అవినీతి జరిగిందని, చేసే పనుల్లో నాణ్యత లేదని నరేంద్రకుమార్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం చేసిన పనులపై వివరాలు తీసుకొని అవినీతి జరితే నిరూపించాలన్నారు. మునిసిపల్, రెవెన్యూ, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏజంట్లను పెట్టి అధికారాన్ని చెలాయించిన ఘనత నరేంద్రదన్నారు. ప్రజలు వారి అవసరాల కోసం నరేంద్రను కలవాలంటే ద్వితీయస్థాయి నాయకులను కలిస్తే, వారు కరుణిస్తేనే నరేంద్రకుమార్ దర్శన భాగ్యం దక్కేదన్నారు. తన వద్దకు ఎవరు వచ్చినా, పార్టీలకు, మతాలకు,కులాలకు అతీతంగా పనులు చేసి పెట్టిన ఘనత తమదన్నారు. సంగం డెయిరీని అడ్డుపెట్టుకొని రైతులకు ఇవ్వాల్సిన బోనస్‌ను కాజేసిన ఘనత నరేంద్రదన్నారు. నరేంద్రకుమార్ అసత్యారోపణలు మానుకోవాలన్నారు. నరేంద్రకుమార్ గురువింద మాటలు మాట్లాడుతున్నారన్నారు. గతాన్ని ఒకసారి గుర్తు తెచ్చుకొని మాట్లాడాలన్నారు. నరేంద్రకుమార్ ఆరోపణలు చేయడం మాత్రమే తెలుసన్నారు. గతంలో కూడా పేదలకు అందజేసే ఇంటి నివేశన స్థలాల్లో అవినీతి జరిగిందని విమర్శించారని, నిజాలను నిగ్గు తేల్చేందుకు ఐలాండ్ సెంటర్‌లో చర్చకు సిద్ధామా? అంటే చర్చకు రాకుండా తోక ముడిచారన్నారు. నరేంద్రకుమార్ 25సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని తాము మూడున్నరేళ్ళలో చేసి చూపించామన్నారు. నరేంద్రకుమార్ ఎన్ని అసత్యారోపణలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, సర్పంచులు భవనం వంశీరెడ్డి, కందుల వెంకటసుబ్బారావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మామ), నాయకులు అమిరినేని సాంబశివరావు, ఆకుల రామమోహన్, గేరా సంజీవ్, దేవరకొండ గోపి, వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వాసు, కొల్లేరు శ్రీనివాసరావు తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## మాదక ద్రవ్యాల విక్రయాలను సమూలంగా అరికట్టాలి

**బాపట్ల.ఏప్రియల్6,ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల విక్రయం,వినియోగం జిల్లాలో సమూలంగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. మాదకద్రవ్యాల నిరోధక జిల్లా స్థాయి కమిటి సమావేశాన్ని గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేదిత మాదక ద్రవ్యాలకు విద్యార్థులు అకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాల్సి బాధ్యత అదికారులపై ఉందన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలతో విద్యార్థులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు.పోరుగు రాష్ట్రాలనుంచి గంజాయి అక్రమ రవాణపై దృష్టి సారించాలన్నారు. గడిచిన మూడు నెలల్లో బాపట్ల జిల్లాలో 58 కేసులు నమోదు అయ్యాయన్నారు. స్టువార్టుపురం ,చీరాల



శివారు ప్రాంతాలు ,మార్టూరు సమీపంలో మాదక ద్రవ్యాల విక్రయాలు,వినియోగం ఎక్కువగా జరుగుతుందన్నారు. జాతీయ రహదారిని అదారంగా చేసుకుని అక్రమంగా దిగుమతి చేస్తున్న మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలన్నారు. ఆర్టీసి,రైల్వే ద్వారా బాపట్లకు దిగుమతి,ఏగుమతి అయ్యే పార్శిల్స్ ను పరిశీలించాలన్నారు. విశాఖ జిల్లా నుంచి బాపట్ల జిల్లాలోకి ప్రవేశించేఆర్టీసీ బస్సుపై నిఘా ఉంచాలన్నారు. ఆర్టీసీ డిఫో పార్శిల్స్ వద్ద ,టోల్‌గేట్‌ల వద్ద స్కానర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కళాశాలలో యాంటి డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. బాపట్ల జిల్లాలోని 70 కళాశాల్లో ,10 ప్రభుత్వ సంక్షేమ కళాశాలల వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చెపట్టాలన్నారు. కళాశాలల వద్ద బోర్డింగ్,ప్రచారబోర్డులను ఏరా ్పటు చేయాలన్నారు. బాపట్లలో డిఎడిషన్ కేంద్రాలు,కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ గతంతోపోలిస్తే బాపట్ల జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామన్నారు. ఇప్పటికే స్టువార్టుపురం మార్టూరు.చీరాల రేపల్లే,మార్టూరు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వివిధ కళాశాలల వద్ద చిన్న చిన్న బడ్డీ బంకులల్లో మాదక ద్రవ్యాలువిక్రయిస్తున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. జిల్లాలో గంజాయి సాగులేకపోయినప్పటికి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి అక్రమ రవాణా అవుతున్నట్లు గుర్తించామన్నారు. మాదక ద్రవ్యాలకు యువత అకర్షితులవుతున్నామని గుర్తించి నివారణ చర్యలు చెపట్టామన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయ సహాకారంతోనే మాదకద్రవ్యాలనుపూర్తిగా అరికట్టవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ పి.మహేష్,ఆర్డీవోలు రవీంద్రర్,సరోజిని,పార్థసారది,ఎస్సీ సంక్షేమ సాధికారిత అధికారిణిరాజాదేబోరా,వైద్యశాఖాధికారి విజయమ్మ,వ ్యవసాయ శాఖ అధకారి షేక్ సత్తార్,డీఈవో రామారావు,ఆర్టీసి అర్‌ఎం రామారావు,సెబ్ ప్రత్యేక అధకారి నరసింహారావు,తదితర అనుభంద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే కులాల మధ్య చిచ్చు

**బాపట్ల.ఏప్రియల్6,ప్రభాతవార్త :** రాజీకీయ లబ్ధికోసం మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతి వ్యాఖ్యలను కొన్ని రాజకీయ పార్టీలు వక్రీకరించి కులాలమద ్య చిచ్చు కు ప్రయత్నాలు చేస్తున్నారని దళిత వైసిపి నాయకులుజోగి రాజా అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత నాయకులు మాట ్లాడుతూ కేవలం ఒకవ్యక్తి ఎంపిగా పోటీ చేయడం కోసం జనరల్ కేటగిరిలో ఉన్న బాపట్ల పార్లమెంట్‌స్థానాన్ని సంతనూతలపాడులోకలిపి పొన్నూరు నియోజవర్గాన్ని గుంటూరులో కలిపి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వేడ్ చేశారన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా లో సంతనూతలపాడు లేకపోవడంతోపాటు పొన్నూరు కూడా మిగలలేదన్నారు. ఈ విధంగా జరగటం దురదుష్టరం అని చేసిన వాఖ్యలను వక్రీకరించి ఆయనపై కొన్ని రాజకీయ పార్టీలు బురదజల్లే ప్రయత్నాన్ని చేపడుతున్నాయన్నారు. యువజన నాయకుడు చింతల రాజశేఖర్ మాట ్లాడుతూ అంబేద్కర్ బావజాలాన్నిపునికి పుచ్చుకుని ఆయన అలోచనలకు అనుగుణంగా వైసిపి ముందుకు వెలుతుందన్నారు. బాపట్ల జిల్లాలో దళితులకు మాదిగలకు పెద్ద దిక్కుగా కోనా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన అధ్వర్యంలో దళితుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం టిడిపి కోనా వాఖ్యలను వక్రీకరించి కులాల మధ్య చిచ్చు రేపుతుందని ప్రశాంతంగా ఉన్న బాపట్లను అబాసుపాలు చేయవద్దన్నారు. వైసిపి దళిత నేత వడ్డిముక్కల డేవిడ్ మాట్లాడూ బాపట్ల నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా దళితులందరూ కలిసి కట్టుగా ఉంటున్నామన్నారు. దూరంగా ఉన్న దళిత సోదరులు తప్పుగా అర్ధం చేసుకొవద్దని ఇది కేవలం టిడిపి పార్టీ అడుతున్న కులరాజకీయని ఆయన అన్నారు. దళితులకు అత్యంత గౌరవం ఇచ్చే వ్యక్తి కోనా రఘుపతి అని అన్నారు. అటువంటి వ్యక్తి కలలో కూడా దళితులను హేళన చేస్తూ మాట్లాడరన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి దళిత నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ భోధనలు నిత్య నూతనాలు

**బాపట్ల.ఏప్రియల్6,ప్రభాతవార్త :** గాంధీజీ భోధనలు నిత్య నూతనాలు అని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. గాంధీజి బాపట్ల వచ్చి నేటికి 102 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక తహశీల్దార్



కార్యాలయం వద్దగల గాంధీ విగ్రహానికి ఫోరంఫర్‌బెటర్ అద్వర్యంలో గురువారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆయన భోధనలు ఎప్పటికి ప్రాసంగికత కోల్పోవన్నారు. తర తరాలకు దేశ విదేశాలకు గాంధీజీ ఏ అదర్శమన్నారు. గాందీజీ తొలిసారిగా 1921 ఏప్రియల్ 6న బాపట్ల రావటం జరగిందన్నారు. తిలక్ స్వరాజ్యానికి నిధికి చందాలు పోగుచేసే నిమిత్తం ఆయన బాపట్ల వచ్చారన్నారు. దేశరాజు బాపయ్య ఇంట్లో బసచేసారన్నారు. ఆయననడియాడిన ప్రాంతానికే మహాత్మా గాంధీరోడ్‌గా నామకరణం చేశారన్నారు. అదే విధంగా గాంధీజీ 1930 ఏప్రిల్ 6 న ఉప్పు చట్టాలను ఉల్లంఘించి సత్యాగ్రహం ప్రారంబించారన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎం.రత్న విజయ్‌కుమార్,సిబ్బంది.సీతాభవాని, మరియమ్మ, మణికంఠ,రవితేజ,జనవిజ్ఞాన వేదిక నాయకులు భాస్కరరావు,నీలకంఠేశ్వరరావు,పాల్గొన్నారు.

## సుపరిపాలన బిజెపికే సాధ్యం

**పొన్నూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** దేశంలో సుపరిపాలన అందించే సత్తా ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలోని భారతీయ జనతాపార్టీకే ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి



అంచెలంచెలుగా ఎదిగిన విధానాన్ని వివరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవాడ వెంకట కృష్ణారావు, నల్లమోతు కోటంరాజు, మొగిలిపువ్వు సాంబశివరావు, గుడివాడ పవన్, తన్నీరు శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి

### - ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ

**పొన్నూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** అన్ని గ్రామాల్లో ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా అధికారులు శ్రద్ధ పెట్టాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇంటి నిర్మాణలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా సిబ్బంది ప్రజలను చైతన్యపరచి ముందుకు సాగాలన్నారు. ప్రణాళికా బద్దంగా ముందుకు వెళితే ఇంటి నిర్మాణాలు చేపట్టడం సులభమవుతుంద



న్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ డిఇ డిఎన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెం ఎంపిడివో దాసరి రాంబాబు

**కర్లపాలెం,ఏప్రియల్6,ప్రభాతవార్త :** కర్లపాలెం మండల ఎంపిడివోగా దాసరి రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ఎంపిడివోగా బాధ్యతలు నిర్వహించిన ఏలిషాబాబు నూతన ఎంపిడివో రాంబాబుకు పుష్పగుచ్చం



అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్నసంక్షేమ కార్యక్రమాలను మండలంలో చెపట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. సచివాలయ పనితీరు మెరుగుపడే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నూతన ఎంపిడివోను ఉపాధి హామీ సిబ్బ ంది,కార్యాలయం సిబ్బంది,పంచాయితి కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేసారు.

## దళితులంతా ఏకమవ్వాలి

### -దళితుల ఓట్లు కావాలి .... పదవులు అనుభవించకూడదా

**బాపట్ల.ఏప్రియల్6,ప్రభాతవార్త :** బాపట్ల పార్లమెంట్ ఎస్సీ రిజర్వుడ్ కావడం చారిత్రాత్మక తప్పిదం అని మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడటం హేయమైన చర్య అని బిజెపి జిల్లా యువత ఉపాధ్యక్షులు కృష్ణచైతన్య అన్నారు. శాసన సభ్యులు కోనా రఘుపతి వాఖ్యలకు నిరసనగా



దళితులకు క్షమాపణలు చెప్పాలంటూ బిజెపి అధ్వర్యంలో బాపట్ల జిల్లా యువత ఉపాధ్యక్షులు కృష్ణచైతన్య,కార్యదర్శి మణికుమార్‌లు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద కోనా రఘుపతి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.స్పందించిన పోలీసులు బిజెపి నాయకులు చేసు ్తన్న ప్రయత్నాన్ని అడ్డుకోని వారిని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని దళితులంతా ఎకం కావాలన్నారు. ఎన్నికల్లో దళితుల ఓట్లు కావాలా కాని దళితులు రాజకీయ పదవులు అనుభవించకూడదా అని ప్రశ్నించారు. ఎస్సీ ఓట్లతో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విషయాన్ని బాపట్ల శాసన సభ్యులు మరిచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీలు వైసిపి కి మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో వైసిపి పార్టీని గద్దనెక్కిస్తే ఎస్సీల ఓట్లతో గెలిచిన బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతిపార్లమెంట్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించటం దురదుష్టకరమని మాట్లాడటం సరైనదికాదన్నారు. కోనాకు దమ్ముంటే దళితుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేసి తిరిగి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవాలన్నారు. దళితుల పట్ల ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వైసిపి పార్టీ నాయకులకురానున్నరోజుల్లో దళితులుతగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ మేరకు పట్టణ సిఐ కృష్ణయ్య ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## దళితుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన కోనా వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలి

**బాపట్లరూరల్,ఏప్రియల్6,ప్రభాతవార్త :** దళితుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన కోనా రఘుపతి వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు దయాబాబు డిమాండ్ చేశారు.కోనా వాఖ్యలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ దళిత నాయకుల అద్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ



సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ ను ఎస్సీ రిజర్వుడ్ గా చేయడం చారిత్రాత్మక తప్పిదం అని శాసన సభ్యులు కోనా రఘుపతి అహాంకారపూరిత వాఖ్యలు చేసారన్నారు. తక్షణమే ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దళిత జాతికి క్షమాపణ చెప్పాలన్నారు.బాపట్ల నియోజవర్గంలో దళితుల ఓట్లతో రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన కోనా రఘుపతి నేడు పదవి అహాంకారంతో ఆ దళితులనే అవమానించేటట్లుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగబద్ధంగా బాపట్ల పార్లమెంట్ ను ఎస్సీ రిజర్వ్‌డ్‌గా చేయడం నీకు బాదగా ఉందా ఇదేనా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మీద మీకున్న గౌరవం అని అన్నారు. దళితులకు పోటిచేసే అర్హత లేదా వారు రాజకీయంగా ఎదగటం మీకు ఇష్టంలేదా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో అ దళితులే మిమ్మల్ని రాజకీయ సమాది చేసి మీ అహాంకారాన్ని తుదిముట్టిస్తారన్నారు.దళితుల మనోభావాలు దెబ ్బతినేలా మాట్లాడిన కోనా రఘుపతి వెంటనే దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు,పార్టీలోని దళితులు,తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్‌ను జయప్రదం చేయండి


**మంగళగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ఈస్టర్ పండుగ సందర ్భంగా గుడ్‌ఫ్రైడే ముగిసిన అనంతరం శనివారం ఏప్రిల్ 8వ తేదిన మంగళగిరిలో నిర్వహించనున్న "రన్ ఫర్ జీసస్" శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నవులూరులో ఓ సన్నాహక కార్యక్రమం జరిగింది.మంగళగిరి నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్నాహక కార్యక్రమంలో రూట్ మ్యాప్,ప్రత్యేక ప్రార్థనా సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి.తిమోతి




మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.ఈ శాంతి ర్యాలీ అంబేద్కర్ స్టాచ్యూ దగ్గర నుండి పాతబస్టా ండ్,బిఎండబ్ల్యూ షోరూం, పాత మంగళగిరి లూథరన్ చర్చి, హుసే ్సన్ కట్ట,మిద్దెసెంటర్,బాప్టిస్ట్ చర్చి రాజీవ్ సెంటర్,ద్వారాకా నగర్ మీదుగా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు.ప్రపంచశాంతిని,సౌభ్రాతృత్వాని కాంక్షిస్తూ నిర్వహించే ఈ ర్యాలీలో అని ్న చర ్చలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాస్టర్స్ కెకె రవికుమార్,పాస్టర్ ఏవిఎస్ మణి,కె.కరుణానిధి,విజయరాజు,శ్యామ్,జగదీష్,సీమోను, నాగయ్యపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆర్కే చేతుల మీదుగా జగ్జీవన్‌రామ్ పుస్తకావిష్కరణ

**తాడేపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** భారత ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి సందర్భంగా నవులూరులో ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలో జగ్జీవన్‌రామ్ నిర్వహించిన ఉన్నత పదవుల పై ఓ పుస్తకం ఆవిష్కరణ జరిగింది.ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలో బాబు జగ్జీవన్‌రామ్ విద్యాపీఠంలో పరిశోధన విద్యార్థిగా ఉన్న పిడతల అభిషేక్



రాసిన పరిశోధనా పుస్తకం నేడు ఆవిష్కరించబడింది.ఈ పుస్తకాన్ని వర్సిటీ పరిశోధన విద్యారు ్థలైన నవులూరు మక్కెవారిపేటకు చెందిన ఈపూరి బ్రదర్స్ డాక్టర్ ఈపూరి శేషగిరి,సీనియ ర్ జర్నలిస్టు ఈపూరి రాజారత్నం ల ద్వారా మంగళగిరి ఎమ్మెలే ్య ఆళ్ళ రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,మంగళగిరి-తాడేపల్లి నగరపాలక కారొ ్పరేషన్ కమీషనర్ శారదాదేవి సమక్షంలో పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.

# వివక్షలేని సమక్షేమం..సంస్కరణలో దార్శనికత్వం

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో వివక్ష లేకుండా సంక్షేమ సాయం అందుతోందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాల అమలు తీరు తెలుసుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. సమస్యలుంటే చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ 140 రోజులుగా నియోజకవర్గంలో ప్రతి గడపకు వెళ్తున్నామన్నారు. వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. సంక్షేమంలో ఎక్కడా వివక్ష లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. సిఎం జగన్ చేస్తున్న సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారుతున్నాయన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలపై ఇతర రాష్ట్రాల నాయకులు ఇక్కడకు వచ్చి అధ్యయనం చేస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేస్తున్న ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు.



# మాగులూరి ఫౌండేషన్ సేవలు అద్భుతం

**పెదకూరపాడు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లగడపాడు, కసిగండ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్‌లు, పెన్సిళ్ళు, పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన రాష్ట్ర కన్వీనర్ మోరుగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాలలో అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు విత్తనాల పంపిణీ, పీజీ చదివే విద్యార్థులకు ల్యాప్‌టాప్, స్కాలర్‌షిప్‌లు, వలస కూలీలకు అన్నదాన కార్యక్రమం, గర్భిణీ, బాలింతలకు పోషకాలతో కూడిన ఆహారం, వృద్ధులకు రగ్గులు, దోమతెరలు అందించడం జరుగుతుందన్నారు. మాగులూరి ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివన్నారు. కసిగండ్ల సర్పంచ్ కొరంపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రవాస భారతీయుడు భానుప్రకాష్ సేవాదృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గ్రామాలలో పేద విద్యార్థులకు, రైతులకు మేలు జరిగే విధంగా సేవలందించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ ఛైర్మన్ ఎం.కృష్ణారావు, కొండవీటి ప్రసాద్, బండారుపల్లి సిద్ధయ్య, కుంచనపల్లి కిరణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కె.శ్రీనివాసు, ప్రధానోపాధ్యాయులు సురేష్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మిస్తున్నామని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండల పెదపాలెం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం ద్వారా వినియోగదారులకు లోవోల్టేజ్ సమస్య పరిష్కారమవుతుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కూడా తగ్గుతుందని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. క్రోసూరు, దొడ్లేరు, అచ్చంపేట సబ్‌స్టేషన్ల మీద లోడ్ తగ్గి ఈ ప్రాంత ప్రజల విద్యుత్ కష్టాలు తీరుతాయన్నారు. రూ.4 కోట్ల అంచనాలతో 5.2 కిలో మీటర్ల మేర 33 కేజీ లైన్, 10.3 కిలో మీటర్ల మేర 11 కేజీ లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. పెదపాలెంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో పెదపాలెంతో పాటు మిట్టపాలెం, నిండుజర్ల, కొండూరు, వేల్పూరు, గ్రంథసిరి, అచ్చంపేట జగనన్న కాలనీ ప్రాంతాలకు విద్యుత్ కష్టాలు తీరుతాయన్నారు. భవిష్యత్తులో లిఫ్ట్ ఇరిగేషన్లకు కూడా ఇక్కడి నుంచే విద్యుత్ సరఫరా జరుగుతుందని ఎమ్మెల్యే శంకరరావు తెలియజేశారు.



# హామీలను నెరవేర్చలేదని అడుగుతామనే గృహనిర్బంధం

**: 'జనసేన' నేత పెంటేల బాలాజీ**

**చిలకలూరిపేట,ఏప్రిల్6,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్న జనసేన నాయకులు పోలీసులు ముందస్తు గృహ నిర్బంధం చేయటం ప్రతిపక్షాల గొంతు నొక్కటమేనని జనసేన నాయకుడు పెంటేల బాలాజీ అన్నారు. మీరు ఇచ్చిన హామీలలో అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని అడగటం తప్పా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా మండలంలోని యడవల్లి, మురికిపూడి దళిత రైతులకు వాళ్ల భూములు వాళ్లకి తిరిగి ఇవ్వాలని అడుగుతున్నాం ఇది తప్పా, టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు స్వాధీనం చేయమని అడగటం, సిపిఎస్ రద్దు చేయటం, డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల, జాబ్ క్యాలెండర్ విడుదల లాంటివి అడగటం తప్పేంటని ఆయన ప్రశ్నించారు. మీ పార్టీ వాళ్లు అభినవ అంబేద్కర్ అని ముఖ్యమంత్రిని అంటున్నారు కదా, మరి అంబేద్కర్ సిద్ధాంతాలు పాటించరా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల తరుపున పోరాటం చేయటం జనసేన పార్టీకి కొత్తేమి కాదని, విలువలతో కూడిన పోరాటం చేస్తూనే ఉంటామని పెంటేల బాలాజీ అన్నారు.



# పేటలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట,ఏప్రిల్6,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ 43వ ఆవిర్భావదినోత్స వేడుకలను పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట సెంటర్ వద్ద భారతీయ జనతాపార్టీ జెండాను నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి జయరామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటిమీద జెండా ఎగురవేసే కార్య క్రమాన్ని చేపట్టారు. ఎన్‌టిఆర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని జిల్లా ఓబిసి ప్రధాన కార్యదరి ్శ ఆదిమూలం గురుస్వామి, జిల్లా ఓబిసి అధ్యక్షుడు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు ఎ డేవిడ్, డి వెంకట శ్రీనివాసకుమార్, కస్తూరి వెంకటేశ్వర్లు, కాయల రాఘవబాబు, దడబడ పుల్లయ్య పాల్గొన్నారు.



# బిడిఎస్ విద్యార్థికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థికసాయం

**చిలకలూరిపేటటౌన్, ఏప్రిల్6,ప్రభాతవార్త:** బిడిఎస్ చదువుతున్న జాలయ్య కాలనీకి చెందిన దాసరి వంశీ అనే విద్యార్థికి ఫీజుల నిమిత్తం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా గురువారం రూ10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, నాగబైరు కామేశ్వరరావు, మోజెస్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# సిఎం వైఎస్ జగన్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి గురువారం చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. హెలీప్యాడ్ వద్ద సిఎంకు స్వాగతం పలికి పల్నాడు జిల్లా, ముఖ్యంగా నరసరావుపేటనియోజకవర్గనికి సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలను ఎమ్మెల్యే సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు గురించి వివరాలు తెలిపారు. ప్రభుత్వం తరుపున మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. సియం దృష్టికి తీసుకుని వెళ్లిన అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.



# రంజాన్ మాసం పవిత్రం..ప్రేమ పండుగ సందేశం

**నరసరావుపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రంజాన్ మాసం అతి పవిత్రమైనదని, ప్రతి ఒక్కరికి ప్రేమను ఇవ్వటం పండుగ సందేశమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని హుదా మసీదు కమిటి ఆహ్వానం మేరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనాలలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకాష్‌నగర్‌లో ముస్లిం సోదరులతో పాటు నియోజకవర్గం లోని వారికి పండుగ శుభకాంక్షలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు రంజాన్ సందేశం, తోటి వారికి సహాయం చేయటం, శాంతిని పాటించటం చేయాలని వారికి సూచించారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు మాగులూరి రమణారెడ్డి. పఠాన్ ఆజీజ్, షేక్ ఖాజావలి తదితరులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మద్యం విక్రయాలపై సిబిఐ విచారణ జరిపించాలి

**-టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు**

**నరసరావుపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరుగుతున్న మద్యం విక్రయాలపై సిబిఐ విచారణ జరిపించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. గురువారం స్దానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాట మాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. నాశిరకం బ్రాండ్లను మూడు రెట్లు అదనపు ధరలతో అంటగడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 3లక్షల బెల్ట్ షాపులు అధికారపార్టీకి చెందిన వారు నడుపుతున్నారని పేర్కొన్నారు. మద్యం చెల్లింపులు ఉద్దేశ్యపూర్వకంగా ఆన్‌లైన్ చెల్లింపులు నిలిపి తప్పుడు లెక్కలు చూపుతున్నారన్నారు. చివరకు మద్యం అమ్మకాలను చూపి అప్పులు తెచ్చుకునే పరిస్తితులలో రాష్ట్రం ఉండటం సిగ్గు చేటుగా పేర్కొన్నారు. ఎన్నికల ముందు కేవలం ఫైవ్‌స్టార్ హోటల్స్‌కి మాత్రమే సామాన్యులకు అందని విధంగా ధరలతో మద్యం విక్రయాలు ఉంటాయని, అస్సలు మద్యం నిషేదం చేస్తామని చెప్పి వైకాపా మోసం చేస్తుందన్నారు. అదే విధంగా మద్యం తయారి నాశిరకం స్పిరిట్‌తో తయారు చేస్తున్నారని దాని వలన అవయావలు చెడిపోతున్నట్లు తెలిపారు. అదే విధంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో నాయకులు కొట్టా కిరణ్, జనార్ధన్‌రావు పాల్గొన్నారు.



# మహాత్మగాంధీ వైద్యశాలలో తొలిసారిగా రోటాప్రొ విధానంలో స్టంట్ అమరిక

**నరసరావుపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నరసరావుపేట మహాత్మగాంధీ వైద్యశాలలో తొలిసారిగా రాష్ట్రంలోనే తొలిసారిగా రోటాప్రొ విధానంలోఖాసింబీ అనే మహిళకు స్టంట్స్ అమర్చారు. వివరాలను వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఖాసింబీకి 65సంవత్సరాల వయస్సులో గుండె నెప్పి రావటం జరిగిందన్నారు. ఈమెకు గతంలో తమ వైద్యశాలలో10సంవత్సరాల క్రితం రెండు స్టంట్‌లు గుండెలో అమర్చటం జరిగిందన్నారు. ఇప్పటికీ అవి మంచిగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మరో రెండుప్రాంతాలలో రక్తనాళాలు బ్లాక్ కావటం జరిగిందన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీకి అమె సమ్మతించకపోవటంతో రోటాప్రొ అనే నూతన విధానంలో రెండు స్టంట్‌లు అమర్చటం విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి వివరించారు. రక్తనాళాల్లో ఎక్కువగా కాల్షియం ఉండటంతో దానిని తొలిగించి యాంజియోప్లాస్టి చేసి నాలుగు స్టంట్లు అమర్చటం జరిగిందన్నారు. రోగి రెండవ రోజే ఇంటికి వెళుతున్నారని డాక్టర్‌కారసాని శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేసారు.



# వైభవంగా శ్రీ గంగా పార్వతీ చెన్నమల్లేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం

**రాజుపాలెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** బలిజేపల్లి గ్రామంలో శ్రీ గంగా పార్వతీ చెన్నమల్లేశ్వరస్వామి వారి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయన స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, కొలికొండ సీతారామయ్య, కొలికొండ సాంబశివరావు, కనదం వెంకట్రావు, దుడ్డు అప్పారావు, గడేసు వెంకట్రావు, చల్ల శ్రీను, మొరసా శ్రీను, సులగా వెంకట అప్పారావు, క్లస్టర్ ఇన్‌చార్జి నన్నపనేని శ్రీను, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు

**రాజుపాలెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెనాలిలోని ఆయన స్వగృహంలో రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, సత్తెనపల్లి నియోజకవర్గం కాపు సంక్షేమ సేన అధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంధి సదాశివరావులు, మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్, రాజుపాలెం గ్రామ పారీ అధ్యక్షులు నారపుశెట్టి కోటేశ్వరరావు, నాయకులు పడాల నరసింహారావు, తాళ్ళూరి కోటేశ్వరరావులు కలిసి పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# నాలుగేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం

**జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ విమర్శ**

**వినుకొండ,ఏప్రిల్6,ప్రభాతవార్త:** నిత్యవసర సరుకుల ధరల పెంపు, పన్నుల భారంతో ప్రజలను కష్టాలపాలు చేస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు.

పట్టణంలోని 14వ వార్డు పరిధిలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీ.వీ ఇంటింటికి వెళ్లి వైకాపా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలు తెలుసుకున్నారు. జీ.వీ మాట్లాడుతూ నాలుగేళ్ళ వైకాపాలో అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికల ముందు జగన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలు గాలికొదిలేసి మద్యం, ఇసుక, రేషన్, జగనన్న కాలనీల పేరుతో వందల కోట్లు అక్రమంగా దోచుకున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో వైకాపా పతనం ప్రారంభమైందన్నారు. నిరుద్యోగులు, యువతను మోసం చేసిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు భూ కబ్జాదారునిగా అవతారామెత్తారని విమర్శించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గంగవరపు సుబ్బారావు, పత్తి పూర్ణ, షమీమ్, సౌదాగర్‌జానీ, మాదినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు, బత్తుల గోవిందరాజులు, సుంకర శ్రీనివాసరావు, మురికిపూడి నాసరయ్య, గట్టుపల్లి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ, సుభాని తదితరులు పాల్గొన్నారు.



# విదేశీ విద్యపై అవగాహన సదస్సు

**వినుకొండ,ఏప్రిల్6,ప్రభాతవార్త:** ఐఈఎల్‌టిఎస్ గురు సంస్థ ఆధ్వర్యంలో విదేశి విద్యపై అవగాహన కార్యక్రమం ఈ నెల 7వ తేది శుక్రవారం సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని సూర్య కంప్యూటర్స్ నందు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. విద్యార్ధులకు ఐఈఎల్‌టిఎస్, జిఆర్‌ఈ, టివోఎఫ్‌ఈఎల్ వివిధ కోర్సులు వివరించడం జరుగుతుందన్నారు. వివరాలకు సెల్: 9894390099కు సంప్రదించగలరని పేర్కొన్నారు.

# మా భవిష్యత్-మా నమ్మకం నీవే జగనన్న పోస్టర్లు ఆవిష్కరణ

**వినుకొండ,ఏప్రిల్6,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతుగా నిలుస్తున్నారని రానున్న ఎన్నికల్లో విజయం తమదే అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని కళ్యాణమండపం నందు మా భవిష్యత్-మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమ పోస్టర్లను ఎమ్మెల్యే బొల్లా ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులతో కార్యక్రమ సన్నాహాలపై చరి ్చంచారు.



# మే 13న మెగా లోక్ అదాలత్

**వినుకొండ,ఏప్రిల్6,ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మే 13వ తేదిన స్థానిక జూనియర్ సివిల్ కోర్టు నందు ఏర్పాటు చేయనున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్,న్యాయమూర్తి ఏ. తౌషిద్‌హుస్సేన్ తెలిపారు. రాజీపడదగిన సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్ వివాదాలు, మనోవర్తి, ఫ్రీ లిటిగేషన్ కేసులు, భూ వివాదాలు పరిష్కరించడం జరుగుతుందని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.




# పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలి

**నరసరావుపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్తతమ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. పార్టీ గృహసారధులు, ఇన్‌ఛార్జిలు, వాలంటీర్లతోకలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పథకాలు తెలియచేయాలని కోరారు. స్దానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సభలో పార్టీ శ్రేణులతో మాట్లాడారు. జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలో 15రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నిబద్దతో పనిచేయాలన్నారు. పార్టీ చేసిన మంచి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకుని వెళ్లాల్సినఅవసరం ఎంతైన ఉందని తెలిపారు. క్షేత్ర స్దాయిలో చేసే కార్యక్రమాలు రాబోయే ఎన్నికలలో పార్టీని గెలుపు వైపు తీసుకుని వెళాతాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఖాజావలి, ఎజ్రా, ఈఎం స్వామి, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, పడాల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి అధికారంలోకి రాగానే అవినీతి పై విచారణ

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** టిడిపి అధికారంలోకి రాగానే వైకాపా అవినీతి పై విచారణ చేయిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్దానిక 32వార్డు పరిధిలోని బైపాస్‌రోడ్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా స్దానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎటువంటి ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. ప్రజా సంక్షేమం పూర్తిగా గాలికి వదిలివేసారని విమర్శించారు. అధికారం అడ్డం పెట్టుకుని అధికారపార్టీకి చెందిన వారు అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. త్వరలో ప్రజలు వైకాపాకు తగిన బుద్ధి చెప్పుతారని, ఎన్నికల కోసం వారు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిషోర్, నరసింహరావు, అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ఎన్నికలకు నూతన ఉత్సాహంతో వెలుతుంది

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు నూతన ఉత్సాహంతో వెళుతుందని స్దానిక నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలాని అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలిపి అనంతరం జిలాని మాట్లాడారు. పార్టీ ఆధినేత పవన్‌కళ్యాణ్ సారధ్యంలోని పార్టీ మద్దతు, పొత్తు కోసం అన్నీ పార్టీలు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సయ్యద్ జిలాని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# టిడిపి సీనియర్ కార్యకర్త వెంకటేశ్వర్లుకు నివాళి

**రాజుపాలెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బక్క వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందారు. సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు మన్నెం శివ నాగ మల్లేశ్వరరావు (మల్లిబాబు) సూచన మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార ్యక్రమంలో గణేష్ వెంకటరావు, వడ్డెంపూడి వెంకటరావు, ఎటుకూరి అశోక్, కుర్ర మల్లికార్జున, బొమ్మలపురం నరసింహారావు, దావీదు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా పాలన ప్రజల్లోకి తీసుకువెళ్ళడమే మన లక్ష్యం

## ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** నాటి ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పక అమలు చేస్తూ పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్ళడమే జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక రామకృష్ణ కవి




కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం తెనాలి పట్టణ, మరియు మండల కన్వీనర్లకు జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తమ ప్రసంగంలో ప్రతిపక్షాలు చేస్తున్న మోసపూరితమైన ప్రచారాలను తిప్పికొట్టడమే లక్ష్యంగా జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం రూపొందినట్లు వివరించారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదం మనందరి విధానంగా ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరాన్ని శివకుమార్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, 27వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, మన్నవ ప్రభాకర్, పలువురు పార్టీ నాయకులు, సమన్వయ కర్తలు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలు వైఎస్సార్ ఆసరా సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** మహిళలు ఆర్ధిక స్వావలంభన సాధించుకోవడం ద్వారా కుటుంబానికి మరింత బలం చేకూరుతుందన్న లక్ష్యంతో మహిళా సంఘాలను బలోపేతం చేసే దిశగా ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్ఆర్ ఆసరా నిధుల పంపిణీ దశల వారీగా కొనసాగించే క్రమంలో 3వ విడత



నిధులను సమకూర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ఎమ్మెల్యే శివకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. వైఎస్ఆర్ ఆసరా 3వ విడత నిధుల విడుదల క్రమంలో 25వ వార్డులో గురువారం 1కోటి61లక్షల రూపాయల చెక్కును 2,033డ్వాక్రా మహిళా సంఘాలకు ఎమ్మెల్యే శివకుమార్ అందజేశారు. 25నుండి 29వ వార్డుల పరిధిలో గల డ్వాక్రా మహిళలు వైఎస్ఆర్ ఆసరా నిధులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ ఖాలేదా నసీమ్, కమీషనర్ ఎం.జస్వంతరావు, మెప్మా అధికారులు, సిబ్బంది, వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురాజ్యపాలన కోసం అడుగులు పడినరోజు

## జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గారపాటి పూర్ణచంద్రరావు

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** భారతదేశంలో సురాజ్యపాలనే లక్ష్యంగా భారతీయ జనతాపార్టీ అడుగులు పడిన క్రమంలో, అటల్‌జీ, అద్వానీల ఆశయాలను ప్రధాని మోదీజీ ముందుకు తీసుకువెళుతున్నారని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గారపాటి పూర్ణచంద్రరావు అన్నారు. భాజపా 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని బాష్యం స్కూల్ సెంటర్‌లో పట్టణ బిజెపి



మాజీ అధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు అడపా సంపత్‌రాయుడు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యదర్శి డి.ప్రశాంతి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు బిజెపి విధానాలను వివరిస్తూ సిద్ధాంతం కోసం పని చేస్తూ, దేశ ప్రజలు మెచ్చే పాలన ప్రధాని మోదీజి నాయకత్వంలో కొనసాగుతుందన్నారు. సంపత్‌రాయుడు మాట్లాడుతూ నాడు అటల్‌జీ, అద్వానీల నాయకత్వంలో రెండు ఎమ్‌పి సీట్లతో ప్రారంభమైన బిజెపి హవా, అమిత్‌షా, మోదీజీల నాయకత్వంలో దేశమంతా విస్తరించిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి సుస్థిరం కానున్నదనే భావనను నాయకులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల వెంకయ్యనాయుడు, సీనియర్ నాయకులు సిహెచ్ విజయభాస్కర్‌రెడ్డి, కుశల్‌రాజ్‌జైన్, డి.హనుమంతరావు, అడుసుమల్లి సుధాకర్, రవీంద్ర, దారా సాయిగుప్త పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**వేమూరు, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఫ్యామిలీ డాక్టర్స్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయాకృష్ణన్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని బుదవారం స్థానిక మార్కెట్ యార్డులో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో విజయకృష్ణన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రామీణ ప్రాంత



పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామాల్లో వైద్యులు ఆయా కుటుంబాలను సందర్శించి అవసరమైన వైద్య సేవలు అందిస్తారన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా పేద ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతాయన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేకరరెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ, 108వంటి బృహత్తర పథకాలను పేదల ఆరోగ్యం సంరక్షణ కోసం ప్రవేశపెట్టారని, తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేద వర్గాల ఆరోగ్యం కోసం విలేజ్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటుతో ఫ్యామిలీ డాక్టర్ వంటి కార్యక్రమాలు కూడా ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రేపల్లె ఆర్డీవో పార్ధసారధి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ మెరుగు నాగార్జున నాయకత్వంలో వేమూరు నియోజకవర్గంలో పేద వర్గాల సంక్షేమం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. డిఎం అండ్ హెచ్ఓ, జడ్‌పిటిసి గాజుల హేమలత, ఎంపీపీ యల్లమాటి మోహన్, వైస్ ఎంపిపి బాజీ, వేమూరు పిఎస్పీఎస్ అధ్యక్షులు గాజుల భానుప్రకాష్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్, నియోజకవర్గంలోని ఐదు మండలాల తహశీల్దార్లు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం పేద ప్రజలకు వరం

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం పేద ప్రజలకు గొప్ప కానుక అని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. తాడికొండ నియోజకవర్గంలోని కంతేరు, నిడుముక్కల గ్రామాల్లో గురువారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని తెలిపారు. నేడు పేదలకు అందనంత ఎత్తులో వైద్యం ఉందని, కార్పోరేట్ వైద్యానికి దీటుగా ప్రతి ఒక్కరూ వైద్య సేవలు పొందేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, తండాల్లో కూడా వైద్య సేవలు అందక ప్రజలు ఎంతో బాదపడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి గమనించి ప్రజలందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ వైద్య విధానాన్ని



అమలు చేస్తున్నారని చెప్పారు. దీని వల్ల పేదలు వైద్య సువలను ఇంటి వద్దనే పొందేందుకు అవకాశం ఉందన్నారు. దివంగత వైఎస్ రాజశేకరరెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా తన సేవలను అందిస్తే, జగన్మోహనరెడ్డి పది అడుగులు ముందుకేసి ఇంటి వద్దకే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ విధానాన్ని చూసినా కేంద్రం రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని వారు కూడా ప్రవేశపెట్టాలని చూస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఈ వైద్య విధానం ప్రథమమని వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విలేజ్ క్లీనిక్ విధానాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా నిడుముక్కలలో సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈ వైద్య విధానాన్ని ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శరవణ్‌బాబు, తహశీల్దార్ ఫణీంద్రబాబు, గ్రామ సర్పంచ్ మాదాసు రత్నకుమారి, ఎంపిటిసి బోడపాటి సుశీల, ఎంపీడీవో మహేష్, సర్పంచ్ మహేష్‌బాబు, ఎంపీటీసి కల్పన, సదానందరెడ్డి, మాజీ ఎంపీపీలు బండ్ల పున్నారావు, రామచంద్రరావు, వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ మాదాసు ఏసురత్నం, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# 9న రెండు ఆకాశాల మధ్య పుస్తక పరిచయ సభ

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** శారదా సాహితీ సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేది ఆదివారం ఉదయం 10గంటలకు కొత్తపేటలోని అథితి గ్రాండ్‌లో రెండు ఆకాశాల మధ్య పుస్తక పరిచయ సభ జరుపుతున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, కార్యదర్శి యఱ్ఱంశెట్టి హనుమంతరావులు గురువారం తెలియజేశారు. ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీద, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సలీం రచించిన ఈ నవల పరిచయ సభలో ప్రముఖులు బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీంజాని, నవలా రచయిత నూతలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# పాదచారుల దాహార్తిని తీర్చే దిశగా చలివేంద్రం ఏర్పాటు

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** పాదచారుల దాహార్తిని తీర్చే కార్యచరణను ప్రతి వేసవిలోను కొనసాగిస్తున్న క్రమంలోనే చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎపి నవచైతన్య బిసి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మేడిబోయిన గంగాయాదవ్ తెలిపారు. గురువారం స్థానిక రైల్వే స్టేషన్ వంతెన సెంటర్‌లో మేడిబోయిన శేషయ్య జ్ఞాపకార్ధం చలివేంద్రాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాయాదవ్ మాట్లాడుతూ గత 19సంవత్సరాలుగా ప్రతి వేసవిలోను చలివేంద్రం ద్వారా పాదచారుల దాహార్తిని తీర్చడం జరుగుతుందన్నారు. తమ చలివేంద్రంలో ప్రతి గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రారంభ సందర్భంగా పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దానబోయిన సురేష్, మల్లెంపల్లి బీష్మ, మేకల శ్రీనివాసరావు, నల్లగొర్ల గంగాదేవి, బిసి నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, తాడిబోయిన ప్రవీణ్, కందుల సాంబశివరావు గౌడ్, దానబోయిన వెంకటనరసయ్య పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అదే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలను ఇంటి వద్దకే చేరువ చేయాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిలకలూరిపేటలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన క్రమంలో తెనాలి మండలం నందివెలుగు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ఎమ్మెల్యే శివకుమార్ గురువారం ప్రారంభించారు. అనంతరం వైద్య



సిబ్బందితో కలసి రోగుల ఇళ్ళ వద్దకు వెళ్ళి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని అందులో భాగమే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డాక్టర్లు నేరుగా ఇంటికి వచ్చి ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు వైసిపి నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు కృష్ణను సత్కరించిన శ్రీ శివలింగేశ్వర భక్త బృందం

**తెనాలి, ఏప్రియల్ 6, ప్రభాత వార్త :** సాంఘీక, సంక్షేమశాఖ శాఖలో న్యాయ సలహాదారుగా అవకాశం లభించిన గుంటూరు కృష్ణ అభినందన కార్యక్రమం శ్రీ శివలింగేశ్వరస్వామి స్వామి భక్త బృంద సేవా సమితి అన్నదాన కేంద్రం నందు గురువారం నిర్వహించారు. కుర్రా శ్రీను, షేక్ మీరావలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రాధాన్యతను నిర్వాహకులు వివరించారు. గుంటూరు కృష్ణ జీవిత విశేషాలను వివరిస్తూ సామాన్య కుటుంబంలో జన్మించి విలేఖరిగా, న్యాయవాదిగా, సమాజ సేవకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్రవేసుకున్న గుంటూరు కృష్ణకు సాంఘీక, సంక్షేమశాఖలో న్యాయ సలహాదారుగా అవకాశం లభించడం తెనాలి



ప్రాంతానికే గర్వకారణమన్నారు. ముస్లిం, మైనార్టీ నాయకులు షేక్ మీరావలి మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా గుంటూరు కృష్ణతో తమకున్న అనుబంధాన్ని వివరిస్తూ కృష్ణ మరిన్ని ఉన్నతమైన అవకాశాలను చేజిక్కించుకుని సమాజానికి మరింత సేవలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ తరపున గుంటూరు కృష్ణను ఘనంగా సత్కరించారు. తనకు జరిగిన సత్కారం పట్ల గుంటూరు కృష్ణ స్పందిస్తూ గత రెండు దశాబ్దాలుగా దాసరి కిరణ్‌కుమార్, అవుతు రాజశేఖర్‌రెడ్డి, షేక్ మీరావలి, కుర్రా శ్రీను మిత్రులతో తనకున్న అనుబంధం, తాము చేపట్టిన అనేక కార్యక్రమాల స్నేహబంధాన్ని వివరించారు. ప్రస్తుతం తనకు లభించిన అవకాశం స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, వేమూరు నియోజకవర్గ నాయకులు మంత్రి వర్యులు మెరుగు నాగార్జున ఆశీస్సులతో లభించిందని, అందరి సహకారంతో తనకు లభించిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. తనకు జరిగిన సత్కారం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అవుతు రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఆర్‌కె శర్మ, మునిపల్లె వంశీ, బంగారు పోతురాజు, కుర్రా యశ్వంత్‌కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**కొల్లిపర, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్యశ్రీకి



సంభధించిన పుస్తకాన్ని ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల వైద్యాధికారి లక్ష్మీసుధతో కలసి ఆమె విడుదల చేసారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో ప్రభుత్వం పలు మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలకు చేరువలో వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఎంపిడిఓ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇక నుండి తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కూడా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్యం పొందటానికి అవకాశం ఉందన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఈఓపిఆర్‌డి సమతావాణి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలో డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన పవన్‌కుమార్‌రెడ్డి యేరువ అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గురువారం పీహెచ్‌డీ పట్టాను అందజేసిందని యూనివర్సిటీ వీసీ కార్యాలయం తెలిపింది. సింథటిక్ యుటిలిటీ ఆఫ్ బీటా-నైట్రో స్టైరిన్ డెరైవ్డ్ ఎంబీహెచ్(బీటా-ఎన్ఎస్ఎంబీహెచ్) అడక్ట్స్ టువర్డ్స్ ద కన్‌కన్‌స్ట్రక్షన్ ఆఫ్ 1,3ఇండేనిడయోన్ స్పైరోప్యారన్స్, పైరాజోలోనే స్పైరోప్యారన్స్, ట్రై ట్రాహైడ్రో క్రోమేన్స్ అండ్ డైహైడ్రోప్తోప్యారన్స్ అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపింది. యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ అన్వర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 3ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన పవన్‌కుమార్‌రెడ్డి యేరువను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



# 8న తెదేపా విస్తృత సమావేశం

**రెంటచింతల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో ఈనెల 8వ తేదీన టీడీపీ నేతలు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని ఆ పార్టీ నేతలు తెలిపారు. ఈ సమావేశానికి టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డితోపాటు రాష్ట్రనేతలు హాజరవుతారన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, ఉపాధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు.

# నేటి నుంచి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు

## పర్యవేక్షించనున్న ఎమ్మెల్యే పీఆర్కే, పీవీఆర్

**మాచర్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** పల్నాట ఆరాధ్య దైవం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వైసీపీ రైతు విభాగం ఆధ్వర్యాన శుక్రవారం నుంచి మాచర్ల పట్టణంలో జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు, బలప్రదర్శన పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలు మాచర్ల - గుంటూరు ప్రధాన రహదారిలోని మహాలక్ష్మి కోల్డ్ స్టోరేజీ వద్ద ప్రాంగణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. పోటీల్లో పాల్గొనేందుకు, తిలకించేందుకు



వచ్చే రైతులకు ఎటువంది ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 7వ తేదీన నాలుగుపళ్లు, 8న ఆరుపళ్లు, 9న సేద్యం, 10న జూనియర్స్, 11వ తేదీన సీనియర్ విభాగపు ఎడ్ల పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతంగా జరిపేందుకు వైసీపీ నేతలు సిద్ధమయ్యారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే టీషర్టులను కూడా పంపిణీ చేశారు. ఈ పోటీలను వీక్షించేందుకు పల్నాడు నుంచే కాక తెలుగు రాష్ట్రాల స్థాయి నుంచి వేలాదిగా రైతులు రానున్నట్లు తెలుస్తోంది. ఈ పోటీల విజయవంతానికి ఇప్పటికే వైసీపీ నేతలు అన్ని చర్యలను తీసుకున్నారు.

# ఘనంగా శ్రీఆవు దేవర తిరునాళ్ల

**కారంపూడి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండలంలోని మిర్యాల గ్రామంలో వేంచేసియున్న శ్రీఆవుదేవర తిరునాళ్ల మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. పల్నాడు ప్రాంతంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామస్తులు ఆవుదేవరను దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆవుకు గుడి కట్టి పూజించే సాంప్రదాయం మిర్యాల గ్రామంలోనే ఉండడంతో ప్రజలు అధిక సంఖ్యలో



తరలివచ్చారు. రెండేళ్లకోమారు సాంప్రదాయ బద్ధంగా జరుగుతున్న తిరునాళ్లను తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు. మూల విరాట్‌గా ఉన్న ఆవుదేవరను దర్శించుకొని పూజలు చేశారు. గ్రామంలో వీరబోన ఉత్సవం జరిపి ఊరేగింపుగా దేవాలయానికి వచ్చి ఆవుదేవరకు అర్పించారు. దేవాలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు అన్ని సౌకర్యాలు కల్పించారు. మహాన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 5 వేల మంది పాల్గొన్నారు. తిరునాళ్ల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు



ఏర్పాటు చేశారు. సీఐ దార్ల జయకుమార్, ఎస్ఐ రామాంజినేయులు ఆధ్వర్యాన పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఏర్పాటు చేశారు.

# 'జనసేన' ఆధ్వర్యంలో నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు

**మాచర్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** జనసేన పార్టీ నేతల ఆధ్వర్యాన గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను ఘనంగా



నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. మనోహర్ కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. జనసేన పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి, లీగల్ సెల్ కార్యదర్శి రామాంజినేయులు, నక్షత్రపు ప్రసాద్, గంధం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం

**రెంటచింతల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండలంలోని రెంటాలలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని బుధవారం అర్ధరాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఆయనకు దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరియాలన్నారు. గ్రామస్తులంతా ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఆలయ అర్చకులు శేషభట్టాచారి, గోపాలచార్యులు ప్రత్యేక పూజాధికాలు జరిపారు.

# ఉత్తమ పంచాయతీగా రెంటచింతల ఎంపిక

**రెంటచింతల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** రెంటచింతల గ్రామ పంచాయతీ జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైనట్లు పంచాయతీ అధికారి విజయభాస్కరరెడ్డి తెలిపారు. గ్రామంలో మెరుగైన పారిశుధ్యం, సంపద సృష్టి షెడ్లు నిర్వహణ తదితర వాటికి సంబంధించి ఈ



ఎంపిక జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా సర్పంచ్ పుష్పవతి రామయ్య, కార్యదర్శి కోటేశ్వరరావులు అవార్డులు అందుకున్నట్లు చెప్పారు. దీని పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చెట్లను పెంచుద్దాం పర్యావరణాన్ని కాపాడుద్దాం

**దుర్గి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**

చెట్లను పెంచుద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని హ్యాడ్స్‌ఫ్ కాంప్సాన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆనంద్ బెంజిమెన్ అన్నారు. పర్యావరణ పరిరక్షణపై దుర్గిలో గురువారం కళాజాత బృందంచే



అవగాహన కార్యక్రమం జరిగింది. లోకల్‌టూ గ్లోబల్ అంతర్జాతీయ కార్యక్రమం ద్వారా టిడిహెచ్ జర్మనీ అంతర్జాతీయ స్వచ్ఛంధ సంస్థ ఆర్‌యల్‌హెచ్‌పి మైసూర్ వారి తోడ్పాటుతో హ్యాడ్సాప్ కాంప్సాన్ వారి సహకారంతో దుర్గి బస్టాండ్‌సెంటర్, జంగాల కాలనీలో కళాజాత బృందం అవగాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత సభ్యులు పర్యావరణ పరిరక్షణపై కథలు, పాటల ద్వారా అవగాహన కలిగించారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను పెంచాలని, చెట్లను నరకరాదని, నీటిని అవసరం మేరకే వాడుకోవాలని, ప్లాస్టిక్ నిషేధించాలని కళాజాత బృందం సభ్యుడు యం.కనక ప్రసాద్ అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టెరిడస్ యూమ్స్ సంస్థ ప్రతినిధి గోడె ప్రసాద్ హ్యాండ్సాప్ కాంప్సాన్ స్వచ్ఛంధ సేవా స్వస్థ మాచర్ల క్లస్టర్ కోఆర్డినేటర్ కోటా యోహాను, శైలజ, వి.వి.నాగలక్ష్మీ, సిహెచ్ జోత్స్న, యం.శ్రీనివాసరావు, యం.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# అణుయుద్ధం అంచుల్లో ఉన్నాం: ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 6:** అమెరికా–దక్షిణ కొరియా సైనిక విన్యాసాలతో కొరియా ద్వీపకల్ప వాతావరణం గరంగరంగా ఉంటోంది. వీటిని ఎప్పటికప్పుడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఖండిస్తూనే ఉన్నారు. దీనికి తోడు ప్రతిగా క్షిపణి ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా ఉత్తరకొరియా తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా–దక్షిణ కొరియా విన్యాసాల ద్వారా ఉద్రికత్తలు పెంచుతున్నాయని, అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యలకు తగినస్థాయిలో సమాధానం ఉంటుందని ఉత్తరకొరియా స్పందించింది. ఉత్తరకొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాల నిర్లక్ష్య సైనిక ఘర్షణలు, కొరియా ద్వీపకల్ప ప్రాంతాన్ని వినాశకర అణు యుద్ధం అంచుకు నడిపిస్తున్నాయి. ఈ ప్రాంతంపై వేలాడుతున్న అణుయుద్ధ మేఘాలు సాధ్యమైనంత త్వరగా తొలగిపోవాలని అంతర్జాతీయ సమాజం కోరుకుంటోంది. యుద్ధ విన్యాసాల వల్ల ఈ ప్రాంతం ఆయుధ సామగ్రితో నిండిపోయింది. అది ఏ క్షణమైనా పేలిపోతుంది అని వ్యాఖ్యానించింది. వాటిని దురాక్రమణకు సన్నాహాలుగా అభివర్ణించింది. యుఎస్, దక్షిణ కొరియా భారీ సైనిక విన్యాసాలపై కిమ్ పదునైన వ్యాఖ్యలతో అలజడి సృష్టించారు. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ సైన్యాన్ని ఆదేశించారు. ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా ఉండనుందో చాటచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా గతంలో వెల్లడించింది.



## మంత్రిని బలి తీసుకున్న కరోనా

**జార్ఖండ్, ఏప్రిల్ 6:** జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి జగన్నాథ్ మెహతో కన్నుమూశారు అనారోగ్యంతో చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న 56యేళ్ల మెహతో గురువారం ఉదయం మరణించారు. నవంబరు 2020లో కొవిడ్ బారినపడిన తర్వాత జగన్నాథ్ మెహతో ఊపిరితిత్తుల మార్పిడి చేయించుకున్నారు. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) సీనియర్ నాయకుడి మరణాన్ని ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ధృవీకరించారు. ఇది కోలుకోలేని నష్టం. మా టైగర్ జగన్నాథ్ దా ఇక లేరు. ఈ రోజు జార్ఖండ్ ఒక గొప్ప ఉద్యమకారుడిని, పోరాట యోధుడిని, కష్టపడి పనిచేసే ప్రజాదరణ కలిగిన నాయకుడిని కోల్పోయింది. జగన్నాథ్ మెహతో చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చనిపోయిన వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, ఈ కష్ట సమయాన్ని భరించే శక్తిని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా గిరిదిహ్‌లోఇన డుమ్రీ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన మెహతో గత నెలలో రాష్ట్ర బడ్జెట్ సెషన్‌లో అనారోగ్యం పాలవడంతో ఆయనను వెంటనే విమానంలో చెన్నైకి తరలించిన విషయం విదితమే.

## కోపంలో మొబైల్‌ఫోన్ మింగేసిన యువతి

**భోపాల్, ఏప్రిల్ 6:** ఇంట్లో పిల్లలు అలగడం, కోపడడం మనం చూస్తూనే ఉంటాం. ఈ క్రమంలో చిన్నారులు తొందరపడి ఏది పడితే అది చేస్తూ ఉంటారు. కొందరు తమను తామే గాయపరుచుకుంటే, ఇంకొందరు ఇతరులకు గాయం చేస్తుంటారు. ఏదేమైనా ఆ తర్వాత పరిణామాలను మాత్రం వాళ్లు ఊహించరు. సరిగ్గా ఈ తరహా ఘటనే మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. సోదరుడిపై కోపంతో ఓ యువతి ఏకంగా ఫోన్ మొత్తాన్ని మింగేసింది. వివరాల్లోకి వెళితే, మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో 18 యేళ్ల యువతి తన సోదరుడితో చైనా మొబైల్ ఫోన్ విషయంలో గొడవ మొదలైంది. వీరిద్దరి మధ్య మొదలైన ఈ సమస్యకు ఎంతసేపటికి పరిష్కారం లభించలేదు. దీంతో ఆ యువతికి పట్టరని కోపం వచ్చింది. ఆవేశంలో గొడవకు కారణమైన ఫోన్‌ను తీసుకుని ఆ యువతి అమాంతం మింగేసింది. కోపంతో సెల్‌ఫోన్ మింగిన వెంటనే ఆమెకు విపరీతమైన కడుపునొప్పి, నిరంతరం వాంతులు అవుతూ ఉన్నాయి. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆమెను గ్వాలియర్స్‌లోని జయరోగ్య ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు అల్ట్రాసౌండ్, ఇతర పరీక్షలు నిర్వహించి యువతి కడుపులో మొబైల్ ఫోన్ ఉందని తేల్చారు. ఆ తర్వాత వైద్యుల బృందం ఆపరేషన్ చేసి ఆమె కడుపులో ఉన్న మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా బయటకు తీశారు. వైద్యులు దాదాపు రెండు గంటల పాటు ఎమర్జెన్సీ సర్జరీ చేసి యువతి కడుపులోంచి మొబైల్‌ను బయటకు తీశారు. ప్రస్తుతం ఆమె నిలకడగా ఉందని జయరోగ్య ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



## విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** విదేశీ జైళ్లలో సుమారు 8437 మంది భారతీయ ఖైదీలు మగ్గుతున్నారని విదేశాంగశాఖ, హోంశాఖలు జాబితా రూపొందించాయి. అత్యధికంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 1966 మంది భారతీయులు ఖైదీలుగా మగ్గిపోతున్నట్లు తేలింది. వీరిలో కొందరు విచారణ ఖైదీలున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో 1362 మంది, నేపాల్‌లో 1222 మంది ఖైదీలుగా ఉన్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్ర సహాయ మంత్రి వి.మురళీధరన్ మాట్లాడుతూ తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతీయ ఖైదీలు, విచారణఖైదీలు విదేశీ జైళ్లలోప్రస్తుతం 8437 మంది ఉన్నట్లు తెలిపారు. కొన్ని దేశాల్లో కఠినమై,న చట్టాలు అమలులో ఉన్నందున స్థానిక అధికారులు కూడా ఈ సమాచారాన్ని సాధించలేక పోతున్నారని అన్నారు. 31 దేశ్శాలతో భారత్ శిక్షపడిన వ్యక్తులను బదలీచేసేందుకు ఒప్పందాలుచేసుకుందని, దీనివల్ల విదేశీ జైళ్లలో ఉన్న భారతీయులు భారత్‌కు వచ్చేందుకు వీలువుతుందని, అయితే వారి శిక్షాకాలం భారత్‌లో అనుభవించాల్సి ఉంటుందన్నారు.

31 దేశాలపరంగా ఒప్పందాలుజరిగిన వాటిలో ఆస్ట్రేలియా, బ్రహెయిన్, బంగ్లాదేశ్ బోస్నియా, హెర్జెగోవినా, బ్రెజిల్, బల్గేరియా, కంబోడియా, ఈజిప్ట, ఎస్తోనియా, ఫ్రాన్స్, హాంకాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, ఇటలీ, కజకిస్తాన్, కొరియా, కువైట్, మాల్దీవులు, మారిషస్, మంగోలియా, ఖతార్, రష్యా, సౌదీ అరేబియా, సోమాలియా, స్పెయిన్, శ్రీలంక, థాయిలాండ్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రటన్, వియత్నాం దేశాలతో ఈ ఒప్పందాలుచేసుకున్నట్లు విదేశాంగమంత్రి వివరించారు. యూరోపియన్ కూటమిలోని దేశాలతో కూడా ఖైదీల బదలీలకు ఒప్పందంచేసుకుందని, వీటిద్వారా వారి సొంతదేశాలకు వెళ్లినప్పటికీ అక్కడ శిక్షాకాలం పూర్తిచేయాల్సి ఉంటుందని మురళీధరన్ వివరించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

### 68.45 కోట్లకు పెరిగిన బాధితులు- 68.35 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, ఏప్రిల్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. భారత్‌లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. గురువారం నాటికి మొత్తం ప్రపంచ వ్యాప్తంగా 68.45 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.35 లక్షలమంది చనిపోయారు. మరో 39,780 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.74 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 16.23 లక్షలమరణాలు సంభవించాయి. మరో 7038 కేసుల పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లవరకూ నమోదుకాగా మరో 27.78 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.41 లక్షలమంది చనిపోయారు. మరో 15,521 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,31,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,647 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్ప దేశాల్లో 1.40 కోట్లకుపైగా నమోదుకాగా 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,725 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆయా దేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

## హైకోర్టు జోక్యంతో ఇల్తిజాముఫ్తీకి పాస్‌పోర్టు జారీ




**శ్రీనగర్, ఏప్రిల్ 6:** జమ్ముకాశ్మీర్ నాయకురాలు మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీకుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఎట్టకేలకు రెండేళ్ల కాలపరిమితి కలిగిన పాస్‌పోర్టు సాధించుకుంది. విదేశాల్లో ఆమె ఉన్నత చదువులు చదువుకునేందుకు దరఖాస్తుచేసుకుంటే సిఐడి అధికారులు ఆమెకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చినట్లు ఆమె ఆరోపించారు. 35 ఏళ్ల ఇల్తిజా జమ్ముకాశ్మీర్ హైకోర్టును ఆశ్రయించారు. ఉన్నతచదువులకోసం విదేశాలకు వెళ్లాలనుకుంటున్నానని, అందుకు అనుగుణంగా తన ప్రనయాణ పత్రాలకు అవసరమైన క్లియరెన్సులు ఇవ్వకుండా జాప్యంచేస్తున్నారని ఆమె తెలిపారు. తన పాస్‌పోర్టు జనవరి రెండవ తేదీ కాలం తీరిందని, కొత్త పాస్‌పోర్టుకు ముందుగానే దరఖాస్తుచేసానని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఇందుకు సంబంధించి ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు, అదనపు సొలిసిటర్‌జనరల్‌ఇల్తిజాలకు లేఖరాస్తూ ఇల్తిజా ఉన్నత చదవులకు పాస్‌పోర్టు జారీచేసామని, ఏప్రిల్ ఐదవ తేదీనుంచి 2025 ఏప్రిల్ నాల్గవ తేదీవరకూ చెల్లుబాటు అవుతుందని వెల్లడించింది. స్పెషల్ డైరెక్టర్‌జనరల్ ఆఫ్‌పోలీస్ సిఐడి విభాగం అధికారులు ఆమెకు పాస్‌పోర్టు జారీకి సుముఖంగా లేరని అందువల్లనే జాప్యంజరిగిందన్నారు. పాస్‌పోర్టు అధికారి దవీందర్‌కుమార్ ఒక సమగ్రనివేదికను సిఐడినుంచి కోరితే వారు ఇవ్వలేదని, ముందుగా ఇచ్చిన నివేదికనే ఇచ్చారని పాస్‌పోర్టు అధికారులు తెలిపారు. యుఎఇలో మాస్టర్స్ డిగ్రీచేసేందుకు వెళుతున్న ఇల్తిజాకు ఇపుడు పాస్‌పోర్టు జారీ అయిందని కుమార్ కోర్టుకుసైతం తెలిపారు. సిఐడి ఇచ్చిన ముందు నివేదిక పూర్తిగా అవాస్తవాలతో కూడి ఉందని, నా హక్కులను హరించివేస్తున్నారని, ప్రతికూల నివేదికలు ఇచ్చి నాకు పాస్‌పోర్టు రాకుండా అడ్డుకున్నారని ఇల్తిజా ఆరోపించారు. గడచిన ఏడాది మార్చిలో కూడా మెహబూబా ముఫ్తీ పాస్‌పోర్టు కాలపరిమితి తీరింది. ఆమె 80 ఏళ్ల తల్లి గుల్షన్ నజీర్‌కు కూడా పాస్‌పోర్టు జారీకి సిఐడి నివేదిక ప్రతికూలంగా ఇచ్చింది. మెహబూబా దరఖాస్తు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. అయితే ఆమె తల్లికి మాత్రం ప్రయాణపత్రాలను మంజూరుచేసారు. అదికూడా హైకోర్టు ఆదేశాలతోనే జరిగిందని ఇల్తిజా చెప్పుకొచ్చారు.

# నియంతృత్వంవైపు నడిపిస్తున్న ప్రధాని మోడీ ధోరణులు



## విపక్షాల ఐక్యత సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** మోడీ ప్రభుత్వం నిర్వహించిన రెండో విడత బడ్జెట్ సమావేశాలు అర్థవంతమైన చర్చలులేకుండా అర్థాంతరంగా ఏకపక్షంగా ముగించారని, ఇదే వైఖరిని అధికారపక్షం కొనసాగిస్తే దేశం నియంతృత్వంపు వెళుతుందని 19 ప్రతిపక్ష పార్టీలనాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్, టిఎంసి, బిఆర్ఎస్, సమాజ్‌వాదిపార్టీలతోసహా మొత్తం 19 పార్టీలు గురువారం ఢిల్లీలో మీడియా సమావేశం ర్వహించారు. పార్లమెంటునుంచి విజయ్‌చౌక్‌వరకూ పాదయాత్రను నిర్వహించారు. తర్వాత కనిస్టట్యూషన్ క్లబ్‌లో మీడియాతోమాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర నాయకులు విపక్ష పార్టీల ఐక్యతను మరింత ముందుకు తీసుకెళ్లాలనినిర్ణయించారు. ఆదాని అంశంపై జెపిసి డిమాండ్‌ను పక్కదోవ పట్టించేందుకే మోడీప్రభుత్వం విపక్షాలపై సాకులు రుద్దుతోందని, సభకు అంత రాయం కలిగిస్తున్నట్లు చెప్పు కొస్తోందని ఆ రో పి ంచారు. టిఎంసి, బిఆర్ ఎస్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాది పార్టీలు ఈసారి ఒకేవేదికపైకి వచ్చాయి. అంతకుముందు జరిగిన సందర్భాల్లో ఈపార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయలేదు ఇపుడు ఆదాని వ్యవహారంలో ప్రభు త్వం అను సరిస్తు నన తాత్సా రవైఖరికి నిరసన గానే 19 పార్టీలు ఒకేతాటిపైకి వచ్చినట్లు సీనియర్‌నేతలు వెల్లడించారు. 50 లక్షలకోట్ల బడ్జెట్‌ను కేవలం 12 నిమిషాల్లోనే ఆమోదించారని, నిరంతరం ప్రతిపక్ష పార్టీలను విమర్శించడమే పనిగాపెట్టుకున్న బిజెపినేతలకు కీలకమైన బడ్జెట్‌పై చర్చించే ఆసక్తిలేదన్నారు. ఎప్పుడు నోటీసు ఇచ్చినా విపక్షాలను మాట్లాడేందుకు అనుమతించడంలేదని, తన 52ఏళ్ల ప్రజాజీవితంలో మొదటిసారి వింత అనుభవం ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ సంఘటనలు గతంలో ఎప్పుడే జరగలేదని మోడీ హయాంలోనే జరుగుతోందన్నారు. భారత్‌జోడో యాత్ర తర్వాత బిజెపి రాహుల్ గాంధీ అంటేనే భయపడుతోందని తమిలనాడునేత టిఆర్‌బాలు విమర్శించారు. మొట్టమొదటిసారి అధికారపక్ష సభ్యులు సభను కొన సాగనీయకుండా అడ్డుకోవడంజరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి కేశవరావు మాట్లాడుతూ పార్టీలకు విధివిదానాలు వేరుగా ఉంటాయని అయితే అవన్నీ కలిసి ఒకేవేదికపైకి వచ్చాయని, మమ్మల్ని వేరుచేయాలన్న ప్రయత్నాలు అన్నీ బెడిసికొట్టాయని, ఇపుడు అన్ని విపక్ష పార్టీలు పటిష్టవేదికగా మారాయని అన్నారు. రేపు ఏంజరుగుతుందన్నది మాకు వదిలేయండి ఎంత సమిష్టిగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎదుర్కొంటారో మీరే చూస్తారు అని ప్రకటించారు. 18నుంచి 19 పార్టీలు ఆదాని అంశాన్ని లేవనెత్తాయని, రెండున్నరేళ్లలోనే 12 లక్షలకోట్లకు ఎలా ఎదిగిందని వారు సమాధానం ఇవ్వాలన ఇపట్టుబట్టారు. జెపిసి దర్యాప్తు జరిపించాల్సిందేనని పేర్కొన్నారు. ఆదాని అంశంలో ప్రభుత్వం కుంటిసాకులు చెపుతోందని, ఆదానికి మోడీకి ఏదో రహస్యం దాగి ఉందని ఖర్గే అన్నారు. ఎప్పుడు పార్లమెంటులో ఆదాని అంశం లేవనెత్తినా రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలంటే బిజెపి సభ్యులు ముందుకువచ్చారని గుర్తుచేసారు. జెపిసి దర్యాప్తునకు ఆదేశిస్తే విపక్షపార్టీల ఎంపిలకు అందుకు సంబంధించిన పత్రాలు చూసేందుకు వీలవుతుందన్నారు. రాహుల్ అనర్హత వేటుపై స్పందించిన అన్ని పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదాని అంశంపైనా, కులగణన చేపట్టాలన్న డిమాండ్లతో ప్రనతిపక్షాలు ముందుకు వెళతాయన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై అన్ని పార్టీల అధ్యక్షులతో చర్చలుజరిపి నిర్ణయిస్తామని, ముందు కులగణన మా అజెండాలో కీలకమని అన్నారు. సిపిఐ, సిపిఎం, ఆర్జేడి, ఐయుఎంఎల్, జెడియు పార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5328, మృతి 6 మంది

### దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,39,054

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5328 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,39,054 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,82,538 మంది కోలుకోగా 25,587 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,46,870కి చేరగా, 79,94,545 మంది వరకు కోలుకున్నారు. 1,48,451మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,42,466కి చేరింది.అందులో 67,62,594మంది కోలుకున్నారు. 71,643మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,661కి చేరింది. అందులో 40,36,856 మంది కోలుకున్నారు. 40,328మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,744కి చేరింది.అందులో 35,58,478 మంది కోలుకున్నారు.

## బిజెపిలో చేరిన ఎకె ఆంటోని కుమారుడు


### ఒక్క కుటుంబంకోసం కాదు దేశం కోసం పనిచేస్తా

### పియూష్ గోయల్ సమక్షంలో పార్టీలోచేరిన అనిల్ కె ఆంటోని



**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీనుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించిన కొన్నరోజులకే కాంగ్రెస్ వృద్ధనేత, గాంధీ కుటుంబానికి విధేయుడుగా ఉన్న ఎకె ఆంటోని కుమారుడు అనిల్ ఆంటోని భారతీయ జనతాపార్టీలో చేరారు. అనిల్ ఆంటోని తండ్రియుపిఎ హయాంలో రక్షణశాఖ మంత్రిగా కూడాపనిచేసారు. కేంద్ర మంత్రులు పియూష్‌గోయాల్; వి మురళీధరన్‌ల సమక్షంలో ఆయన పార్టీలోచేరారు. గురువారంర అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కూడా ధర్మాన్ని అనుసరించి వ్యవహరిస్తున్నారని, ఒక కుటుంబం కోసం కాదని, దేశం కోసం పనిచేయాలన్నదే తన ధర్మమని అనిల్ పేర్కొన్నారు. ఆంటోని తిరువనంతపురానికి వచ్చిన తర్వాత ఈ తండ్రీ కుమారులిద్దరూ వేరపడినట్లు తెలుస్తోంది. ఎకె ఆంటోని రాజ్యాసభ పదవీకాలం పూర్తికావడంతో ఆంటోని తిరువనంతపురానికి చేరుకున్నారు. బిజెపిలో చేరిన అనిల్ మాట్లాడుతూ తన రాజకీయ కెరేర్ వృద్ధికి తన తండ్రి ఎంతమాత్రం ఉపయోగపడలేదని అన్నారు. ఆంటోని కుమారుడి వైఖరికి పూర్తిగా అసంతృప్తికి గురయినట్లు తెలిపారు. అయితే అనిల్‌మేజర్ అయినందున ఏంచేయాలన్న నిర్ణయం తీసుకునే హక్కు స్వేచ్ఛ ఆతడికి ఉన్నాయన్నారు. 36 ఏళ్ల అనిల్ కె ఆంటోని నాలుగురోజులక్రితమే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఢిల్లీలో కలిసి చర్చలుజరిపారు. జనవరిలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసారు. బిబిసి డాక్యుమెంటరీపై విమర్శలుచేసారు. పార్టీనుంచి రాజీనామాచేస్తూ ప్రధానిమోడీనే లక్ష్యంగాచేసుకుని ఈ డాక్యుమెంటరీ తీసారన్నారు. పార్టీకి సంబంధించిన అన్నివిభాగాల పదవులనుంచి వైదొలుగుతున్నట్లు సోషల్‌మీడియాలో చెప్పిన ఆంటోని ఇపుడు బిజెపి తీర్ధం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ పట్ల అపారమైన గౌరవాభిమానాలున్నాయని, అయితే ఆయన చుట్టూ ఉన్న నాయకులతో ఎప్పటికైనా ముప్పు ఉంటుందన్నారు. కేరళ యూనిట్ కాంగ్రెస్ తనను పక్కనపెడుతోందని, 2017లో పార్టీలో చేరినప్పటినుంచి కేరళ కాంగ్రెస్ యూనిట్ తనను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర నాయకత్వానికి తనపై సైబర్ విమర్శలు చేస్తున్నట్లు ఫిర్యాదులుచేసినా పట్టించుకోలేదన్నారు. అందువల్లనే నేను పార్టీలోచేరి తప్పుచేసినట్లు భావించానని అన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో శశిథరూర్‌కే మద్దతిచ్చానని అన్నారు. చంఎచాలు, సైకోపంత్‌లు కొందరితోనే పనిచేసేందుకు పార్టీ కట్టుబడి ఉందని విమర్శలుచేసారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీనుంచి వెల్లువలా నేతలు బయటికిపోతున్నా టాప్ నాయకత్వం గమనించడంలేదని అన్నారు. అనేకమంది సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఎంతో నైపుణ్యం ఉన్న యువత కూడా పార్టీని వీడుతున్నారని అయినా హైకమాండ్‌కు ఈవలసలు చేరడంలేదన్నారు.

## ఆక్స్‌ఫామ్ స్వచ్ఛంద సంస్థపై సిబిఐ దర్యాప్తునకు సిఫారసు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రపంచస్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎన్‌జిఒ సంస్థ ఆక్స్‌ఫామ్ భారతీయ యూనిట్ విదేశీ నిధుల క్రమబద్ధీకరణ చట్టం నిబంధనలు ఉల్లంఘించిందని కేంద్ర హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఆక్సఫామ్ ఇండియా తన విదేశాలనుంచి వచ్చిన నిధులను విభిన్న సంస్థలకు బదలాయించిందని, ఇతర ఎన్‌జిఒలకు సైతం పంపిణీచేసిందని, ఎఫ్‌సిఆర్‌ఎ కింద రిజిష్టరు అయినా కూడా ఇలాంటి బదలీఉ జరక్కూడదని ఇందుకు సంబంధించి చట్టసవరణ జరిగిందని హోంశాఖ వెల్లడిస్తోంది. ఎఫ్‌సిఆర్‌ఎ చట్టానికి 2020 సెప్టెంబరు 29న సవరణలు జరిగాయని, ఇవన్నీ అమలుకు వచ్చిన తర్వాతనే ఆక్స్‌ఫామ్ విదేశీ నిధులను పలుసంస్థలకు బదలాయించిందని హోంశాఖ అనుమానించింది. ఆక్స్‌ఫామ్‌కు వచ్చిననిధులను చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంచేసుకుని ఇతర రిజిస్టరు అయిన సంస్థలకు బదలాయించిందని, లాభదాయక సంప్రదింపుల మార్గంలో ఈ నిధుల బదలాయింపు కొనసాగిందన్నారు. ఆక్స్‌ఫామ్ ఇండియా భారత్‌లో సామాజిక కార్యకలాపాలకు రిజిస్టరు అయింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న మేధావుల కేంద్రం పోలిసీ రీసెర్చ్ సెంటర్‌కు నిధులు బదలాయించింది. తన అనుబంధ విభాగాలు, కమిషన్ ఫోరమ్‌లోపనిచేస్తున్న సభ్యుల ద్వారా పంపిణీచేసిందని అంచనా. ఆక్స్‌ఫామ్ ఇండియా టిడిఎస్ గణాంకాలు చూస్తుంటే 12,71,188 రూపాయలు సిపిఆర్‌కు 2019:20లో చెల్లించినట్లు రిటర్నుల్లో చూపించింది. ఆక్స్‌ఫామ్ ఇండియాకు రూ.1.50 కోట్ల విదేశీ నిధులు తన విదేశీ నిధుల ఖాతాకు రాబట్టింది. అయితే ఎఫ్‌సిఆర్‌ఎ ఖాతాకు రావాల్సిన నిధులు నేరుగా విదేశీ ఖాతాలో జమచేసుకుందని హోంశాఖపరిశీలనలో తేలింది.తద్వారా ఎఫ్‌సిఆర్‌ఎ నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలుస్తోంది. గతనెల 20వ తేదీ హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. మానవహక్కుల కార్యకర్త హర్ష్ మందిర్, మరో ఎన్‌జిఒ వ్యవస్థాపకుడు అమన్ బిరాదరిలపై దర్యాప్తునకు ఆదేశించింది. గత ఏడాది జనవరి 22వ తేదీ ఆక్స్‌ఫామ్ లైసెన్సును సస్పెండ్‌చేసింది. దీనితో హోంశాఖవద్ద సంస్థ రివిజన్‌పిటిషన్ దాఖలుచేసింది. చట్టాలను ఉల్లంఘించిందని మార్చి ఒకట వతేదీ ఆరునెలలపాటు సస్పెండ్‌చేసింది. విదేశీ విరాళాలు అందుకుంటున్న స్వచ్ఛంద సంస్థలన్నీ కూడా విధిగా హోంశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. ఆదివాసిలు, దళితులు, ముస్లింలు, అసంఘటిత రంగ కార్మికులు, మహిలలు, బాలికల రక్షణకోసం పనిచేస్తున్నామని, హింసలేని జీవితాలు కొనసాగించేవిధంగా కృషిచేస్తున్నట్లు ఆక్స్‌ఫామ్ ప్రకటించింది. 2018నుంచి 2022 మధ్యకాలంలో 1827 ఎన్‌జిఒల లైసెన్సులను రద్దుచేసినట్లు తేల్చింది. 2023 మార్చి 10వ తేదీన మరో 16,383 సంస్థల లైసెన్సులు రద్దుచేసింది. అంతేకాకుండా 44,549 కోట్ల విదేశీ నిధులు ఇప్పటివరకూ భారతీయ ఎన్‌జిఒలు గడచిన మూడేళ్లలోనే సాధించుకోగలిగాయి. 2019:20లో 16,306.04 కోట్లు, 2020:21లో 17,058.64 కోట్లు, 2021:22లో 22,085 కోట్లు విరాళాలు సేకరించినట్లు రాజ్యసభకు హోంశాఖ గతనెలలోనే నివేదిక ఇచ్చింది. ఆదాయపుపనన్నుశాఖ సిపిఆర్, ఆక్స్‌ఫామ్ ఇండియాలపై ఇప్పటికే సర్వేలునిర్వహించింది.




## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### లోక్‌సభ 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు

### షెడ్యూల్‌కన్నా అతి తక్కువ సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ముగిశాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో వాయిదాల పర్వం కొనసాగింది. దాంతో, ఉభయసభల్లో ఏ అంశంపైనా చర్చ జరగకుండానే రెండో విడత సమావేశాలు ముగిశాయి. షెడ్యూల్‌కన్నా తక్కువ సమయమే పని చేశాయి. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ మొత్తంగా 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు పని చేశాయని ఓ థింక్‌ట్యాంక్ సర్వే వెల్లడించింది. పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మార్చి 13న ప్రారంభమయ్యాయి. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ పరిశోధక సంస్థ ఇచ్చిన నివేదిక అంశం ఉభయసభలను కుదిపేసింది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయసభల్లో ఆందోళనలకు దిగాయి. దాంతో, సభలు స్తంభించిపోయాయి. షెడ్యూల్ ప్రకారం మలివిడత లోక్‌సభ సమావేశాలు 133 గంటలు నిర్వహించాల్సి ఉండగా, కేవలం 45 గంటలు(34.28 శాతం) మాత్రమే జరిగాయి. రాజ్యసభను 130 గంటలు నిర్వహించాల్సి ఉండగా, 31 గంటలు(24 శాతం) మాత్రమే పని చేసిందని పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ డేటా తేల్చింది. లోక్‌సభలో 4.32 గంటలు, రాజ్యసభలో 1.85 గంటలు ప్రశ్నోత్తరాల కోసం కేటాయించారు. గురువారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా బడ్జెట్ సమావేశాలు ముగిసినట్లు ప్రకటిస్తూ సభను నిరవధికంగా వాయిదా వేశారు. 14.45 గంటలపాటు సాధారణ బడ్జెట్‌పై చర్చించగా, 145మంది ఎంపీలు అందులో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై 13.44 గంటలపాటు చర్చించగా, 143మంది ఎంపీలు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులను ప్రవేశపెట్టగా.. ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఆరు బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను 12 నిమిషాల్లోనే ఆమోదిస్తారా!: ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల గురించి చాలా మాట్లాడుతుందే తప్పా. పాటించదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పార్లమెంటు హౌస్ నుంచి విజయ్ చౌక్ వరకు నిర్వహించినే తిరంగా మార్' అనంతరం మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు. బడ్జెట్ సెషన్‌ను సాఫీగా నడవనీయకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే 12 నిమిషాల్లోనే రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. పైగా ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని ఆరోపించింది అని బిజెపి ప్రభుత్వంపై ఖర్గే మండిపడ్డారు. అధికార పార్టీ ప్రతినిధులే పార్లమెంటులో గందరగోళం సృష్టించారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడేందుకు అనుమతించలేదని, తన 52యేళ్ల ప్రజాజీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదని పేర్కొన్నారు. అదానీ వ్యవహారంలో సంయుక్త పార్లమెంటరీ సంఘం విచారణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఖర్గే ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీని వెనుక ఏదో మతలబు దాగుందని, అందుకే జెపిసి విచారణకు అంగీకరించడం లేదని ఆరోపించారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ రెండో జాబితా ఖర్గే కుమారుడుసహా 42 మందికి టికెట్లు

**బెంగళూర్, ఏప్రిల్ 6:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 42మంది అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ గురువారం విడుదల చేసింది. మొదటి జాబితాలో 124 నియోజకవర్గాలకు కాంగ్రెస్ తమ అభ్యర్థులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. రెండో జాబితాలో ఇటీవలే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన నలుగురికి టికెట్లు కేటాయించింది. వారిలో ముగ్గురు బిజెపి నుంచి, ఒకరు జెడిఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారమే రెండో జాబితాను విడుదల చేయాల్సి ఉండగా, టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో ఒకరోజు ఆలస్యమైందని చెబుతున్నారు. ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య వర్గాల మధ్య పోరు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తమకు అనుకూలురైనవారికి టికెట్లు ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారు. బిజెపికి రాజీనామా చేసి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన బాబూరావు చించన్‌సూర్‌కు గురుమిత్కల్ స్థానం టికెట్ ఇచ్చారు. బేలూర్ నుంచి బి.శివరామ్‌కు, మాండ్య నుంచి రవికుమార్‌కు, ఉడుపి నుంచి ప్రసాద్‌రాజ్ కచన్‌కు, తుముకూర్ సిటీ నుంచి ఇక్బాల్ అహ్మద్‌లకు టికెట్లు కేటాయించారు. మాజీ సిఎం సిద్ధరామయ్యకు వరుణ, డికె శివకుమార్‌కు కనకపుర, మల్లికార్జునఖర్గే కుమారుడు ప్రియాంక్‌ఖర్గేకు చితాపూర్(ఎస్‌సి రిజర్వ్‌డ్) స్థానం కేటాయించారు. బిజెపికి రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరిన పుట్టన్నకు రాజాజీనగర్ టికెట్ కేటాయించారు.

# ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానంలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**పుత్తూరురూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రతి పేదవారు మెరుగైన వైద్యం కొరకు వారి ముంగిట అమలవుతున్న ఫ్యామిలీ డా. విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. పుత్తూరు మండలం తడుకు గ్రామం రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే మహోన్నత లక్ష్యంతో పేదవారికి కూడా ఆధునిక వైద్యం ఉచితంగా అందించాలని ఫ్యామిల డాక్టర్ విధానాన్ని గత అక్టోబర్ 21న ముఖ్యమంత్రిచే



104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్

ప్రారంభించబడిందని, ప్రయోగాత్మకంగా అమలు చేయబడుతున్న వైద్య సేవలు ప్రజల ముంగిటకు మన రాష్ట్ర ప్రభుత్వం 104 వాహనాల ద్వారా అందిస్తున్నదని నేడు ఫ్యామిలీ డాక్టర్ విధానం అనే మహోన్నత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా పల్నాడు జిల్లా చిలకలూరుపేట మండలం, లింగం గుంట్ల గ్రామం నుంచి పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా అమలయ్యేలా లాంఛనంగా ప్రారంభించారు. పుత్తూరు మండలం తడుకు గ్రామం నుంచి ఉప ముఖ్యమంత్రి, ఇన్‌చార్జి మంత్రి కె.నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డితో కలసి ప్రారంభించి జిల్లా ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. నారాయణస్వామి మాట్లాడుతూ డాక్టర్, నర్సులు అంటే వారు దేవుళ్లు, దేవతలతో సమానమని అన్నారు. విద్యా, వైద్యం అభివృద్ధి చేస్తే విద్య ద్వారా మెరుగైన జీవితం ఉంటుందని నమ్మిన వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలోనే ఎక్కడా లేనటువంటి ఫ్యామిలీ డాక్టర్ విధానం అనే మహోన్నత కార్యక్రమం నేడు ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా చిలకలూరుపేట మండలం, లింగం గుంట్ల గ్రామం నుంచి లాంఛనంగా ప్రారంభించబడి జిల్లాలోపూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలోనే వైద్యం అందుబాటులో ఉండేలా ప్రతి 2 వేల మందికి వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుతో ప్రజల గడప వద్దకే వైద్యం అందించేలా ఫ్యామిలీ డాక్టర్‌కాన్సెప్ట్ ద్వారా జిల్లాలోని 439 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల పరిధిలోని సచివాలయాలను కవర్ అయ్యేలా ప్రతి సచివాలయ పరిధిలో నెలకు రెండు సార్లు 104 వాహనాలు పర్యటించి వైద్య సేవలు అందిస్తున్నాయని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి, జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభిస్తూ గౌరవ ఉప ముఖ్యమంత్రి బీపీ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీహరి, డీసీహెచ్ఎస్ ప్రభావతి, తహసీల్దార్ రోశయ్య, ఎంపీడీవో ఇందిర, ఎంపీపీ మునివేలు, సర్పంచ్ వెంకటేష్, డా. హనుమంతరావు, చైతన్య, హేమభూషన్, ప్రవీణ్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములు పంచడానికి మీకేం హక్కుంది?

## - ప్రభుత్వానికి సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సూటి ప్రశ్న



శెట్టిపల్లి భూముల వద్దకు ర్యాలీగా వెలుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తిరుపతి అర్బన్,శెట్టిపల్లికి చెందిన రైతులు,నిరుపేదల యొక్క భూములను మీ అబ్బ సొత్తులా భావించి లబ్ధిదారులకు పంచడానికి మీకేం హక్కుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ సూటిగా ప్రశ్నించారు.గురువారం శెట్టిపల్లి గ్రామ పంచాయితీ భూ బాధితుల భూములను ఆయన స్వయంగా తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా భూ బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయన వెంట నడిచి సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ..రెవిన్యూ అధికారులు,పోలీసులు లబ్ధిదారులకు సహాయపడకుండా,బినామీ దారులకు వత్తాసు పలుకుతూ కోట్లాది రూపాయలు దోచుకోవడానికి పేదవాడి నోట్లో మట్టికొడుతూ,వారి రక్త మాంసాలను భక్షిస్తున్నారని ధ్వజమెత్తారు.గతంలో అప్పటి సిఎం చంద్రబాబునాయుడు ల్యాండ్ పూలింగ్ పేరుతో 500 ఎకరాలు ప్రజా అవసరాల కోసం తీసుకుని,వాటిని సక్రమంగా వినియోగించకుండా ఆయన అధికారం నుండి తప్పుకున్నారు.అప్పుడు ప్రతిపక్షనేతగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి శెట్టిపల్లికి వచ్చి తాము అధికారంలోకి రాగానే..మీ భూముల్ని మీకు అప్పగిస్తామని మాటిచ్చి, నేడు అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయినా ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మడమ తిప్పిన జగన్‌మోహన్‌రెడ్డిగా నిలిచారని మండిపడ్డారు.ఇక్కడ అధికార పార్టీ ఎమ్మెల్యేల వాటా పంపకాలలో తేడాల వల్ల నిరుపేద భూహక్కుదారులు నిలువునా మోసపోతున్నారని విమర్శించారు.పేదల భూములను ఎమ్మెల్యేలు వాటాలేసుకుని పంచుకోవడానికి అదేం వారి అబ్బ సొత్తా అంటూ నిలదీశారు.ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకుంటారని,నిర్మించుకున్న ఇళ్లకు మౌళిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.పేదల భూములను బలవంతంగా లాక్కుని వారికి న్యాయం చేయకుండా కాలయాపన చేయడం జగన్‌రెడ్డికి తగదని,తక్షణం సమస్యను పరిష్కరించి ఎవరి స్థలాల్లో వారు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయాలన్నారు. అలా జరగని పక్షంలో సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో తామే దగ్గరుండి పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని నారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు,నాయకులు మురళి,పెంచలయ్య,రాధాకృష్ణ,విశ్వనాథ్,ఎన్‌డి.రవి,కవై.రాజా,సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# తొత్తరమూడిలో భూవివాదం

## - రెండు వర్గాలు మధ్య ఘర్షణ

## - గాయాలు పాలైన వారిని కిమ్స్‌కు తరలింపు

**అయనవిల్లి, ఏప్రిల్ 06,(ప్రభాతవార్త):** అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామంలో గురువారం జరిగిన భూతగాదాలో ఇరువర్గాల మధ్య ఫ్యాక్షన్ తరహా ఘర్షణ చోటుచేసుకుంది. కౌలుదారునికి, భూయజమానికి మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. కళ్ళల్లో కారం కొట్టి కర్రలతో ఇరువర్గాలు దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో అమలాపురంలో కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దాడుల్లో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించి అయినవిల్లి ఎస్సై ఎస్.నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా బోడసుకుర్రుకు చెందిన కలిగినేడి చంద్రశేఖర్, మేకల ఈశ్వరరావుకు సంబంధించిన కొబ్బరి తోట తొత్తరమూడి గ్రామంలో ఉంది. ఈ నేపథ్యంలో వారికి సంబంధించిన భూమిలో సోమవారం పనులు చేసుకునేందుకు నిమగ్నమై ఉండగా తొత్తరమూడి గ్రామానికి చెందిన మద్దాల సుబ్బారావు తన అనుచరులతో వారిపై దౌర్జన్యానికి దిగడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. ఈ దశలోనే సుబ్బారావు అనుచరులు మరో వర్గంపై మారణాయుధాలతో దాడి చేయడంతో ఆరుగిరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇరువురు బోడసుకుర్రుకు చెందిన వారు కాగా మరో నలుగురు కాకినాడకు చెందిన వారని తెలిపారు. గాయాలపాలైన ఆరుగురిలో ఇరువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలిపారు.



# దళిత యువకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి అంబేద్కర్‌ను అవమానించిన దోషులను శిక్షించాలి

## దళిత ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

**అమలాపురం రూరల్, ఏప్రిల్ 06, (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం, గోపాలపురం ప్రైవేట్ కాఫీ హోటల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రం ఉన్న పేపర్ ప్లేట్లను టిఫిన్ తినే



ఎంగిలి ప్లేట్లుగా ఉపయోగించిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. అంబేద్కర్ చిత్రంతో ఉన్న ప్లేట్లు ఎందుకు ఉపయోగిస్తున్నారని హోటల్ దగ్గరికి వెళ్లి ప్రశ్నించినందుకు దళిత యువకులపై దేశద్రోహం నేరం కింద పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ చిత్రంతో ఉన్న పేపర్ ప్లేట్లను ఉపయోగించిన హోటల్ యాజమాన్యాన్ని గాని, ప్లేట్లు తయారు చేసిన వారిని గాని అరెస్టు చేయకుండా ప్రశ్నించిన దళిత యువకులపై కేసులు నమోదు చేయడంపై బాధితులు రాష్ట్ర ఎస్సీ కమీషన్‌ను ఆశ్రయించారు. దాంతో విచారణ అధికారిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ హర్షవర్ధన్ గురువారం అమలాపురం సోషల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయంలో విచారణ చేపట్టారు. 18 మంది బాధితులను, పేపర్ ప్లేట్లు ఉపయోగించిన హోటల్ యజమానిని విచారించి వారి నుండి స్టేట్మెంట్ తీసుకున్నారు. విచారణ జరుగుతున్న ప్రాంతానికి దళిత ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రంతో ఉన్న పేపర్ ప్లేట్లు ఉపయోగించిన, తయారు చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నించిన దళిత యువకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సోషల్ వెల్ఫేర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం హర్షవర్ధన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు మాట్లాడారు. గోపాలపురం సంఘటనలో బాధితులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన దోషులపై కేసు నమోదు చేయకుండా ప్రశ్నించిన వారిపై దేశద్రోహం లాంటి కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఘాటుగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులను అణచివేసే కుట్ర చేస్తుందని, దానికి ఉదాహరణ గోపాలపురం లాంటి ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గోపాలపురం దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో న్యాయం జరిగే వరకూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు రేవు తిరుపతిరావు, బొంతు రమణ, గెల్లా రాజేంద్ర, కోనాల అంబేద్కర్, గెడ్డం శ్రీనివాస్, నల్లమిల్లి ఉప సర్పంచ విప్పర్తి రమణ,గెద్దాడ బుద్ధరాజ్, మెండి డేవిడ్ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే అదనపు జిఎంగా బాధ్యతలు చేపట్టిన ధనుంజయులు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా ఆర్.ధనుంజయులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి మెట్రో రైల్వే జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పై వెళ్లడంతో, ఆయన స్థానంలో 1988వ బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ ఐఆర్‌టిఎస్ అధికారి ధనుంజయులను నియమిస్తూ రైల్వే శాఖ పంపిన ప్రతిపాదనను రాష్ట్రపత్రి ద్రౌపది ముర్మ ఆమోదించడంతో, ఈ మేరకు రైల్వే శాఖ ధనుంజయులును దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. 1988వ బ్యాచ్‌కు చెందిన డైరెక్టర్ భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీసెస్ అధికారి అయిన ఆయన, నాటి ఉమ్మడి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని హుబ్లీ డివిజన్ వాస్కోడి గామా ఏరియా అధికారిగా బాధ్యతలు చేపట్టిన తన ప్రస్థానాన్ని ప్రారంభించి తొలి పోస్టింగ్‌లోనే సమర్థవంతంగా విధులు నిర్వరిస్తూ పై అధికారుల ప్రశంసలు పొందారు. హైదరాబాద్, విజయవాడ రైల్వే డివిజన్‌లలో రైల్వేలో అత్యంత కీలకమైన రైళ్ల నిర్వమణ, సరుకు రవాణా, వాణిజ్య, భద్రత విభాగాలలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి సేవలందించారు. దక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యదర్శిగా, విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయతలపెట్టిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఓఎస్‌డిగా, విజయవాడ డిఆర్‌ఎంగా, కంటైనర్ కార్పోరేనస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా, ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా, పని చేస్తూ తన ప్రతిభా సామర్థ్యాలతో గత ఆర్థిక సంవత్సరంలో 131.854 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.13039.25 కోట్లు రూపాయల ఆదాయాన్ని గణనీయంగా పెంచి దక్షిణ మధ్య రైల్వే గతంలో ఎన్నడూ లేనివిధంగా సరికొత్త రికార్డును నెలకొల్పారు.

# నేడు స్వామి అమ్మవార్ల కృష్ణానదీ విహారం

## - మల్లేశ్వర స్వామివార్ల ఆలయాభివృద్ధికి విరాళం - వెల్లివిరిసిన భక్తితో పౌర్ణమి గిరి ప్రదక్షిణలు

## - స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో ద్వాదశ ప్రదక్షిణలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 6, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో గురువారం ప్రదోష కాలంలో పంచహారతుల సేవ అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిధ్యముల నడుమ 1.పంచమహా వాధ్యము, 2.వేదపఠనము 3.రుద్రసూక్తము, 4. స్తోత్ర పఠనం, 5.భేరి, 6.కాహలకము (కొమ్ముబూర), 7.కాంస్యనాదం, 8.వీణానాదం,



శ్రీ స్వామి అమ్మవార్లు తెప్పపై నదీవిహార విశేషాలు తెలుపుతున్న ఆలయ చైర్మన్, ఈవో, శ్రీ స్థానాచార్యులు, పాలక మండలి సభ్యులు

9.మురళీనాదం, 10.గానము, 11.నృత్యం, 12 మౌనం ద్వాదశ అంశములలో ఒక్కో అంశముతో ఒక్కో ప్రదక్షిణ చొప్పున ద్వాదశ ప్రదక్షిణలు స్వామి అమ్మవార్ల నామస్మరణతో అత్యంత వైభవంగా నిర్వహించడమైనది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు అద్దాల మండపములో పవళింపసేవ నిర్వహించడమైనది. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ, చింతా సింహాచలం, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాదశర్మ, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, అర్చకులు మరియు ఇతర సిబ్బందితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**- వెల్లివిరిసిన భక్తితో పౌర్ణమి గిరి ప్రదక్షిణలు, శుక్రవారం శ్రీ స్వామి అమ్మవార్ల నదీ విహారం :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, జమ్మిదొడ్డి మీటింగ్ హాలు నందు శుక్రవారం తెప్పపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్ల విహార విశేషములను గురించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు కేసరి నాగమణి, చింతా సింహాచలం, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఏఈవో ఎన్.రమేష్ పాల్గొన్నారు. ఆ క్రమంలో చైర్మన్ కర్నాటి రాబాబు మాట్లాడుతూ చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు సాయంత్రం వివిద వాహనాలపై నగర వీధుల్లో నగరోత్సవం చేసిన స్వామి అమ్మవార్లు ఉత్తరాయణ పుణ్య కాలం, కృష్ణానదిపై తెప్పపై విహారం చేయనున్నారు. ఈ శ్రీ స్వామి అమ్మవార్ల విహారమునకు భక్తకోటి ఎల్లరూ వచ్చి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. అనంతరం ఆలయ ఈవో మాట్లాడుతూ గురువారం 3వ పౌర్ణమి గిరి ప్రదక్షిణ దిగ్విజయం జరుగుటకు సహకరించిన అధికారులు, సిబ్బంది, మీడియా వారికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావు దంపతులు రాగా, వారికి దర్శనానంతరం, ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.

**- శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయాభివృద్ధికి విరాళం :**

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మల్లేశ్వర స్వామివార్ల ఆలయం అభివృద్ధి పనులు చేపడుతున్నందున ఆలయా అభివృద్ధి పనులు నిమిత్తం విజయవాడ, కానూరు, తులసీనగర్, వసంత గోపాల్ అపార్ట్‌మెంట్‌కు చెందిన పావులూరి ముక్తేశ్వరరావు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు.


# సలేశ్వరం యాత్ర మరో మూడు రోజులు పెంచాలని భక్తుల డిమాండ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** తెలంగాణ అమర్‌నాథ్ యాత్రగా పిలువబడే సలేశ్వరంలో కొలువైన లింగమయ్యపై నిర్వాహకులకు వివక్ష ఎందుకని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామానికి చెందిన గొడుగు చంద్రయ్య (55) గుండె పోటుతో మృతి చెందాడు. గురువారం ఉదయం దర్శనానికి లోయలో వెళ్తుండగా రాయి మీద పడి గాయమై చనిపోవడం పట్ల నిర్వాహకులు సరైన ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సలేశ్వరం యాత్ర భక్తుల మనోభావాలతో, ప్రాణాలతో ఆడుకోవడం సరికాదని సలేశ్వరం యాత్రికులు ధ్వజమెత్తారు. సలేశ్వరం యాత్ర లింగమయ్య దర్శనానికి వెళ్లే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్వాహకులు విఫలమయ్యారనే అనుమానం వ్యక్తమవుతుంది. సలేశ్వరానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సలేశ్వరం యాత్ర వారం రోజులు పెట్టాలని సూచించారు. విషయంపై ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమీక్షలో కూడా ప్రస్తావించినట్లు సమాచారం. 4 గంటల పాటు ఏక తాటిగా నడవలేని భక్తులకు వైద్య సిబ్బంది పరీక్షలు చేసి భక్తులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించిన ఆరోగ్య శాఖ ఆ ప్రయత్నం చేసినట్లు కనిపించడం లేదన్నారు. సలేశ్వరం వచ్చే భక్తుల సౌకర్యార్థం మూడు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముగ్గురు భక్తులు చనిపోవడం చాలా బాధకరమన్నారు. తెలంగాణ అమర్‌నాథ్ యాత్రలో పిలువబడే సలేశ్వరంలో కొలువైన లింగమయ్యపై వివక్ష ఎందుకని భక్తులు పేర్కొంటున్నారు.

# ఎపిసిపిడిసిఎల్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్కం అధ్యక్షునిగా దాసుబాబు

**గుంటూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎపిసిపిడిసిఎల్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్కం ప్రెసిడెంట్‌గా పల్లపాటి దాసుబాబు ఎన్నికయ్యారు. సెక్రటరీగా మల్లెల



వసంతరావు ఎంపికయ్యారు. తాజాగా విజయవాడలో జరిగిన ఎస్సీ,ఎస్టీ జనరల్‌బాడీ సమావేశంలోఈ నియామకం జరిగింది. ఈసందర్భంగా గుంటూరు విద్యుత్ భవన్‌లో విధులు నిర్వహిస్తున్న అధ్యక్షుడు పి.దాసుబాబును గుంటూరుజిల్లా విద్యుత్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.రామిరెడ్డి, పలువురు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, వైఎస్సార్ యూనియన్ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.. కార్యక్రమంలో ఎఒ పి.వెంకటేశ్వర్లు, విజయభాస్కర్ ఆలీ, కె.సారధి,రాయపాటి సీతారామయ్య తదితరులు దాసుబాబును అభినందించారు.

# ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

## - దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

## - రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



సభలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపుసురేష్

**యర్రగొండపాలెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల గుండెతడి తెలిసిన వ్యక్తి కావడం వలన వారి ఆరోగ్యంపట్ల ఎనలేని శ్రద్ధచూపుతున్నారని దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికి మంచి వైద్యం అందే కార్యక్రమాన్ని చేపడుతున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం య ర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి గ్రామంలో ఫ్యామిలీడాక్టర్ ప్రోగ్రాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ చికిత్స కంటే నివారణ చాలా గొప్పదన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని ప్రజలందరికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కూలి పనులు చేసుకుని జీవనం సాగించే పేదలు జబ్బునపడితే అది ముదిరి చావుబతుకులతో కార్పోరేట్ వైద్యశాలల్లో చేరుతున్నారని లక్షల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికి ఆ జబ్బు నయంకాకపోవడంతో పాటు ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యులు అనేక మంది ఉన్నారని ఆయన అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ వైద్యశాలలపట్ల నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులు ఉండేందుకు సరయిన వసతులు ఉండేవికాదని, రోగులను పరీక్షించేందుకు డాక్టర్లు,సిబ్బంది ఉండేవారం కాదని కనీసం మందులు దొరకకుండా కష్టంగా ఉండేదని ఆయన అన్నారు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాంటే ఆందోళన చెందేవారని, ఖరీదైన వైద్యశాలలకు వెళ్లేందుకు డబ్బులు లేక తమకు వచ్చిన రోగాలను ఎవరికి చెప్పకుండా మంచంలో పడి మృతి చెందేవారని ఆయన అన్నారు. అటువంటి పరిస్థితులు తలెత్తకుండ ఉండేందుకు జగన్‌మోహన్‌రెడ్డి పేదింటి పెద్దకుమారుడై అన్నీ తానైచూసుకుంటూ ఆరోగ్యపట్ల శ్రద్ద వహించే విధంగా చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. ప్రతి మండలానికి కనీసం రెండు పీహెచ్‌సీలో ఇద్దరేసి డాక్టర్లు ఒక 104 వాహనంతో అనుసంధానం చేస్తారని, పీహెచ్‌సీలో ఒక డాక్టర్ ఉంటే మరొక డాక్టర్ తనకు కేటాయించిన గ్రామాలలోని విలేజ్ హెల్త్‌క్లినిక్, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యం అందిస్తారని ఆయన అన్నారు. అనంతరం 104వాహనాన్ని మంత్రి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.రవీంద్రరెడ్డి, యంపిడివో యం.రంగసుబ్బరాయుడు, డాక్టర్లు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాహుల్, డాక్టర్ చంద్రశేఖర్, మార్కెట్‌య్యాడ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, గుర్రపుశాల సర్పంచ్ వాడాల పద్మవీరయ్య,వైఎస్ఆర్ నాయకులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల అపరిశుభ్రతతో దోమల దండయాత్ర

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ప్రకాశం జిల్లా స్థానిక కంభంలో చూసినట్లయితే దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పారిశుధ్యలోపం లేక అధికారుల నిర్లక్ష్యం అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. విష జ్వరాలు భారిన పడుతున్న చిన్నారులను చూసి తమ తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దోమల బెడత ఎక్కువగా ఉన్నప్పటికి సంబంధిత అధికారులు చూసిచూడనట్లు పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నారు డ్రైనేజీలను చూసినట్లయిత్తే అవి పూర్తి స్థాయిలో చెత్తతో నిండుగా దర్శనమిస్తున్నాయి. అయినప్పటికి పంచాయతీ అధికారులలో ఎలాంటి మార్పు రాకపోవడం శోచనీయం. కంప్యూటర్ కాలంలో దోమల బెడత నుంచి తాము తప్పించుకోలేకపోతున్నాంటూ స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీలు అపరిశుభ్రంగా ఉండడమే దీనికి ప్రధాన కారణం, డ్రైనేజీలను శుభ్రపరిచి వాటి మీద బ్లీచింగ్ ఫౌడర్ చల్లినట్లయితే దోమల వ్యాప్తిని నివారించవచ్చని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. అధికారులకు ఎన్నో మార్లు ఫోన్ల ద్వారా విన్నవించుకున్న ఈ రోజు వరకు ఏ అధికారి కూడా స్పందించకపోవడం చాలా బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. కంభం గ్రామ పంచాయతీ ఆఫీసు సమస్యలతో అర్జీలు తీసుకొని సమస్యను పరిష్కరించమని తిరిగినా కార్యాలయంలో ఏ అధికారి లేకపోవడం చాలా బాధాకరం. రడ్రైనేజీ కాలువ లను మరమ్మత్తు చేయకుండా రోడ్లపైకి నీళ్లు వచ్చి నిలబడటం ద్విచక్ర వాహనాలు, ప్రజలు వాటి పై నుంచి నడిచి ఆ దుర్వాసన దట్టుకోలేక వాంతులు చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. శీలం వీధిలోని కాలువ గట్టు పక్కన గుడి కూత వేటుదూరంలోనే డ్రైనేఈ సమస్య ఏర్పడటం భక్తులు అటు ఇటు తిరుగుతూ ఎంతో బాదను ఆ దుర్వాసన తట్టుకోలేక ఎంతో బాదను వ్యక్తం చేస్తున్నారు. శీలం వీధిలో కాలువ గట్టు దగ్గర ఒక పార్టీ నాయకుడు ఎన్నో మార్లు స్పందనలో అర్జీలు ఇచ్చిన ఈ రోజు వరకు ఏ అధికారి కూడా ఆ ఇంటి



దగ్గరికి రాకపోవడం ఎంతో బాధిసుత వదని ఆ నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో మార్లు కంభం పంచాయతీ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఈ సమస్య పట్టించుకోకపోవడం దారుణమని కంభం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఈ మధ్య కాలంలో బ్లీచింగ్ చల్లకపోవడం కాలువలపై మందులు చల్లకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

# 'దసరా' విజయం ప్రేక్షకులందరిదీ'

నాని హీరోగా నటించిన తాజా చిత్రం దసరా. మార్చి 30న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుద లైంది.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈచిత్రంలో కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోంది. ఈసందర్భంగా కరీంనగర్‌లో దసరా బ్లాక్‌బస్టర్ ధావత్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు బిఎండబ్ల్యు కారును నిర్మాత సుధాకర్ చెరుకూరి




బహూకరించారు. దసరా యూనిట్ సభ్యులందరికీ 10 గ్రాముల బంగారు కాయిన్స్‌ను కానుకగా ఇచ్చారు. హీరో నాని మాట్లాడుతూ, దసరా సినిమాను బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని అన్నారు. థియేటర్లలో ఎంత పెద్దగా సెలబ్రేట్ చేసుకుంటున్నారో మేం చూశామని, మా కడుపు నిండిపోయిందన్నారు.. ఈ చిత్రం గెలుపు యూనిట్‌తోపాటు ప్రేక్షకులందరిదీ అన్నారు. ప్రేక్షకులకు మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, దీక్షిత్ శెట్టి తదితరులు మాట్లాడారు.

# విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిళ చిత్రం విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధంగా ఉంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత ఎలైడ్ కుమార్‌తో పాటు దర్శకుడు వెట్రిమారన్‌ను కలిసి తెలిపారు. గురువారం మేకర్స్ ఈసినిమా టైటిల్‌తోపాటు విడుదల తేదీని ప్రకటించారు.. తెలుగులో విడుతలై



పార్ట్1 పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఏప్రిల్ 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.. వెట్రి మారన్ రచన, దర్శకత్వం వహించిన చిత్రం విడుతలై పార్ట్1. ఈచిత్రం ఒక తీవ్రమైన క్రైమ్ ప్రొసీజర్ థ్రిల్లర్ అన్నారు. ఇది తిరుగుబాటు నాయకుడైన పెరుమాళ్, ఆపరేషన్ ఘోస్ట్ హంట్ కింద అతన్ని పట్టుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్న పోలీసు అధికారులు చుట్టూ తిరుగుతుంది.. సూరి కుమారేశన్ పాత్రను పోషిస్తున్నారు. గౌతమ్ మీనన్, రాజీవన్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 31న విడుదలై ప్రశంసలు అందుకుంది. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 15న గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోరాబోతున్న చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో..చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు.. తాజాగా ప్రిన్స్ హెన్రీ సంగీతం అందించిన



చిత్రం నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను నటుడు ప్రియదర్శిచే విడుదల చేశారు.. కథా నేపథ్యాన్ని బట్టి 80ల్లో నాటి రెట్రోమ్యూజిక్‌ను గుర్తుచేసేలా కంపోజింగ్, ట్యూన్ కన్పిస్తున్నాయి.. ప్రియదర్శి మాట్లాడుతూ, పాట చాలా బాగుందన్నారు. మంచి టీం దొరికిందన్నారు.. ఇలాంటి కథలు ఎంచుకున్నందుకు చైతన్యకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ఈచిత్రంమంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావు, సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, శ్రీనివాస్ మౌళి, నిర్మాత యష్ గంగినేని, దర్శకుడు చెందు ముద్దు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోందని మేకర్స్ తెలిపారు.



# ఛాలెంజింగ్ రోల్ చేశా

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం ఏప్రిల్7న (శుక్రవారం) విడుదల అవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో కథానాయికల్లో ఒకరైన మేఘా ఆకాష్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం.

**ఈచిత్రంలోకి ఎలా వచ్చారు?**
సుధీర్‌వర్మగారు ఈకథ చెప్పారు. కథ చాలా బాగుంది.. అయితే ఇందులో నాది సవాల్‌తో కూడిన పాత్ర..ఇది నాకు డిఫరెంట్ రోల్.. ఇలాంటి పాత్ర ఇది వరకుచేయలేదు. ఈ ఛాలెంజ్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఒక రెండు రోజులు తర్వాత ఓకే చెప్పాను..

**మీ పాత్రలో ఉన్న ఛాలెంజ్ ఏంటి?**
ఇందులో నాది చాలా ఆసక్తికరమైన పాత్ర. కామెడీ, ఇంటెన్స్, ఇలా అన్ని వేరియేషన్స్ ఉన్న పాత్ర.. ఇందులో కొన్ని సీన్లు ఉన్నాయి.. అలాంటి సీన్లు నాకు కొత్త.. అది సవాల్‌గా అన్పించింది.. ఈ కథలో నాది కీలకమైన పాత్రే. జర్నీ చాలా సరదాగా సాగింది.

**రవితేజగో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారు పెద్దస్టార్. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సెట్‌లోనాకు ఏదైనా సీన్ కష్టం అన్పిస్తే.. నాకు వచ్చే వరకుఎదురుచూస్తారు. డైలాగులు ప్రాక్టీసు చేయిస్తారు. బ్రేక్‌లో అయన చెప్పే మాటలు చాలా సెన్సిబుల్‌గా ఉంటాయి.. రవితేజగారి నుంచి చాలా విషయాలునేర్చుకున్నాను. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్‌ఎక్స్‌పీరియన్స్.

**ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
కథ అంతా చాలా కొత్తగా అన్పించింది.. స్టోరీలైన్ చాలా నచ్చింది.. చాలా డిఫరెంట్‌గా ఉంది.. ఓ పెద్ద హీరో ఈ కథను చేయటం సర్‌ప్రైజ్‌గా అన్పించింది.

**రావణాసుర గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే?**
టైటిల్‌లో 'హీరోయిన్స్ డునాట్ ఎగ్జిస్ట్' అన్నారు కదా.. అదే ఇందులో చాలా ముఖ్యమైన పాయింట్

**రావణాసుర నుంచి ప్రేక్షకులు ఏం ఆశించవచ్చు?**
ఈచిత్రంలో చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.. ప్రతి మలుపులో ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది.. ప్రేక్షకులందరూ కచ్చితంగా థ్రిల్ ఫీలవుతారు.

**ఈచిత్రంలో ఫరియా, పూజిత, అను కూడ ఉన్నారు కదా.. వారితో మీ కాంబినేషన్ ఎలా ఉంటుంది?**
నాకు ఫరియా, పూజితో కాంబినేషన్ సీన్లు ఉన్నాయి.

**సుధీర్‌వర్మతో పనిచేయటం ఎలా అన్పించింది?**
సుధీర్‌వర్మగారు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. తనకేం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. అయనకి ఓపిక, సహనం ఎక్కువ. మొదటిరోజు రవితేజగారితో షూట్ చేస్తున్నపుడు నాకు డైలాగులు సరిగ్గా రాలేదు.సుధీర్‌వర్మగారు నా దగ్గరికి వచ్చి కావాల్సినంత సమయం ఇచ్చి రిలాక్స్ అవ్వమని చెప్పారు.. కాసేపటికి కుదురుకుని మళ్లీ నేర్చుకున్నాను. ఒక యాక్టర్‌కి చాలా కంఫర్ట్ జోన్ ఇస్తారాయన.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
విజయ్ అంటోనీగారితో ఒక సినిమా ఉంది. అలాగే మా అమ్మగారి సమర్పణలో కూడ ఒక సినిమా చేస్తున్నా.. తెలుగులోకొన్ని కథలు వింటున్నా.

# కుమార్ కాసారంపై ప్రశంసల జల్లు



నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన కుమార్ కాసారంకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే మక్కువ. బిటెక్ పూర్తి చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ షార్ట్ ఫిల్ముల్లో యాక్ట్ చేయటం మొదలుపెట్టారు. అయినప్పటికీ సినిమాలపై అతని ప్రేమ ఎపుడూ తగ్గలేదు. సినిమా పరిశ్రమలో వృత్తిని కొనసాగించటానికి తన ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టారు.. మజిలీ, ఓ బేబీ, సర్‌అండ్ కొండ వంటి సినిమాల్లో యాక్టర్‌గా నిడివి తక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నారు. మీటర్ మూవీ దర్శకుడు రమేష్ యూట్యూబ్‌లో కుమార్ కాసారం షార్ట్‌ఫిల్మ్‌ను చూసి ఇంప్రెస్ అయి మీటర్ మూవీలో మంచి పాత్ర లభించింది. అంతేకాదు హీరో కిరణ్ అబ్బవరం మీర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వీరిద్దరి షార్ట్‌ఫిల్మ్ జర్నీని గుర్తుచూస్తే, కుమార్ కాసారం ప్రతిభ, కృషిని అందరి ముందు అభినందించటంతో కిరణ్ అబ్బవరం మీద ప్రేక్షకులకు అభిమానం మరింత రెట్టింపైంది. ఇదిలా ఉండగా కుమార్ కాసారం ఇప్పటికే ఓపెద్ద బ్యానర్‌లో హీరోగా ఓచిత్రాన్ని పూర్తిచేశారు.

మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం ఏప్రిల్7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మిత అభిషేక్ నామా ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



**రావణాసుర కర్త, కర్మ, క్రియ మీరే అని అందరూ చెబుతున్నారు?**
లేదండీ.. అంతా హీరో రవితేజగారిది.. ఆయనే కథని ఫైనల్ చేసి నన్ను పిలిచి సినిమా చేయమని చెప్పారు.. రవితేజగారు కూడ ఇందులో ఒక నిర్మాత.

# 'రావణాసుర'లో రవితేజను చూసి ప్రేక్షకులు షాక్ అవుతారు

**శ్రీకాంత్ ఈ కథ మీకు చెబుతన్నపుడు మీకు ఎక్సయిటింగ్‌గాఅన్పించిన అంశాలు ఏంటి?**
ఇంతవరకూ రవితేజగారు ఇలాంటి సినిమా చేయలేదు.. ఈసినిమా చూసిన తర్వాత రవితేజగారు ఇలా కూడ చేయగలుగుతారా;? అని ప్రేక్షకులు షాక్ అవుతారు.. కొత్త కాన్సెప్ట్. ఇది వర్క్ అవుట్ అయితే హీరోలు ఇలాంటి మరిన్ని కథలు ప్రయత్నిస్తారు.

**ఒకపుడు చిన్న సినిమాలు సొంతగా చేసు కునేవారు. ఇపుడు పెద్దసినిమాలు కూడ సొంతగావిడుదల చేసుకునే పరిస్థితి రావటానికి కారణం?**
అది నిర్మాత బట్టి ఆధారపడి ఉంటుంది.. ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా, మనమే సొంతగా విడుదల చేస్తామనిముందే అనుకున్నాం.. లాభమైనా నష్టమైనా మనం బలంగా నమ్మిన కంటెంట్‌ను మనమే విడుదల చేద్దామని భావించాం.

**మరి ఇందులో రిస్క్ ఉంటుందా?**
ఒక కథ నచ్చి, దానిపై నమ్మకంతోనే డబ్బుపెట్టాం.. నమ్మకం ఉన్నపుడు వేరేవాళ్లకి ఇవ్వటం ఎందుకు? మేం నమ్మిన సినిమా మేమే విడుద లచేస్తున్నాం.. కథ విన్నపుడు నుంచే రావణాసురపై నమ్మకంగా ఉన్నాం.

**రవితేజకు ఈ మూవీ ఎలా ఉండబోతుంది?**
ప్రేక్షకులు థ్రిల్ అయిపోయి షాక్‌లో ఉంటారు. రవితేజగారిని ఇంతక కొత్త కోణంలో చూసే సరికి అదిరిపోయింది కదా అనే ఫ్యాక్టర్ వస్తుంది.. ఇంటర్వెల్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.. ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**సుశాంత్ పాత్ర గురించి?**
ఒక ఇన్నొసెంట్ ఫేస్‌తో ఫ్రెష్‌గా ఉండాలని సుశాంత్‌ను అనుకున్నాం.. ఇందులో ఆయన చాలా కొత్తగా కన్పిస్తారు.

**అభిషేక్ పిక్చర్స్ సినిమాలు పాన్‌ఇండియా రిలీజ్ అవుతుంటాయి కదా.. రావణాసుర ఎందుకు చేయలేదు?**
ఇక్కడ విడుదలైన తర్వాత ఇదే సబ్జెక్టుతో పాన్‌ఇండియా ప్లాన్ చేయాలనే ఆలోచన ఉంది.

**మీరు సుధీర్ వర్మగారు చేసిన కేశవ ఓకే అన్పించింది.. మరి రావణాసుర ఎలా ఉంటుంది?**
నిర్మాతగా నాకు కేశవ కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యింది.. అయితే బ్లాక్‌బస్టర్ మిస్ అయ్యింది. రావణాసురతో బ్లాక్‌బస్టర్ వంద శాతం కొడతాం.


**రావణాసురకు సీక్వెల్ ఉంటుందా?**
ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తే సీక్వెల్ చేస్తాం. రావణాసుర కథకి ఆ అవకాశం ఉంది.

**'ప్రేమవిమానం' ఎంతవరకు వచ్చింది?**
పూర్తయింది.. నెక్స్ట్‌మంత్ విడుదల చేస్తున్నాం.

**డెవిల్ ఎపుడు?**
క్లైమాక్స్ నడుస్తుంది.. రెండు మూడు నెలల్లో విడుదల చేస్తాం.. డెవిల్ 2కూడ ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
2024లో దాదాపు ఏడు సినిమాలు లాంచ్ చేస్తాం.

# హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే



ఇండియన్ టాప్‌స్టార్ ప్రభాస్, కృతిసనన్ జోడీగా నటించిన సినిమా ఆదిపురుష్... ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందించారు. ప్రభాస్ రాముడిగా కన్పించనున్నారు.. ఈచిత్రం లో హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే నటించారు.. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవదత్త హనుమాన్ గెటప్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేశారు. దీంతోపాటు రిలీజ్ చేసిన ఓ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్ అద్భుతంగా ఉన్నా యి.. ఈ పాటన చూస్తే బ్యాగ్రౌండ్‌న అదిరి పోతుందని ముందు అన్పి స్తోంది. హనుమంతుడు అంటే బలం, విధే యత మూర్తీభరించిన యోధుడు.. ఆ విషయమై హైలెట్ అయ్యేలా అదిపురుష్ మేకర్స్ శ్రీ భజరంగ భళీ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. త్వరలో ప్రమోషన్స్‌ను మరింత వేగంగా స్టార్ట్ చేయనున్నారు. ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 9న కీరవాణి, చంద్రబోస్‌లకు సత్కారం

ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు ఆస్కార్ అందుకున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీతరచయిత చంద్రబోస్‌లను ఈనెల 9న హైదరాబాద్ శిల్పకళావేదికలో సన్మానం జరుగుతుందని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలిపింది.. కార్యక్రమంలో సినీ పరిశ్రమకు సంబధించిన నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మేరకు గౌరవ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.




# నేషనల్ థ్రిల్లర్ మూవీ 'స్పై'



కార్తికేయ2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నిఖిల్ తన తర్వాతి పాన్‌ఇండియన్ మూవీ 'స్పై'తో రాబోతున్నారు.. పాపులర్ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీఎత్తున నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ రైట్స్‌ను అమెజాన్, స్టార్ నెట్‌వర్క్ కలిసి సొంతం చేసుకున్నాయి.. ఈచిత్రంలో నిఖిల్ సరసన ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఆర్యన్ రాజేష్ కంబ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందించారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

# లక్నోకు నాపై ఎంతోనమ్మకం.. ఎంతోకొంత ఇచ్చేయాలి.. మార్క్‌వుడ్



**ముంబయి:** ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ ఐపిఎల్ కొత్తసీజన్‌లో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 8వికెట్లు తీసాడు. ఢిల్లీకేపిటల్స్‌తోమ ఆ్యచ్‌లో 14పరుగులకే 5వికెట్లుతీసి సత్తాచూపించాడు. ఇక సిఎస్కేతో మ్యాచ్‌లో లక్నో ఓడిపోయినప్పటికీ మార్క్‌వుడ్ విఫలం కాలేదు. సిఎస్కేమ్యాచ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈసారి పర్పుల్ క్యాప్‌రేసులో తానున్నట్లు స్పష్టంచేసాడు. మార్క్‌వుడ్ అడుగు ఐపిఎల్‌లో నాలుగేళ్లక్రితమే వేసాడు. అప్పట్లో సిఎస్కేతరపున ఒకే ఒక్కమ్యాచ్ ఆడిన మార్క్‌వుడ్ నాలుగు ఓవర్లువేసి 49 పరుగులిచ్చి ఒక్కవికెట్‌కూడా తీయలేదు. తర్వాత ఐపిఎల్‌లో రాలేదు. 2022లో లక్నో సూపర్‌జెయింట్‌స రూ.7.5 కోట్లకు కొనుగోలుచేసింది. మోచేతి గాయంతో గత ఏడాది సీజన్‌కు దూరం అయిన మార్క్‌వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా దూరం కావాల్సి వచ్చింది. ఈ ఏడాది మినీ వేలానికి ముందు మార్క్‌వుడ్‌ను లక్నో రిటైన్‌చేసుకుంది. శుక్రవారం ఆరెంజ్ ఆర్మీతో మ్యాచ్‌కు సిద్ధం అవుతున్నాడు. లక్నో నాకు బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతేడాది ఒక్క మ్యాచ్ ఆడకపోయినా లక్నోజట్టు నాపై నమ్మకంతో రిటైన్‌చేసుకుంది. అందుకే వారినమ్మకాన్ని తిరిగి ఇచ్చేయాల్సిన బాధ్యత ఉంది. ఈసారిజట్టులో ఆటను ఎంతోప్రేమిస్తున్నా. కెప్టెన్‌రాహుల్‌నాకు మంచి మద్దతిస్తున్నాడు. జట్టుమేనేజ్‌మెంట్‌కూడా నారోల్ విషయంలో క్లియర్‌గా ఉంది. వారు నానుంచి ఏది ఆశిస్తున్నారో అది ఇచ్చేస్తా అని చెప్పాడు.

# మార్‌క్రమ్‌రాకతో ఆరెంజ్ ఆర్మీకి పెరిగిన ధీమా

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్ శుక్రవారం రెండోమ్యాచ్ లక్నోసూపర్‌ఝెయింట్స్‌తో తలపడుతోంది. నెదర్లాండ్స్‌తో వన్డేసిరీస్‌కారణంగా దక్షిణాఫ్రికా క్రికెటర్ ఐడెన్ మర్‌క్రమ్ తొలిమ్యాచ్‌లో లేడు. దీనితో భువనేశ్వర్‌కుమార్ కెప్టెన్సీ నిర్వహించాడు. 72 పరుగుల భారీ తేడాతో ఓడింది. కానీ రెండోమ్యాచ్‌కు కెప్టెన్ మార్‌క్రమ్‌తోపాటు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్ సన్‌రైజర్స్ జట్టులోచేరారు. దీంతో ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా మారింది. 2021 సీజన్‌లో చివరిస్థానంలోనిలిచిన సన్‌రైజర్స్ గత సీజన్‌లో పదిజట్లు ఆడగా ఎనిమిదోస్థానంలో నిలిచింది. దీనితో జట్టులో చాలా మార్పులుచేసిన యాజమాన్యం దక్షిణాఫ్రికా స్టార్‌మర్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. బ్రియాన్‌లారా శిక్షణలో ఆజట్టు ఈసారి మెరుగైన ఫలితాలు ఆశిస్తోంది. లక్నోతో మ్యాచ్‌లో ఫరూకీ స్థానంలో జాన్సెన్‌ను ఆడించాలనిచూస్తోంది. రాయల్స్‌తోమ్యాచ్‌లో స్పిన్నర్లు ఆదిల్‌రషీద్, వాసింగ్టన్‌సుందర్‌లు కూడా ఆకట్టుకోలేకపోయారు. ఇక బ్యాటింగ్‌లో మయాంక్ అగర్వాల్‌పర్వాలేదనిపించగా అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠిలు విఫలం అయ్యారు. జట్టులో గ్లెన్‌ఫిలిప్స్, హ్యారీబ్రూక్‌లాంటి ప్రతిభావంతులున్నారు. మార్‌క్రమ్ అద్భుత ఫామ్‌లోఉన్నాడు. రాణిస్తే ఇక ఆరెంజ్ ఆర్మీకి తిరుగే ఉండదు.



గురువారం హైదరాబాద్‌లో ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్‌ను అభినందిస్తున్న సిఎస్, డిజిపి

# ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌ను అభినందించిన సిఎస్, డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ షిప్ 50కిలోల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించిన నిఖత్ జరీన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌లు దుశ్వాలువా, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సిఎస్ శాంతికుమారిని ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించిన భారతదేశంతో పాటు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచపటంలో నిలిపిన నిఃత్ జరీప్‌ను సిఎస్ శాంతికుమారి అభినందించారున.

ఈ విజయంతో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఒకటి కంటే ఎక్కువ సార్లు గెలుచుకున్న రెండవ భారతీయ బాక్సర్‌గా నిఖత్ జరీన్ చరిత్ర సృష్టించిందని, నేటి యువ క్రీడాకారులను జరీన్ ఆదర్శవంతంగా నిలిచిందని, డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,యువజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్‌బొజ్జలు పాల్గొన్నారు.




# రాయల్స్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ అరుదైన రికార్డు

**గువాహతి:** రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ అరుదైన రికార్డు అందుకున్నాడు. పంజాబ్‌కింగ్స్‌తో గౌహతివేదికగా బుధవారంజరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన చాహల్ మిడిలార్డర్ బ్యాటర్ జితేష్‌శర్మ 27 పరుగులతో వికెట్‌తీసాడు. ఐపిఎల్ కెరీర్‌లో చాహల్‌కి ఇది 171 వికెట్. 2013నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న చాహల్ ఇప్పటివరకూ 133 మ్యాచ్‌లు ఆడాడు.16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండోబౌలర్‌గా నిలిచాడు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ,చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ బైలర్ డ్వేన్‌బ్రావో 183 వికెట్లతోటాప్‌లో ఉన్నాడు. ఆతడు 161 మ్యాచ్‌లు ఆడాడు. ఈరికార్డులో ముంబయి ఇండియన్స్ మాజీ ఫాస్ట్‌బౌలర్ లసిత్‌మలింగ 170 వికెట్లతో రెండోస్థానంలో ఉండగా ఈరోజు ఆతడిని నెట్టివేసి చాహల్ ఆప్లేస్‌కు చేరాడు. నాలుగోస్థానంలో అమిత్‌మిశ్రా 166 వికెట్లతో ఉండగా ఐదోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ మరో స్పిన్నర్ అశ్విన్ 158 వికెట్లతో నిలిచాడు. ఐపిఎల్‌లోమొదట ముంబయి ఇండియన్స్‌కు ఆడిన చాహల్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరికి మారాడు. ప్రస్తుతంరాజస్థాన్‌రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. బుధవారం పంజాబ్‌కింగ్స్తఓమ్యాచ్‌లో నాలుగు ఓవర్లువేసి ఏకంగా 50 పరుగులు ఇచ్చాడు. చాహల్‌ను టార్గెట్‌చేసిన కెప్టెన్ శిఖర్‌దావన్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో మూడుబౌండరీలు కొట్టేసి 16 పరుగులురాబట్టాడు.

# చీరకట్టులో తళుక్కుమన్న హర్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ పెళ్లిచేసుకోబోతుందా అంటే అవునన్న సంకేతాలే వస్తున్నాయి. సోషల్‌మీడియా వేదికగా ఆమె షేర్‌చేసిన ఫోటో ఇపుడు షేక్‌చేస్తోంది. టీమిండియా జెర్సీలోనే కనిపించే హర్మన్‌ప్రీత్ తాజాగా భారతీయ సాంప్రదాయ దుస్తులైన చీరకట్టులో తళుక్కుమంది. దీనిపైనెట్టింట పోస్టులు వెల్లువెత్తాయి.కొందరు మళయాళ అమ్మాయిలా ఉందని,మరికొందరు అచ్చతెలుగు అమ్మాయి అని అంటే మరికొందరు కౌర్ పెళ్లిచూపులకోసమే ఈ చీర కట్టిందని త్వరలో వైవాహిక జీవితంలోకి వస్తుందని అన్నారు. వరుడు ఎవరు మేడమ్ అంటూ కొందరు పోస్టులు పెట్టారు. హర్మన్‌ప్రీత్‌కౌర్ చీరకట్టుకు సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఇటీవల ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ అరంగేట్రసీజన్‌ను కౌర్‌సారథ్యంలోనిముంబయి ఇండియన్స్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే.







# ఈడెన్ గార్డెన్స్‌లో షారూక్ సందడి

**కోల్‌కత్తా:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ చాలా రోజుల తర్వాత కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సందడిచేసాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య అక్కడ జరుగుతున్న మ్యాచ్ చూసేందుకు కోల్‌కత్తా టీమ్ ఓనర్ షారూక్‌ఖాన్ స్టేడియానికి వచ్చాడు. ఐపిఎల్ 2019 సీజన్‌లోచివరిగా ఈడెన్‌గార్డెన్స్‌కి వచ్చిన షారూఖ్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌లను వీక్షించాడు. ఇటీవల విడుదలయిన పఠాన్‌మూవీ గ్రాండ్ సక్సెస్‌కూడా అందుకుంది. సినిమా వెయ్యికోట్లకుపైగా వసూలుచేసినట్లు సినీపండితుల అంచనా. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గత శనివారం పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడుపరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. వర్షం కారణంగా డక్వర్త్‌లూయిస్‌పద్ధతిలో మ్యాచ్‌విజేతను నిర్ణయించారు.

# దినేష్‌కార్తీక్ మెరుపులకు కెప్టెన్ ఫిదా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో భాగంగా ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్ ఆరంభంలో మరోసారి మెరిసాడు. కెకెఆర్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ నితీష్‌రాణా ఔట్ విషయంలో దినేశ్ కార్తీక్‌చూపించిన స్మార్ట్‌నెస్‌కు అభిమానులు ఫిదాఅయ్యారు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ మైకేల్ బ్రాస్‌వెల్ వేసాడు. ఓవర్ తొలిబంతిని నితీష్ రాణా రివర్స్ స్వీప్‌కు యత్నించాడు. అయితే బంతి గ్లోవ్స్‌కు తాకి కీపర్ కార్తీక్‌చేతుల్లో పడింది. అయితేబ్రాస్‌వెల్ ఎల్బీకి అప్పీలుచేసాడు. ఇక్కడే కార్తీక్ తన తెలివిని ఉపయోగించాడు. ఎల్బీకి కాకుండా క్యాచ్ అప్పీల్‌కోసం రివ్యూకువెళ్లాడు. రిప్లేలో బంతి గ్లోవ్స్‌ను తాకినట్లు తేలింది. దీనితో అంపైర్‌నితీష్‌రాణా ఔట్ అయినట్లుప్రకటించాడు. రివ్యూ రంగా కార్తీక్‌స్మార్ట్‌గా వ్యవహరించడంతో అభినందనలు అందుకున్నాడు. అభిమానులు కూడా కీపింగ్‌లో అనుభవం ఆమాత్రం ఉంటుందంటూ నీ నమ్మకానికి ఫిదా అయ్యాం అంటూ పోస్టులు ఎట్టారు.

# ఇకపై యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్ నిధులనూ వాడుకోవచ్చు..

**ముంబై, ఏప్రిల్ 6:** డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ఆర్‌బిఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ వినియోగాన్ని ముందస్తుగా మంజూరు చేసిన క్రెడిట్ లైన్‌కు కూడా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమీక్ష నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలు బ్యాంకుల్లో ఉండే డిపాజిట్ ఖాతాల మధ్యనే జరుగుతున్నాయి. కొన్ని సార్లు వాలెట్ల వంటి ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా కూడా యుపిఐ లావాదేవీలు సాధ్యమవుతున్నాయి. ఇప్పుడు యుపిఐ వినియోగాన్ని డిపాజిట్ ఖాతాలతో పాటు క్రెడిట్ లైన్‌లోని నిధుల బదలీలకు కూడా విస్తరిస్తున్నాం. మరో రకంగా చెప్పాలంటే బ్యాంకులు ఇచ్చే క్రెడిట్ లైన్ల ద్వారా కూడా లావాదేవీలు జరపడానికి యుపిఐ నెట్‌వర్క్ వీలు కల్పిస్తుంది అని ఆర్‌బిఐ తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని వెల్లడించింది. బ్యాంకుల వద్ద ముందస్తుగా మంజూరైన క్రెడిట్ లైన్‌లను యుపిఐ ద్వారా యాక్సెస్ చేయడానికి ఆర్‌బిఐ అనుమతినివ్వడం కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుంది. కస్టమర్లు రుణాలను తీసుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. మరింత సమర్థ డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఇది కీలక అడుగు అని బ్యాంకింగ్ అండ్ పేమెంట్స్ విభాగాధిపతి రాజశ్రీ రంజన్ తెలిపారు.




# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యథాతథం

**ముంబై, ఏప్రిల్ 6:** మెజారిటీ నిపుణుల అంచనాలకు భిన్నంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్ల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటులో ఎలాంటి మార్పు చేయకుండా 6.50 శాతం వద్ద యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఎస్‌డిఎఫ్ రేటు 6.25 శాతం, ఎంఎస్ఎఫ్ రేటు 6.75శాతం, బ్యాంకు రేటు 6.75శాతం కొనసాగుతాయని తెలిపారు. ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయానికి మానిటరీ పాలసీ కమీటిల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 2023-24లో ఇదే తొలి ద్రవ్య



పరపతి విధాన సమీక్ష. ఈ నెల 3వ తేదీన ఎంపిసి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే లక్ష్యంగా ఆర్‌బిఐ గత యేడాది మే నెల నుంచి కీలక వడ్డీరేట్లను పెంచుతూ వస్తోంది. ఇప్పటి వరకు రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. 2023 ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.44 శాతంగా నమోదైంది. అంతకుముందు నెల ఇది 6.52 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం లక్షిత పరిధి అయిన ఆరు శాతానికిపైనే స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో వడ్డీరేట్ల పెంపు ఆర్‌బిఐకి ఇప్పటి వరకు అనివార్యమైంది. 2023 ఆశాజనకంగా ప్రారంభమైందని శక్తికాంత దాస్ అన్నారు. సరఫరా వ్యవస్థలు మెరుగయ్యాయని, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయని చెప్పారు. ఫైనాన్షియల్ మార్కెట్లు ఆశాజనకంగా ముందుకు సాగాయన్నారు. కానీ, మార్చి నెలలో పరిస్థితులు నాటకీయంగా అనూహ్య మలుపు తీసుకున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగంలో వచ్చిన కుదుపు గందరగోళ పరిస్థితుల్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థల స్థిరత్వంపై అనుమానాలు తెరపైకి వచ్చాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. ఇటీవలి నెలల్లో ద్రవ్యోల్బణం కొంతవరకు అదుపులోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ లక్ష్యిత పరిధి కంటే అవలే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేట్ల పెంపు విషయంలో ఆయా కేంద్ర బ్యాంకులు కొంత నెమ్మదించినట్లు తెలిపారు. కానీ పెంపు నుంచి ఇంకా పూర్తిగా విరమించలేదని గుర్తు చేశారు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన ప్రకటన తర్వాత లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో ఓ దశలో ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో పుంజుకొని ఎట్టకేలకు ఆఖరికి లాభాలతో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉండంచ సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు దిగ్గజ కంపెనీల షేర్లు కూడా రాణించడం, ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు



మాత్రంలాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 143.66 పాయింట్లు లాభపడి 59,832.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.10 పాయింట్లు లాభపడి 17,599.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, మారుతిసుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎంఅండ్‌ఎం ఓజా పేరిట 40 ట్రాక్టర్ మోడళ్లను తీసుకొస్తామని ప్రకటించింది. దీంతో ఈషేరు 1.43శాతం పుంజుకొని రూ.1,171.95 వద్ద నిలిచింది. రూ.2,285 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు సంబంధించి అశోకా బిల్డ్‌కాన్‌కు లెటర్ ఆఫ్ అవార్డ్స్ లభించాయి. దీంతో కంపెనీ షేరు 9.05శాతం పెరిగి 83.15 రూపాయల వద్ద నిలిచింది. గతంలో ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఒగా వ్యవహరించిన రాకేశ్ ఖన్నా, సింగర్ ఇండియా ఎండి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో ఈ సంస్థ షేరు గురువారం 10శాతం పుంజుకొని 80.82రూపాయల వద్ద నిలిచింది.


# విఆర్‌ఎస్‌ను తీసుకొచ్చిన హీరో మోటోకార్ప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటోకార్ప్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్‌ఎస్) పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత వాహన మార్కెట్లో మరిన్ని లక్ష్యాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మరింత సమర్థవంతంగా, భవిష్యత్తు టెక్నాలజీ కోసం సిద్ధమవ్వాలనే ఉద్దేశ్యంతో విఆర్‌ఎస్ తీసుకొచ్చామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విఆర్ ఎస్ పథకం ద్వారా ఉద్యోగులకు ఒకేసారి పదవీ విరమణ మొత్తాన్ని అందచేయడంతో పాటు, వేరియబుల్ పే, బహుమతులు, హెల్త్ కవరేజ్, పునరావాస సాయం, భవిష్యత్తులో వేరే ఉద్యోగాలను పొందేందుకు అవసరమైన సహకారం సహా ఇతర ప్రయోజనాలను అందిస్తామని కంపెనీ వివరించింది. కాగా హీరోమోటో కార్ప్ ఇదివరకు 2019 లో తన ఉద్యోగులకు విఆర్‌ఎస్ పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే.




# పిఎఫ్ విత్ డ్రా చేస్తే.. ట్యాక్స్ చెల్లించాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దాదాపు ఉద్యోగులందరికీ పిఎఫ్ ఖాతా ఉంటుంది. అయితే అత్యవసర సమయాల్లో చాలా మంది పిఎఫ్ నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకుంటారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకుంటే ట్యాక్స్ కట్ అవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న ట్యాక్స్‌ను తగ్గిస్తూ కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నాయి. డబ్బు విత్‌డ్రా చేస్తే విధించే టిడిఎస్‌ను 10శాతానికి తగ్గించారు. పాన్ కార్డు లేని వారు విత్ డ్రా చేసే డబ్బుపై ట్యాక్స్ 20 శాతానికి తగ్గించారు. నిబంధనల ప్రకారం ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు ఇపిఎఫ్ డబ్బులు డ్రా చేస్తే 10 శాతం టిడిఎస్ చెల్లించాలి. అందుకే డబ్బులు డ్రా చేసే ముందు తప్పనిసరిగా పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త నిబంధనల ప్రకారం 20 శాతం టిడిఎస్ చెల్లించాల్సిందే. ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50వేలలోపు విత్‌డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే పాన్ కార్డు లేదా ఫామ్ 15జి లేదా 15హెచ్ సబ్మిట్ చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. పాన్‌కార్డు పిఎఫ్ పోర్టల్ అప్ డేట్ చేయకపోతే, ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50 వేలు మించి డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిందే. ఫిక్స్‌డ్‌డిపాజిట్‌వడ్డీ, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్లు, ఇతర ఆదాయాలకు ముందుగానే టిడిఎస్ వసూలు చేసినట్లు, ఇపిఎఫ్ విత్‌డ్రాయల్స్‌కు కూడా టిడిఎస్ చెల్లించాలని నిబంధనలు ఉన్నాయి. అయితే మీరు టిడిఎస్ చెల్లిస్తే, ఐటి రిటర్న్ ఫైల్ చేసేటప్పుడు టిడిఎస్‌నుతిరిగి పొందవచ్చు.




# డన్జో 30% ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 6:** నిత్యావసరాల డెలివరీ కంపెనీ అయిన డన్జో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. ఉద్యోగులలో 30శాతం మందిపై తొలగింపు ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉద్యోగుల తొలగింపులు కంపెనీలో ఇంజినీరింగ్ ఉద్యోగులను ప్రభావితం చేశాయని కంపెనీకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, లీడ్, కొంత మంది డైరెక్టర్ స్థాయి వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలిసింది. సంస్థ వ్యాప్తకాల్‌లో సిబ్బందికి తొలగింపులను నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి లేఆఫ్‌లు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. దీని పోటీదారులైన జెప్టో, స్విగ్గీ మొదలైన కంపెనీ పోటీదారులు కూడా ఉద్యోగులను తొలగించాయి. ఈ యేడాది జనవరిలో డన్జో కంపెనీ ఖర్చులను తగ్గించుకునేందుకు 3శాతం మంది సిబ్బందిని తొలగించింది. రెగ్యులేటరీ ఫైలింగ్‌ల ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ.464కోట్లకు చేరుకున్నాయి. ఇది 2021 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నష్టాల కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉంది. 2021లో కంపెనీనష్టం రూ.229 కోట్లుగా ఉంది. 2022లోస్టార్టప్ మొత్తం ఖర్చులు రూ.531.7కోట్లుగా ఉండగా,




నిర్వహణ ఆదాయం రూ.54.3కోట్లకు చేరింది. కంపెనీల ప్రకటనల ప్రచార వ్యయం ఎక్కువగా ఉంది. ఇది దాదాపు 6రెట్లు పెరిగి రూ.11కోట్ల నుంచి రూ.64.4 కోట్లకు చేరుకుంది. డన్జో కంపెనీకి గూగుల్‌తో పాటు రిలయన్స్ కూడా మద్దతు ఇస్తున్నాయి. కంపెనీలో గూగుల్ వాటా దాదాపు 20శాతం కాగా రిలయన్స్‌కంపెనీలో 25.8శాతం వాటాను కలిగిఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14